మీడియాకు సంబంధించిన అన్ని విషయాల కోసం 9246213493
సహాయ
మీడియా సర్వీసు రి.
3-7-255,మన్సూరాబాద్,ఎల్బీనగర్,హైదరాబాద్-68

www.navabhoomi.in | epaper.navabhoomi.in | RNI No:TELTEL:82083

అనుక్షణం
# నవభూమి
ANUKSHANAM
NAVABHOOMI TELUGU DAILY
నవతరం తెలుగు దినపత్రిక




Published from Hyderabad and Vijayawada
ఎడిటర్ : అజీద్
హైదరాబాద్ | 28 సోమవారం | అక్టోబర్ 2024 | పేజీలు 8-12 | వెల: రూ.6 | సంపుటి:3 సంచిక: 42

Navabhoomi daily fallows..

# మళ్లీ ఇందిరమ్మ ఇళ్లు

- ప్రతి నియోజకవర్గానికి 3500
- పేద ప్రజలకు రేవంత్‌రెడ్డి దీపావళి కానుక
- దీపావళి అమావాస్య కావడంతో మరుసటిరోజు
- రాష్ట్రవ్యాప్తంగా ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి శ్రీకారం

2



హైదరాబాద్-నవభూమిబ్యూరో
దీపావళి కానుకగా రాష్ట్రంలోని ప్రతి నియోజకవర్గంలోనూ 3500 ఇందిరమ్మ ఇళ్లను నిర్మించేందుకు వీలుగా కీలక నిర్ణయాన్ని వెల్లడించారు. దీపావళి పర్వదినాన్ని పురస్కరించుకొని ఈ పథకాన్ని ప్రకటించారు. అయితే.. దీపావళి అమావాస్య కావటంతో.. ఆ తర్వాత మంచి రోజున రాష్ట్ర వ్యాప్తంగా ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి శ్రీకారం చుట్టనున్నట్లు పేర్కొన్నారు. పార్టీలు.. కులాలు.. మతాలకు అతీతంగా గ్రామ సభలు నిర్వహించి బహు పేదల్ని ఎంపిక చేస్తామని చెప్పారు. అయితే.. ఇలాంటి ప్రకటనే గతంలో కేసీఆర్ చేశారు. కానీ.. పదేళ్లు అధికారంలో ఉండి కూడా ఆ మాటను నిలబెట్టుకోలేకపోయారు. దీనికి కారణం.. పథకాన్ని ప్రారంభంలో ఉండే ఉత్సాహం.. పంపిణీ వద్దకు వచ్చేసరికి సంక్లిష్టత చోటుచేసుకుంటుంది. దీంతో..

# ఇక నుంచి అధికారికంగా సదర్ వేడుకలు



- హైదరాబాద్ ఎన్టీఆర్ స్టేడియంలో సదర్ సమ్మేళనం
- అంజన్‌కుమార్‌ను గెలిస్తే మంత్రి అయ్యే వారు..సీఎం వ్యాఖ్య
- చిందేసిన సీఎం రేవంత్ రెడ్డి

2

హైదరాబాద్-నవభూమిబ్యూరో: తెలంగాణలో ఇక అధికారికంగా సదర్ ఉత్సవాలను నిర్వహించనున్నట్లు సీఎం రేవంత్ రెడ్డి ప్రకటించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడితే సదర్ వేడుకలు ఘనంగా నిర్వహిస్తామని చెప్పామన్న రేవంత్..
మాటిచ్చినట్లుగానే ఇక నుంచి సదర్ వేడుకలు అధికారికంగా నిర్వహిస్తామని పేర్కొన్నారు. ఆదివారం హైదరాబాద్ నగరంలోని ఎన్టీఆర్ స్టేడియంలో సదర్ సమ్మేళనం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన సీఎం రేవంత్ రెడ్డి.. జ్యోతి ప్రజ్వలన చేసి సదర్

# షూటింగ్ స్పాట్‌గా రిషికొండ

- సినీ రాజధానిగా వెలుగొందుతున్న విశాఖపట్నం
- ఐదువందల కోట్లతో నిర్మించిన రిషికొండ ప్యాలెస్‌ను షూటింగులకు ఇవ్వాలని ప్రతిపాదిస్తున్న టూరిజం శాఖ
- ఏపీలో చలన చిత్ర అభివృద్ధిలో భాగంగా రిషికొండను షూటింగ్ స్పాట్‌గా మార్చాలని యోచిస్తున్న రాష్ట్ర ప్రభుత్వం

2



విశాఖపట్నం-నవభూమిబ్యూరో
రుషికొండ ప్యాలెస్ మీద కూటమి సూపర్ ప్లాన్ ఎందుకంటే పర్యాటకుల కోసం దానిని రిసార్ట్స్‌గా వాడుదామని అనుకుంటే అది అత్యధికంగా ఉంది. విశాఖలో రుషికొండ మీద గత వైసీపీ ప్రభుత్వం దాదాపుగా అయిదారు వందల కోట్ల రూపాయలతో అత్యంత విలాసంగా నిర్మించిన ఒక ప్యాలెస్‌ని ఏం చేయాలా అని టీడీపీ కూటమి ప్రభుత్వం తలలు బద్ధలు కొట్టుకుంటున్న సంగతి తెలిసిందే. ఎందుకంటే పర్యాటకుల కోసం దానిని రిసార్ట్స్‌గా వాడుదామని అనుకుంటే అది అత్యధికంగా ఉంది. అందులోని బాత్ రూములే బంగారంగా ఉన్నాయి. దానికి వేల ఖరీదును అద్దెగా పెట్టి బస చేసేందుకు ఏ టూరిస్టు వస్తారు అన్నది ఒక పెద్ద ప్రశ్న. పోనీ దానిని ప్రభుత్వ సమావేశాలకు వాడుకుందామా అంటే అది దానికి కూడా అనువుగా లేదు అని అంటున్నారు. అది అధికారిక నివాసంగా ఉంది తప్పించి మరే విధంగా వాడుకునేందుకు అవకాశం లేదు అని అంటున్నారు. దాంతో ఏమి చేయాలా అని ఆలోచిస్తున్న ప్రభుత్వానికి ఇపుడు ఒక మంచి ఆలోచన వచ్చింది అని అంటున్నారు. విశాఖపట్నం ఎటూ సినీ రాజధానిగా ఉంది. గతంలో అయితే దాదాపుగా ప్రతీ రోజూ షూటింగులు జరిగేవి. ఇపుడు కాస్త తగ్గినా జరుగుతూనే ఉన్నాయి. ఏపీ ప్రభుత్వం చిత్ర పరిశ్రమను ఏపీలో అభివృద్ధి చేయాలని అనుకుంటోంది. దాంతో పాటుగా వారికి ఏపీకి వచ్చేందుకు అనేక రాయితీలు ప్రోత్సాహకాలు ఇవ్వాలని కూడా చూస్తోంది. ఈ నేపథ్యంలో విశాఖలోని రుషికొండ మీద కట్టిన అత్యంత

# ఏపీ టూరిజం డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ఎండీగా ఆమ్రపాలి



అమరావతి-నవభూమిబ్యూరో: తెలంగాణ నుంచి ఇటీవల ఏపీ క్యాడర్‌కు వచ్చిన ఐఏఎస్ అధికారులకు పోస్టింగ్‌లు ఇస్తూ సీఎస్ నీరభ్ కుమార్ ఉత్తర్వులు జారీ చేశారు. ఆమ్రపాలిని.. ఏపీ టూరిజం డెవలప్‌మెంట్ కార్పొరేషన్ వీసీఎండీగా ప్రభుత్వం నియమించింది. ఏపీ టూరిజం అథారిటీ సీఈఓగాను పూర్తి అదనపు బాధ్యతలు అప్పగించారు. పురావస్తు, మ్యూజియం శాఖ కమిషనర్ జి.వాణిమోహన్‌ను బదిలీ చేసి.. సాధారణ పరిపాలనశాఖలో సర్వీసుల వ్యవహారాల శాఖ ముఖ్య కార్యదర్శిగా నియమించారు.
ప్రస్తుతం ఆ బాధ్యతలు చూస్తున్న పోల భాస్కర్‌ను రిలీవ్ చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. కార్మికశాఖ ముఖ్యకార్యదర్శిగా వాణీ ప్రసాద్‌ను నియమించారు. కార్మికశాఖ అదనపు బాధ్యతల నుంచి ఎం.ఎం.నాయక్‌ను రిలీవ్ చేశారు. ఆరోగ్యం కుటుంబ సంక్షేమశాఖ కమిషనర్‌గా వాకాటి కరుణను నియమించారు. జాతీయ హెల్త్ మిషన్ డైరెక్టర్‌గా ఆమెకు అదనపు బాధ్యతలు అప్పగించారు.

## ప్రశాంతంగా ముగిసిన గ్రూప్-1 పరీక్షలు

- 513 పోస్టులకు గ్రూప్ -1 నోటిఫికేషన్
- 31,383 మంది అభ్యర్థులు మెయిన్స్‌కు అర్హత
- 21న ప్రారంభమైన పరీక్షలు.అత్యధికులు హాజరు



హైదరాబాద్-నవభూమిబ్యూరో
తెలంగాణలో వారం రోజుల పాటు జరిగిన గ్రూప్-1 మెయిన్స్ పరీక్షలు ప్రశాంతంగా ముగిశాయి. అక్టోబరు 21 నుంచి ప్రారంభమైన పరీక్షలు ఇవాళ సాయంత్రం 5గంటలతో పూర్తయ్యాయి.మొత్తం 513 పోస్టులకు గ్రూప్-1 నోటిఫికేషన్ విడుదలైన విషయం తెలిసిందే. 31,383 మంది అభ్యర్థులు మెయిన్స్‌కు అర్హత సాధించగా.. వీరిలో అత్యధికులు పరీక్షలకు హాజరయ్యారు.

## కేటీఆర్ బంధువు ఫామ్‌హౌస్‌లో అర్ధరాత్రి పార్టీ

- సైబరాబాద్ ఎస్‌వోటీ పోలీసుల దాడులు
- భారీశబ్దాలతో ఈవెంట్,మద్యంపార్టీ నిర్వహిస్తు సమాచారం అందడంతో పోలీసులు తనిఖీలు
- అదుపులో 21 మంది పురుషులు,14 మంది మహిళలు

2



హైదరాబాద్-నవభూమిబ్యూరో: జన్వాడలో ఫామ్‌హౌస్‌పై సైబరాబాద్ ఎస్‌వోటీ పోలీసులు దాడులు చేశారు. ఇక్కడి రిజర్వ్ కాలనీలో ఉన్న రాజ్ పాకాల ఫామ్‌హౌస్‌లో శనివారం రాత్రి పార్టీ నిర్వహించారు.భారీ శబ్దాలతో ఈవెంట్ నిర్వహిస్తున్నట్లు సమాచారం అందడంతో

# తల్లిని కోర్టుకు ఈడ్చిన జగన్

- జగన్ విషపు నాగు కాదా?: వైఎస్ షర్మిల
- ఎక్స్ వేదికగా జగన్‌పై విమర్శలు
- వైఎస్ఆర్ మ్యాండేట్ అబద్ధమని మీ బిడ్డల మీద ప్రమాణం చేసి చెప్పగలరా?'
- విజయసాయిరెడ్డిని ప్రశ్నించిన షర్మిల



అమరావతి-నవభూమిబ్యూరో: 'ఆస్తుల్లో నలుగురు చిన్న బిడ్డలకు సమాన వాటా ఉంటుందన్న వైఎస్ఆర్ మ్యాండేట్ అబద్ధమని మీ బిడ్డల మీద ప్రమాణం చేసి చెప్పగలరా?' అని విజయసాయిరెడ్డిని వైఎస్ షర్మిల ప్రశ్నించారు.
మీరు చదివింది జగన్‌మోహన్ రెడ్డి స్క్రిప్ట్ కాదని ప్రమాణం చేస్తారా? అని నిలదీశారు. ఈ మేరకు ఎక్స్ వేదికగా జగన్‌పై విమర్శలు గుప్పించారు. " మీరు కూడా జగన్ మోచేతి నీళ్లు తాగిన వారే. ఆర్థికంగా, రాజకీయంగా జగన్ వల్ల బలపడిన వాళ్లే. వైఎస్ఆర్ మరణానికి ముమ్మాటికీ కాంగ్రెస్ కారణం కాదు. రెండు సార్లు ఆ పార్టీని అధికారంలోకి తెచ్చింది వైఎస్ఆర్. బంగారు బాతును ఎవరూ చంపుకోరు. సొంత కళ్లను ఎవరూ పొడుచుకోరు.వైఎస్ఆర్ మరణం తర్వాత ఛార్జ్‌షీట్‌లో ఆయన పేరు చేర్పించింది మీ నాయకుడు జగన్ కాదా? కేసుల నుంచి బయటపడటానికి పొన్నవోలుతో కలిసి ఈ కుట్ర చేయలేదా? అది నిజం కాకపోతే జగన్ సీఎం అయిన వెంటనే మొదటగా అడ్వకేట్ జనరల్ పదవి ఎందుకు ఇచ్చారు? ఇప్పుడు మళ్లీ తన సొంత ప్రయోజనాల కోసం తల్లిని కోర్టుకు ఈడ్చిన జగన్.. విషపు నాగు కాదా? చంద్రబాబుతో నాకు వ్యక్తిగత సంబంధాలు లేవు. వైఎస్ఆర్ తన బిడ్డ పెళ్లికి చంద్రబాబును పిలిచారు. అలాగే నేను కూడా పిలిచాను. ప్రతిపక్ష నేతను పెళ్లికి ఆహ్వానిస్తే నా చీర గురించి కూడా విపరీత అర్థాలు తీసే మీ లాంటి వాళ్లకు సంస్కారం ఉందని ఎలా అనుకోవాలి?" అని షర్మిల మండిపడ్డారు.
జగన్‌కు ఇంకా చంద్రబాబు పిచ్చి వీడలేదని, ఇప్పటికీ అద్దంలో చూసుకున్నా ఆయన కనిపిస్తున్నట్లుందని షర్మిల వ్యాఖ్యానించారు. చంద్రబాబు కళ్లలో ఆనందం చూడటానికో.. ఆయన బ్రాండ్‌ను ఫాలో అవ్వడానికో, ఆయన్ని ఇంప్రెస్ చేయడానికో పని చేయాల్సిన అవసరం తనకు లేదని షర్మిల పేర్కొన్నారు.

# కలకలం రేపుతున్న 'బాంబులు'

- పొంగులేటి బాంబులపై బీఆర్ఎస్‌లో గుబులు
- కేసీఆర్,కేటీఆర్,హరీశ్‌లలో ఎవరినో ఒకరిని అరెస్ట్ చేయవచ్చన్న ఊహాగానాలు
- బీఆర్ఎస్ అగ్రనేతలు అరెస్టయితే.. ఏం చెయ్యాలన్న దానిపై కసరత్తు



2

హైదరాబాద్-నవభూమిబ్యూరో
కీలక స్థానంలో ఉన్న నేత నుంచి ఒక మాట వచ్చిందంటే.. దాని వెనుక చాలానే లెక్కలు ఉండొచ్చు. ఈ అంశాన్ని వదిలేసి.. ఎవరి మనసుకు తోచింది వారు విశ్లేషణలు చేయటం..
అంచనాలకు వచ్చేయటం ఈ మధ్యన ఎక్కువైంది. ఎంత సంచలనమైతే మాత్రం.. అందులో అంతో ఇంతో లాజిక్కు లేకుండా ఉండటం అంతంతకు ఎక్కువైపోతోంది. దీనికి తోడు.. అసలేం జరుగుతుందన్న విషయాలకు సంబంధించిన ఫస్ట్ హ్యాండ్ ఇన్ఫర్మేషన్ లేకపోవటం ఒక సమస్య. ఇదే తరచూ విశ్లేషణలు చేసే వారికి ఎదురవుతున్న ఇబ్బంది.

## దేశంలోని అత్యుత్తమ బ్యాంక్‌గా ఎస్‌బీఐ

- అమెరికాకు చెందిన గ్లోబల్ ఫైనాన్స్ మ్యాగజైన్ ఎస్‌బీఐను బెస్ట్ బ్యాంక్‌గా ఎంపిక
- వాషింగ్టన్‌లో ఐఎంఎఫ్, ప్రపంచ బ్యాంకు సమావేశంలో భాగంగా 31వ వార్షిక ఉత్తమ బ్యాంక్ అవార్డుల కార్యక్రమంలో అవార్డు ప్రధానం




న్యూఢిల్లీ-నవభూమిబ్యూరో: ప్రభుత్వ రంగ బ్యాంకింగ్ దిగ్గజం స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా అరుదైన ఘనత సాధించింది. దేశంలోనే అత్యుత్తమ బ్యాంక్‌గా నిలిచింది. అమెరికాకు చెందిన గ్లోబల్ ఫైనాన్స్ మ్యాగజైన్ ఎస్‌బీఐను బెస్ట్ బ్యాంక్‌గా ఎంపిక చేసింది. వాషింగ్టన్‌లో జరిగిన ఐఎంఎఫ్, ప్రపంచ బ్యాంకు సమావేశంలో భాగంగా 31వ వార్షిక ఉత్తమ బ్యాంక్ అవార్డుల కార్యక్రమంలో ఈ పురస్కారాన్ని ప్రదానం చేశారు.
స్విగ్గీ ఐపీఓ.. మార్కెట్లోకి ఎంట్రీ ఎప్పుడంటే..?
అసాధారణ సేవలు అందించి కస్టమర్ల నమ్మకాన్ని గెలుచుకోవడంలో తమ బ్యాంక్ ముందంజలో ఉందని ఎస్‌బీఐ పేర్కొంది. ఛైర్మన్ చల్లా శ్రీనివాసులు శెట్టి ఈ అవార్డును అందుకున్నారని బ్యాంక్ ఓ ప్రకటనలో తెలిపింది.

## గాజాపై విరుచుకుపడ్డ ఇజ్రాయెల్

- గాజాలోని బీట్ లాహియాలో
- 6 భవనాలపై ఇజ్రాయెల్ దాడులు
- 45 మంది దుర్మరణం

2



హైదరాబాద్-నవభూమిబ్యూరో
ఇజ్రాయెల్-హమాస్‌ల మధ్య యుద్ధం నేపథ్యంలో పశ్చిమాసియా అట్టుడుకుతోంది. తాజాగా ఇజ్రాయెల్ దళాలు ఉత్తర గాజాపై విరుచుకుపడ్డాయి.ఈ దాడుల్లో సుమారు 45 మంది మృతి చెందినట్లు సమాచారం.ఉత్తర గాజాలోని బీట్ లాహియాలో ఆరు భవనాలపై ఇజ్రాయెల్ దళాలు దాడులు చేశాయి. ఈ దాడుల్లో 35 మంది మృతి చెందారు. అదేవిధంగా ఓ ఇంటిపై జరిగిన మరో దాడిలో 10 మంది మృతి చెందగా.. అనేక మంది గాయపడినట్లు తెలుస్తోంది. తాజా దాడులపై కౌన్సిల్ ఆన్ అమెరికన్ ఇస్లామిక్ రిలేషన్స్ (సీఏఐఆర్) స్పందించింది. గాజాపై దాడులను విరమించి, సాధారణ పౌరుల (

## విలేకరి హత్య కేసులో ముందస్తు బెయిల్ ఇవ్వండి

- వైకాపా మాజీ ఎమ్మెల్యే దాడిశెట్టి రాజా హైకోర్టులో వ్యాజ్యం
- బెయిల్‌పై నవంబర్ 5న ఉత్తర్వులిస్తామన్న న్యాయమూర్తి
- ప్రభుత్వం మారాక కేసులో ఇరికించేందుకు ప్రయత్నిస్తున్నారని,
- అరెస్టు చేస్తారనే ఆందోళన ఉందని మాజీ ఎమ్మెల్యే పిటిషన్
- బెయిల్ ఇవ్వొద్దంటూ మృతుని సోదరుడి వాదన



అమరావతి-నవభూమిబ్యూరో: ఆంధ్రజ్యోతి విలేకరి కాతా సత్యనారాయణ (47) హత్యకు సంబంధించి తుని గ్రామీణ పోలీసులు 2019 అక్టోబరు 15న నమోదు చేసిన కేసులో ముందస్తు బెయిల్ కోసం వైకాపా మాజీ ఎమ్మెల్యే దాడిశెట్టి రామలింగేశ్వరరావు (రాజా) హైకోర్టులో సమర్పించిన వ్యాజ్యంలో శనివారం వాదనలు ముగిశాయి.
ఈ వ్యాజ్యంపై నవంబరు 5న ఉత్తర్వులిస్తామని హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ వీఆర్‌కే కృపాసాగర్ ప్రకటించారు. తుని, తొండంగిలలో పాత్రికేయుడిగా పనిచేస్తున్న సత్యనారాయణ.. ద్విచక్రవాహనంపై వెళుతుండగా పలువురు కత్తులతో దాడి చేసి హతమార్చారు. ఈ సంఘటనకు సంబంధించి దాడిశెట్టి రాజా, మరికొందరిపై అప్పట్లో పోలీసులు కేసు నమోదు చేశారు.
రాజా పేరును తొలగించి విచారణ కోర్టులో ఛార్జిషీట్ వేశారు. కేసులో ముందస్తు బెయిల్‌కు హైకోర్టులో రాజా పిటిషన్ సమర్పించారు. ఎఫ్ఐఆర్‌లో పిటిషనర్ పేరున్నప్పటికీ ఛార్జిషీట్‌లో లేదని ఆయన తరఫున సీనియర్ న్యాయవాది ఒ.మనోహర్‌రెడ్డి న్యాయస్థానం దృష్టికి తెచ్చారు. ప్రభుత్వం మారాక రాజాను కేసులో ఇరికించేందుకు ప్రయత్నిస్తున్నారని, అరెస్టు చేస్తారనే ఆందోళన ఉందని పేర్కొన్నారు. కేసు దర్యాప్తు లోపభూయిష్టంగా ఉందని, ముందస్తు బెయిలును పిటిషనర్ కోరడానికి వీల్లేదని మృతుడి సోదరుడు గోపాలకృష్ణ తరఫు సీనియర్ న్యాయవాది పోసాని వెంకటేశ్వర్లు పేర్కొన్నారు. ఆయన బెయిల్ పొందడానికి సహేతుక కారణాలు లేవని వివరించారు.

## కాంగ్రెస్ సీనియర్ నేత ఇంద్రసేనారెడ్డి కన్నుమూత



హైదరాబాద్-నవభూమిబ్యూరో: కాంగ్రెస్ సీనియర్ నేత, మాజీ ఎమ్మెల్సీ ఇంద్రసేనారెడ్డి కన్నుమూశారు. అనారోగ్య సమస్యలతో ఆస్పత్రిలో చికిత్స పొందుతూ తుదిశ్వాస విడిచారు.యువజన కాంగ్రెస్ జాతీయ ప్రధాన కార్యదర్శిగానూ ఇంద్రసేనారెడ్డి సేవలందించారు. తెలంగాణ మలిదశ ఉద్యమంలో చురుగ్గా పాల్గొన్నారు. ఇంద్రసేనారెడ్డి మృతిపట్ల కాంగ్రెస్ నేతలు సంతాపం తెలిపారు.

## పంజాబ్‌లో 105 కిలోల డ్రగ్స్ స్వాధీనం

- అంతర్జాతీయ మార్కెట్‌లో దీని విలువ వందల కోట్లు
- సముద్ర మార్గంలో పెద్ద మొత్తంలో డ్రగ్స్‌ను తరలిస్తున్నట్లు ఇంటెలిజన్స్ వర్గాలకు అందిన సమాచారం
- పాకిస్థాన్ నుంచి జలమార్గాల్లో మాదక ద్రవ్యాలను సరఫరా చేస్తున్న స్మగ్లర్లను అదుపులోకి..

2




చండీగఢ్-నవభూమిబ్యూరో: పంజాబ్‌లో భారీగా మాదకద్రవ్యాలు పట్టుబడటం కలకలం రేపుతోంది. దాదాపు 105 కేజీల డ్రగ్స్‌ను పోలీసులు సీజ్ చేశారు. అంతర్జాతీయ మార్కెట్‌లో దీని విలువ వందల కోట్లలో ఉంటుందని అంచనా.సముద్ర మార్గంలో పెద్ద మొత్తంలో డ్రగ్స్‌ను తరలిస్తున్నట్లు ఇంటెలిజన్స్ వర్గాలకు సమాచారం అందడంతో.. పోలీసులు ఆపరేషన్ నిర్వహించారు.
పాకిస్థాన్ నుంచి జలమార్గాల్లో మాదక ద్రవ్యాలను సరఫరా చేస్తున్న స్మగ్లర్లను అదుపులోకి తీసుకున్నామని రాష్ట్ర డీజీపీ గౌరవ్

నవభూమి
www.navabhoomi.in
www.epaper.navabhoomi.in
2
హైదరాబాద్
సోమవారం
28, అక్టోబర్, 2024

## ఉప్పల్ ఎలివేటెడ్ కారిడార్ పనులు.. డిసెంబర్ చివరి నాటికి, మంత్రి కోమటిరెడ్డి కీలక ఆదేశాలు



**హైదరాబాద్-నవభూమి:** హైదరాబాద్ నుంచి యాదాద్రి, వరంగల్ మార్గంలో ట్రాఫిక్ రద్దీని తగ్గించేలా ఉప్పల్ సమీపంలో ఆరు వరుసల ఎలివేటెడ్ కారిడార్ (ఉప్పల్ ఎలివేటెడ్ కారిడార్) నిర్మాణాన్ని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఉమ్మడిగా ప్రారంభించిన సంగతి తెలిసిందే. ఈ ప్రాజెక్టులో భాగంగా ఉప్పల్ రింగ్ రోడ్డు నుంచి మేడిపల్లి, నాచారం, పీర్జాదిగూడ వరకు సుమారు 7 కిలోమీటర్లు ఫ్లైఓవర్ నిర్మించాల్సి ఉంది. 2018లో ఈ ప్రాజెక్టుకు శంకుస్థాపన జరగ్గా.. నిర్మించిన పిల్లర్లు సంవత్సరాలుగా అలంకారప్రాయంగా మారాయి. ఈ కారిడార్‌ను రూ.600 కోట్లతో నిర్మించేందుకు కేంద్ర రవాణా, జాతీయ రహదారుల మంత్రిత్వశాఖ టెండర్లు ఆహ్వానించినా పనులు ముందుకు సాగటం లేదు.
అంతకు ఉప్పల్ ఎలివేటెడ్ కారిడార్ పనులపై రోడ్లు భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి తన ఛాంబర్‌లో అధికారులతో సమీక్ష నిర్వహించారు. డిసెంబరు చివరి నాటికి ఒక స్లాబ్ పనులను పూర్తి చేయాలన్నారు. ఈ మేరకు కేంద్ర రహదారులు, రవాణా శాఖ ప్రాంతీయ అధికారి కృష్ణప్రసాద్, ఎస్ఈ ధర్మారెడ్డిలకు ఆదేశాలు జారీ చేశారు. చాలా ఏళ్లుగా ఉప్పల్ ఎలివేటెడ్ కారిడార్ పనులు పెండింగ్‌లో ఉన్నాయని.. అంసపూర్తి పనులతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్లు చెప్పారు. వీలైనంత తర్వగా ప్రాజెక్టు పనులు పూర్తిచేసి వానహదారులకు అందుబాటులోకీ తీసుకురావాలన్నారు.



## హనుమకొండ జిల్లాలో విషాదం.. నీటి సంపులో పడి చిన్నారి మృతి



**భీమదేవరపల్లి-నవభూమి:** ప్రమాదవశాత్తు నీటిసంపులో పడి చిన్నారి గడిపె అస్మిక(3) మృతి చెందిన విషాదకర ఘటన హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం రత్నగిరి గ్రామంలో చోటుచేసుకుంది. గ్రామస్తులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. గడిపె సంపత్, స్వర్ణలకు ముగ్గురు సంతానం. దినసరి కూలీ పనిచేసుకుంటూ కుటుంబాన్ని పోషించుకుంటున్నారు. కాగా, ఆదివారం అస్మిక తల్లిదండ్రులు కూలీ పనులకు వెళ్లగా అస్మిక ఆడుకుంటూ వెళ్లి నీటి సంపులో పడింది.
అటుగా వెళ్తున్న అస్మిక మేనత్త కూతురు సుశాంకిత నీటి సంపులో పడి ఉన్న బాలికను చూసి వెంటనే బయటకు తీసి కుటుంబసభ్యులకు సమాచారం అందించింది. 108కి సమాచారమందించగా సిబ్బంది వచ్చి అస్మిక మృతి చెందినట్లు వెల్లడించారు. అస్మిక తండ్రి సంపత్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు వంగర ఎస్ఐ దివ్య తెలిపారు. అస్మిక మృతితో తల్లిదండ్రుల రోదనలు మిన్నంటాయి.

## మహబూబ్‌నగర్ జిల్లాలో దారుణం.. అత్తపై కత్తితో దాడి చేసిన అల్లుడు, పరిస్థితి విషమం



**మహబూబ్‌నగర్ :** మహబూబ్‌నగర్ జిల్లాలో దారుణం చోటు చేసుకుంది. ఓ వ్యక్తి కట్టుకున్న భార్య, పిల్లనిచ్చిన అత్తపై కత్తితోవిచక్షణా రహితంగా దాడికి పాల్పడ్డాడు. ఈ విషాదకర సంఘటన దేవరకద్ర మండలం గుదిబండలో చోటు చేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. భార్యను కాపురానికి పంపడంలేదని ఓ వ్యక్తి ఆగ్రహంతో భార్య, అత్తపై కత్తితో దాడి చేశాడు. ఈ దాడిలో అత్తకు తీవ్ర గాయాలు కావడంతో పరిస్థితి విషమం మారింది. సమాచారం అందుకున్న పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

## ప్రముఖ వైద్యుడు బాపురెడ్డి కన్నుమూత



**నిజామాబాద్-నవభూమి:** నిజామాబాద్ జిల్లాలో ప్రముఖ వైద్యుడిగా గుర్తింపు పొందిన జనరల్ ఫిజీషియన్ డాక్టర్ బాపు రెడ్డి(75) కన్నుమూశారు. కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న ఆయన హైదరాబాద్‌లో చికిత్స తీసుకుంటూ మృతి చెందారు. వైద్యుడిగా సేవలందిస్తూనే తెలంగాణ ఉద్యమంలో డాక్టర్ బాపు రెడ్డిక్రియాశీలకంగా(పనిచేశారు. బీఆర్ఎస్ పార్టీలో చేరి ఉద్యమకాలంలో స్వరాష్ట్ర ఏర్పాటు కోసం అనేక కార్యక్రమంలో పాల్గొన్నారు . మృతి చెందే సమయానికి డాక్టర్ బాపురెడ్డి బీజేపీలో కొనసాగుతున్నారు. బాపురెడ్డిపై మృతిపై పలువురు ప్రజాప్రతినిధులు సంతాపం తెలిపారు.

## జనగామలో భారీ అగ్నిప్రమాదం.. కాలి బూడిదైన మూడు షాపులు



**జనగామ -నవభూమి:** జనగామ జిల్లా కేంద్రంలో భారీ అగ్నిప్రమాదం జరిగింది. ఆదివారం తెల్లవారుజామున ఓ షాపింగ్ మాల్‌లో మంటలు అంటుకున్నాయి. దీంతో పక్క షాకులకు విస్తరించాయి. పట్టణంలోని విజయ షాపింగ్ మాల్‌లో మంటలు చెలరేగాయి. షాపింగ్ మాల్‌లో వస్త్రాలు ఉండటంతో అగ్నికీలలు ఎగసిపడ్డాయి. క్రమంగా అవి పక్కన ఉన్న దుకాణాలకు కూడా విస్తరించాయి. దీంతో ఆ ప్రాంతంలో భారీగా పొగలు వ్యాపించాయి.సమాచారం అందుకున్న అగ్నిమాపక సిబ్బంది మూడు గంటలపాటు శ్రమించి మంటలను అదుపులోకి తీసుకొచ్చారు. షార్ట్ సర్క్యూట్ కారణంగా మంటలు చెలరేగాయని అధికారులు చెప్పారు. ప్రాణ హాని జరగనప్పటికీ.. భారీగా ఆస్తి నష్టం వాటిలినట్లు వెల్లడించారు. కాగా, నీటి నిళ్వ సామర్థ్యం తక్కువగా ఫైరింజన్ల వల్ల మంటలను అందుపుచేయడానికి ఎక్కువ సమయం పట్టిందని, దీంతో ప్రమాద తీవ్రత పెరిగిందని స్థానికులు తెలిపారు.

## అనుమతులుంటే కూల్చం

**హైదరాబాద్-నవభూమి:** ప్రభుత్వ అనుమతులున్న భవనాలను హైడ్రా కూల్చదని.. సర్వే నంబర్లు మార్చి, తప్పుడు సమాచారంతో అనుమతులు పొంది, భూములు, చెరువులను ఆక్రమించి చేపట్టిన నిర్మాణాలపై మాత్రమే చర్యలు ఉంటాయని హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్‌స్పష్టం చేశారు. నగరవాసులకు మెరుగైన జీవనాన్ని కల్పించేందుకు ఏర్పాటు చేసిన హైడ్రా వందరోజులు పూర్తి చేసుకున్నదని కమిషనర్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు.
అక్రమ నిర్మాణాలు కూల్చిన తర్వాత ఆ వ్యర్థాలను సదరు బిల్డరే తొలగించాలని, లేకుంటే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. విలువైన వస్తువులను తీసుకెళ్లి మిగతా వ్యర్థాలను వదిలేయడాన్ని హైడ్రా తీవ్రంగా పరిగణిస్తోందని చెప్పారు.

## ఓరి మీ దుంపలు తెగ.. సాధువులమని చెప్పి ఇవేం పనులు.. నడిరోడ్డుపైనే.. పాపం రిటైర్డ్ టీచర్..!



**హైదరాబాద్-నవభూమి:** రంగారెడ్డి జిల్లాలోని యాచారం పోలీస్ స్టేషన్ పరిధిలో ఓ రిటైర్డ్ టీచర్‌ను ముగ్గురు దొంగబాబాలు బురిడీ కొట్టించారు. తాము గుజరాత్ నుంచి వస్తున్నామని చెప్పిన ఆ సాధువులు.. సేద తీరేందుకు దగ్గరలో ఉన్న ఆలయాలేమైనా ఉన్నాయా అని మొదలు పెట్టి.. తనకు మంత్రించిన రుద్రాక్ష, విభూదిని ఇచ్చారు. ఈ క్రమంలోనే.. రిటైర్డ్ టీచర్ చేతికి ఉన్న అర్ధతులం బంగారు ఉంగరాన్ని మాయం చేశారు. ఈ విషయాన్ని గమనించిన బాధితుడు లబోదిబోమంటూ పోలీస్ స్టేషన్‌కు పరుగులు పెట్టాడు.కాషాయ వస్త్రాలు ధరించారు.. జుట్టు గడ్డాలు పెంచుకున్నారు.. చూసేందుకు అచ్చం సాధువుల్లాగే ఉన్నారు. మాట తీరు కూడా అలాగే ఉంది. పైగా కారులో వస్తున్నారు. అటుగా వెళ్తున్న ఓ రిటైర్డ్ టీచర్‌ను ఆపి.. మాటల్లో పెట్టారు. సేద తీరేందుకు ఏదైనా ఆశ్రయం దొరుకుతుందా అని మొదలుపెట్టి.. ఆయన జాతకం చెప్పటం ప్రారంభించారు. అప్పటికైనా ఆ టీచర్ అర్థం చేసుకోవాల్సింది కానీ.. వాళ్ల మాటలు, వేషాధారణ చూసి.. నిజమైన బాబాలేనేమో అనుకుని మోసపోయి.. అరతులం బంగారం సమర్పించుకోవాల్సి వచ్చింది. అసలు విషయం అర్థమై పోలీసులకు ఫిర్యాదు చేస్తే.. ఆ దొంగబాబాల భాగోతం బయటపడింది. ఈ ఘటన.. రంగారెడ్డి జిల్లా యాచారం పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది.యాచారం మండల పరిధిలోని తక్కల్ల పల్లి గ్రామానికి చెందిన రిటైర్డ్ టీచర్ దేంది మాధవరెడ్డి, నాగార్జున సాగర్ రోడ్డు తక్కల్లపల్లి గేటు దగ్గరి నుంచి తమ గ్రామానికి నడుచుకుంటూ వెళ్తున్నాడు. అలా వెళ్తున్న సమయంలోనే.. ఓ కారు వెళ్తూ కొద్ది దూరంలోనే ఆగింది. అందులో నుంచి ఓ ముగ్గురు కాషాయం ధరించిన బాబాలు కిందికి దిగారు. మాధవరెడ్డి దగ్గరికి వచ్చి.. తాము గుజరాత్ నుంచి వస్తున్నామని.. సేద తీరడానికి దగ్గరలో ఏమైనా ఆలయాలున్నాయా అని అడిగారు. దీంతో.. మాధవరెడ్డి వారి వేషధారణ, మాట తీరు చూసి.. నిజమైన బాబాలేనని నమ్మి.. తనకు తెలిసిన ఆలయాల అడ్రస్ చెప్పాడు.
కానీ.. ఆ దొంగ సాధువులు మాత్రం మాధవ రెడ్డిని పూర్తిగా నమ్మించేందుకు.. మాటల్లో పెట్టారు. తమకు మాట సాయం చేసినందుకు గానూ.. తమ అనుగ్రహం ప్రసాధిస్తామని చెప్పారు. ఈ క్రమంలోనే.. తమ దగ్గరున్న రుద్రాక్షలను తీసి మాధవరెడ్డి చేతిలో పెట్టారు. ఈ మంత్రించి ఇచ్చిన రుద్రాక్షలను ధరిస్తే తిరుగు ఉండదని.. అంతా మంచే జరుగుతుందని రుద్రాక్ష మాలతో పాటు విభూది కూడా ఇచ్చి.. అక్కడి నుంచి కారులో బయలుదేరి వెళ్లిపోయారు.అయితే.. ఆ బాబాలను పూర్తిగా నమ్మిన మాధవరెడ్డి.. వారి మాయలో పడిపోయాడు. వాళ్లు అక్కడి నుంచి వెళ్లిపోయిన తర్వాత.. తన చేతిలో పెట్టిన రుద్రాక్ష, విభూదిని చూసుకోగా.. అదే సమయంలో చేతికి ఉన్న బంగారు ఉంగరం కనిపించలేదు. దీంతో.. ఒక్కసారిగా అవాక్కయ్యాడు. అసలు విషయం ఏంటంటే.. ఆ రుద్రాక్ష, విభూది ఇచ్చిన సమయంలోనే.. ఏమాత్రం తెలియకుండా చేతి నుంచి అర్ధతులం ఉన్న బంగారు ఉంగరాన్ని కొట్టేశారు ఆ దొంగబాబాలు. ఈ విషయం వాళ్లు వెళ్లిపోయిన తర్వాత గుర్తించటంతో.. హుటాహుటిన పోలీస్ స్టేషన్‌కు వెళ్లి జరిగిందంతా పూసు గుచ్చినట్టు పోలీసులకు వివరించాడు.
దీంతో.. రంగంలోకి దిగిన పోలీసులు.. ముమ్మర తనిఖీ చేపట్టారు. ఈ క్రమంలోనే... మాల్ చెక్ పోస్ట్ తనిఖీలు చేపట్టగా అనుమాదస్పదంగా కనిపించిన దొంగ బాబాలను అదుపులోకి తీసుకొని.. తమదైన శైలిలో విచారిస్తే.. అసలు విషయం బయటపడింది. దీంతో.. ఆ ముగ్గురు దొంగ బాబాలతో పాటు ఓ సివిల్ వ్యక్తిని కూడా పోలీసులు అరెస్ట్ చేసి కేసు నమోదు చేశారు. సాధువుల అవతారం ధరించింది.. గుజరాత్ రాష్ట్రానికి చెందిన కవార్నాథ్ మధారి (40), సావ్ నాథ్ (32), పర్దేశి నాథ్ (25), ప్రేమ్ నాథ్ (22) అని పోలీసులు తెలిపారు.

## మహిళలకు గుడ్‌న్యూస్.. ఏకంగా రూ.25 వేల కోట్లు.. డిప్యూటీ సీఎం కీలక ప్రకటన



**హైదరాబాద్-నవభూమి:** మహిళాభివృద్ధిలో దేశానికి తెలంగాణ రాష్ట్రమే ఆదర్శమని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క చెప్పుకొచ్చారు. ఖమ్మం కలెక్టరేట్‌లోని మహిళా శక్తి క్యాంటీన్, బస్సు షెల్టర్‌ను భట్టి విక్రమార్క ప్రారంభించారు. వడ్డీలేని రుణాలు ఇచ్చి మహిళలను వ్యాపారవేత్తలుగా తీర్చిదిద్దుతామని చెప్పుకొచ్చారు. ఈ ఏడాదిలోనే ఏకంగా రూ. 25 వేల కోట్ల వడ్డీ లేని రుణాలు ఇవ్వాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుందని తెలిపారు. ఆర్టీసీలోనూ డ్వాక్రా సంఘాలను భాగస్వామ్యం చేయాలని ఆలోచిస్తున్నట్టు భట్టి విక్రమార్క చెప్పుకొచ్చారు.
మహిళాభివృద్ధిలో దేశానికే తెలంగాణ ఆదర్శంగా నిలువనుందని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క తెలిపారు. ఖమ్మం సమీకృత కలెక్టర్ కార్యాలయంలో.. ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్, బస్సు షెల్టర్, కలెక్టరేట్ సిబ్బంది కోసం డైనింగ్ హాల్, లేడీస్ లాంజ్, స్త్రీ క్యాంటీన్‌ను డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడిన భట్టి విక్రమార్క.. కీలక వ్యాఖ్యలు చేశారు. ఇందిరమ్మ రాజ్యంలో ఏర్పడిన ప్రజా ప్రభుత్వం.. వడ్డీ లేని రుణాలు భారీగా ఇచ్చి మహిళలను వ్యాపారవేత్తలుగా తీర్చిదిద్దనున్నట్టు భట్టి విక్రమార్క పేర్కొన్నారు. ఈ ఏడాది మహిళలకు రూ. 25 వేల కోట్ల వడ్డీలేని రుణాలు పంపిణీ చేయాలనే లక్ష్యంతో కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తోందని చెప్పుకొచ్చారు. వచ్చే ఐదేళ్లలో మహిళలకు లక్ష కోట్ల రూపాయల వడ్డీలేని రుణాలు ఇస్తామని భట్టి విక్రమార్క వివరించారు. మహిళలకు వడ్డీలేని రుణాలు ఇవ్వడంతో పాటు.. పలు వ్యాపారాల్లో రాణించేందుకు ప్రభుత్వం నుంచి సంపూర్ణ సహకారం, ప్రోత్సాహకం అందించనుందని భట్టి హామీ ఇచ్చారు. టీజీఎస్ ఆర్టీసీలో డ్వాక్రా సంఘాల మహిళలను భాగస్వామ్యం చేయాలని ఆలోచిస్తున్నామని వివరించారు. మహిళలకు వడ్డీ లేకుండా రుణాలు ఇచ్చి.. వారితోనే బస్సులు కొనుగోలు చేయించి.. వాటిని ఆర్టీసీ సంస్థకు అద్దెకు ఇప్పించి.. దాని ద్వారా వచ్చే లాభాలతో మహిళలు ఆర్థికంగా నిలదొక్కుకునే విధంగా ప్రణాళికలు తయారు చేస్తున్నామని వివరించారు.మరోవైపు.. వ్యవసాయ ఆధారిత జిల్లా అయిన ఖమ్మంలో ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్స్ తీసుకొచ్చి మహిళలను భాగస్వాములు చేయాలని ప్రణాళికలు తయారు చేయిస్తున్నామని భట్టి పేర్కొన్నారు. వడ్డీలేని రుణాల పంపిణీ కార్యక్రమాన్ని అధికారులు.. ఒక ఉద్యమంలా ముందుకు తీసుకెళ్లాలని సూచించారు.రాష్ట్రంలోని మహిళలను ప్రజా ప్రభుత్వం మహాలక్ష్ములుగా భావిస్తుందని భట్టి విక్రమార్క తెలిపారు. ఆర్టీసీలో మహిళలు ఉచితంగా ప్రయాణించే సౌకర్యం కల్పించి.. అందుకు అవుతున్న రూ. 400 కోట్లను ప్రభుత్వం ప్రతి నెలా ప్రభుత్వం చెల్లిస్తోందని భట్టి పేర్కొన్నారు.
మరోవైపు.. అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీల్లో మహిళా స్వయం సహాయక సంఘాల సభ్యులను భాగస్వామ్యం చేయటమే కాకుండా.. ప్రభుత్వ పాఠశాలల నిర్వహణ బాధ్యతను కూడా వారికే అప్పగించినట్టు భట్టి విక్రమార్క తెలిపారు. మహిళలు ఆర్థికంగా నిలదిక్కుకొని బలపడితే ఆ కుటుంబం బలపడుతుందని తమ ప్రభుత్వం భావిస్తోందని భట్టి విక్రమార్క్ చెప్పుకొచ్చారు.

## కలకలం రేపుతున్న 'బాంబులు'

**(1వపేజీ తరువాయి)** దీంతో.. తమ మనసుకు తోచిన అంశాలే వాస్తవాలుగా ప్రపంచానికి చెప్పే ప్రయత్నంతో నిజాల కంటే కూడా అసత్యాలే ఎక్కువగా ప్రచారంలోకి వస్తున్నాయి. రేవంత్ ప్రభుత్వంలో కీలక స్థానంలో ఉన్న మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఈ మధ్యన ఒక కీలక వ్యాఖ్య చేశారు. త్వరలో తాను బాంబులాంటి వార్తను చెప్పనున్నట్లు ప్రకటించారు. అంతే.. ఎవరికి వారు తమకు తోచిన విశ్లేషణను తెర మీదకు తీసుకొస్తున్నారు. అవగాహన లేని వారి సంగతిని కాస్త పక్కన పెడదాం. విస్మయానికి గురి చేసే అంశం ఏమంటే.. మీడియాలో కాస్తోకూస్తో పలుకుబడి ఉన్న కొందరు సైతం ఇష్టారాజ్యంగా విశ్లేషణల్ని వండేయటంతో పెద్ద చిక్కుగా మారింది.దీంతో ఎప్పుడు ఎవరు ఎలాంటి విశ్లేషణలు చేస్తారో తెలియని పరిస్థితి. పొంగులేటి బాంబు లాంటి వ్యాఖ్యకు.. వాస్తవానికి ఏ మాత్రం సూట్ కాని విశ్లేషణను చేయటం.. అది కాస్తా వైరల్ గా మారింది. ఇప్పుడు కొన్ని సెక్షన్లలో హాట్ టాపిక్ అయ్యింది. ఇంతకూ ఆ విశ్లేషణ ఏమంటే.. గులాబీ పార్టీలో అత్యంత కీలకమైన వారు ఎవరంటే మొదటి స్థానంలో కేసీఆర్.. రెండో స్థానంలో కేటీఆర్.. మూడో స్థానంలో ఉన్న హరీశ్ రావులను.. వేర్వేరు అంశాలకు సంబంధించిన కేసుల్లో అరెస్టు చేస్తారన్న అంచనాలను వెల్లడించారు.నిజంగానే.. అంత అవకాశం ఉందా? అన్నదే చూస్తే.. ఏ ప్రభుత్వం కూడా ఇంతటి తెలివితక్కువ నిర్ణయాల్ని తీసుకునే వీల్లేదని చెప్పాలి. ఎందుకంటే.. ప్రముఖులు ఎవరిని అరెస్టు చేసినా.. అదెంత తీవ్రమైన అంశంగా మారుతుందన్నది ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు. దీనికి తోడు అరెస్టు కానంత వరకు లెక్కలు వేరుంటాయి. ఒక్కసారి అరెస్టు అయి.. జైలు జీవితానికి సిద్ధమైతే ప్రజల్లో వెల్లువెత్తే సానుభూతి వేరే స్థాయిలో ఉంటాయి. కొన్ని నెలల క్రితం ఏపీలో అప్పటి సర్కారు తీసుకున్న నిర్ణయాలు.. ఆ తర్వాత చోటు చేసుకున్న పరిణామాల గురించి అవగాహన ఉన్న వారెవరూ కూడా తాజా విశ్లేషణను అంగీకరించే పరిస్థితుల్లో లేరనే చెప్పాలి. ఏమైనా ఇదిగో తోకఅంటే.. అదిగో పులి అనటం ఒక ఎత్తు. అందుకు భిన్నంగా తోక ఇందాక కనిపించింది.. అది కచ్చితంగా పులిదే అయి ఉంటుందన్న భావనతో విశ్లేషణలు చేయటమే పెద్ద సమస్య. దాని నుంచి ఎప్పుడు బయటకు వస్తారో చూడాలి.

### పంజాబ్‌లో 105 కిలోల డ్రగ్స్

**(1వపేజీ తరువాయి)** పేర్కొన్నారు. వారి వద్ద ఉన్న పెద్ద రబ్బరు ట్యూబ్‌లు, తుపాకులు, 105 కేజీల హెరాయిన్, 31.93 కేజీల కెఫిన్ అన్‌హైడ్రస్, 17 కేజీల డీఎంఆర్ ఉన్నట్లు గుర్తించామన్నారు. పాకిస్థాన్‌కు చెందిన డ్రగ్ స్మగ్లర్‌తో సంబంధం ఉన్న నవజ్యోత్ సింగ్, లవ్‌ప్రీత్ కుమార్‌లను అదుపులోకి తీసుకున్నామని వెల్లడించారు.

## షూటింగ్ స్పాట్‌గా రిషికొండ

**(1వపేజీ తరువాయి)** విలాసవంతమైన ప్యాలెస్ ని షూటింగులకు అద్దెకు ఇవ్వాలని కూటమి ప్రభుత్వం ఆలోచిస్తోంది అని అంటున్నారు. ఈ విధంగా ప్యాలెస్ ని ఇస్తే సినీ నిర్మాతలు దర్శకులు హీరోలు దానికి తమకు అనుకూలంగా మారుచ్కుని షూటింగులు చేస్తారని ఫలితంగా ప్రభుత్వానికి కూడా ఇతోధికంగా ఆదాయం వస్తుందని భావిస్తున్నారు. నిజంగా ఇది మంచి ఆలోచనగానే చెబుతున్నారు. ఐరావతం లాంటి ఈ ప్యాలెస్ ని భరించాలి అంటే సామాన్యులకు అసలు కుదిరేది కాదని అంటున్నారు. సినీ పరిశ్రమ వారికి దీనిని ఇస్తే కనుక షూటింగులు చేయడమే కాకుండా రుషికొండ ప్యాలెస్ కి మరింత పాపులారిటీని కూడా తీసుకుని వస్తారని ఆలోచిస్తున్నారుట. ఇక విశాఖకు తాజాగా వచ్చిన పర్యాటక శాఖ మంత్రి కందుల దుర్గేష్ కూడా రుషికొండ భవనాలను తొందరలోనే వినియోగంలోకి తెస్తామని అంటున్నారు. అన్నీ అనుకూలిస్తే డిసెంబర్ లో ఈ భవనాలను వాడుకలోకి తీసుకుని వస్తామని అంటున్నారు. ఇవన్నీ పక్కన పెడితే ఇటీవల ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఈ భవనాలను పరిశీలించారు. ఆయన అక్కడ చాలా సేపు ఉండి మొత్తం చూసారు. ఆయన వెళ్లిన తరువాత కూటమి ప్రభుత్వం ఈ విధంగా ఆలోచన చేస్తోంది అంటే బహుశా ఇది పవన్ కళ్యాణ్ నుంచి వచ్చిన సూపర్ ప్లాన్ అని అంటున్నారు.

## మళ్లీ ఇందిరమ్మ ఇళ్లు

**(1వపేజీ తరువాయి)** లబ్ధిదారుల ఎంపిక తలనొప్పిగా మారి.. స్థానికంగా వ్యతిరేకత వ్యక్తమవుతుందన్న ఉద్దేశంతో పంపిణీని ఆపేయటం జరుగుతుంది. గత ప్రభుత్వంలోనూ అదే జరిగింది. ఇప్పుడు కూడా అలాంటి పరిస్థితే ఉంటుందన్న మాట వినిపిస్తోంది. కేసీఆర్ చేసిన తప్పునే రేవంత్ రెడ్డి చేయటం ఇప్పుడు చర్చగా మారింది. కేసీఆర్ బాటలో పయనిస్తున్నారన్న వేళ.. ఆయనకు భిన్నంగా చేస్తారా? లేదంటే కోరి కష్టాల్ని కొని తెచ్చుకోనున్నారా? అన్నది కాలమే డిసైడ్ చేయాలి. అప్పటివరకు వెయిట్ చేయక తప్పదు.

## ఇక నుంచి అధికారికంగా సదర్ వేడుకలు

**(1వపేజీ తరువాయి)** వేడుకలు ప్రారంభించారు. ఈ సందర్భంగా రేవంత్ మాట్లాడుతూ.. పశువులను పూజించడం యాదవుల ప్రత్యేకత అని అన్నారు. రాష్ట్రంలోని యాదవులకు ప్రభుత్వం అండగా ఉంటుందన్నారు. యాదవ సోదరులు అవకాశాలు అందిపుచ్చుకోండని సీఎం రేవంత్ పిలుపునిచ్చారు.
కాంగ్రెస్ ప్రభుత్వంలో యాదవులకు సముచిత స్థానం ఉంటుందని సీఎం రేవంత్ చెప్పారు. మూసీ పరివాహక ప్రాంతంలోని ప్రజలు కష్టాలు ఎదుర్కొంటున్నారని.. దీన్ని దృష్టిలో పెట్టుకుని మూసీ పునర్జీవన కార్యక్రమంలో యాదవులు సహకరించాలని సీఎం రేవంత్ రెడ్డి కోరారు. మూసీ పుర్జీవన ప్రాజెక్టును ఎవరూ ఆపలేరని స్పష్టం చేశారు.
ముషీరాబాద్‌లో కాంగ్రెస్ సీనియర్ నేత అంజన్ కుమార్ యాదవ్ గెలిస్తే.. ఆయన మంత్రి అయ్యేవారని సీఎం రేవంత్ తెలిపారు. అంజన్ కుమార్ యాదవ్ ఓడిపోయినప్పటికీ.. ఆయన కుటుంబానికి తగిన ప్రాధాన్యం కల్పించామని చెప్పారు. ఈ కార్యక్రమంలో మంత్రి పొన్నం ప్రభాకర్, స్పీకర్ గడ్డం ప్రసాద్, ఎంపీ అనిల్ కుమార్, అంజన్ కుమార్ యాదవ్, మాజీ మంత్రి రఘువీరా రెడ్డి తదితరులు పాల్గొన్నారు.ఇది ఇలావుండగా, కార్యక్రమం ప్రారంభోత్సవం సందర్భంగా వేదికపై సీఎం రేవంత్ రెడ్డి చిందేశారు. ఎంపీ అనిల్ కుమార్ యాదవ్ కోరిక మేరకు సీఎం రేవంత్ స్టెప్పులేశారు.

## కేటీఆర్ బంధువు ఫామ్‌హౌస్‌లో అర్ధరాత్రి పార్టీ

**(1వపేజీ తరువాయి)** పోలీసులు తనిఖీలు చేపట్టారు. 21 మంది పురుషులు, 14 మంది మహి ళలను అదుపులోకి తీసుకున్నారు. 35 మందితో నిర్వాహకులు మద్యం పార్టీ నిర్వహించారు.ఫామ్‌హౌస్ యజమానిని కేటీఆర్ బంధువు రాజ్ పాకాలగా గుర్తించారు. ఇక్కడ డ్రగ్స్ పరీక్షలు నిర్వహించిన పోలీసులు.. విజయ్ మద్దూరి అనే వ్యక్తి కొకైన్ తీసుకున్నట్లు నిర్ధరించారు. ఎన్‌డీపీఎస్ యాక్ట్ కింద కేసు నమోదు చేశారు. విదేశీ మద్యం సహా భారీగా మద్యం స్వాధీనం చేసుకున్నారు. ఎక్సైజ్ యాక్ట్ సెక్షన్ 34 కింద మరో కేసు నమోదు చేశారు. క్యాసినో పరికరాలు, ప్లేయింగ్ కార్డ్స్, ప్లాస్టిక్ కాయిన్స్ సైతం ఇక్కడ లభ్యమయ్యాయి. దీంతో క్యాసినో నిర్వహించినట్లు పోలీసులు అనుమానిస్తున్నా రు. 30 ఎకరాల్లో రాజ్ పాకాల ఫామ్‌హౌస్ విస్తరించి ఉంది.
ఇక్కడ డ్రగ్స్ పరీక్షలు నిర్వహించిన పోలీసులు.. విజయ్ మద్దూరి అనే వ్యక్తి కొకైన్ తీసుకున్నట్లు నిర్ధరించారు. ఎన్‌డీపీఎస్ యాక్ట్ కింద కేసు నమోదు చేశారు. విదేశీ మద్యం సహా భారీగా మద్యం స్వాధీనం చేసుకున్నారు.జన్వాడ ఫామ్‌హౌస్ ఘటనపై మాజీ సీఎం కేసీఆర్ స్పందించారు. తెలంగాణ డీజీపీ జితేందర్‌కి కేసీఆర్ ఫోన్ చేశారు. రాజ్ పాకాల, శైలేంద్ర పాలకాల ఇళ్లల్లో ఎలాంటి సెర్చ్ వారెంట్ లేకుండా సోదాలు ఎలా చేస్తారంటూ ప్రశ్నించారు.వెంటనే సోదాలు నిలిపివేయాలని డీజీపీని కోరారు.జన్వాడలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ బావమరిది రాజ్ పాకాలకు 30 ఎకరాల్లో ఉన్న ఫామ్‌హౌస్‌పై సైబరాబాద్ ఎస్‌వోటీ పోలీసులు దాడులు చేశారు.

**బీఆర్ఎస్ ఎమ్మెల్యే వివేకానంద, బాల్క సుమన్ అరెస్ట్**

బీఆర్ఎస్ ఎమ్మెల్యే కేపీ వివేకానంద, మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్ సహా పలువురు బీఆర్ఎస్ నేతలు అరెస్ట్ అయ్యారు. జన్వాధ ఫామ్ హౌస్‌లో రేవ్ పార్టీ కేసు దర్యాప్తులో భాగంగా రాయదుర్గంలోని కేటీఆర్ బామ్మర్ది రాజ్ పాకాల నివాసం ఉంటున్న ఓరియన్ విల్లాలో ఎక్సైజ్ పోలీసులు దాడులు నిర్వహించారు.అయితే, అరెస్ట్ వారెంట్ లేకుండా ఎలా సోదాలు చేస్తారంటూ ఎక్సైజ్ అధికారులను బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, కార్యకర్తలు అడ్డుకున్నారు.విధులకు అటంకం కలిగించొద్దని పోలీసులు నచ్చజెప్పినప్పటికీ బీఆర్ఎస్ శ్రేణులు వెనక్కి తగ్గలేదు. దీంతో పోలీసులు, బీఆర్ఎస్ నేతలకు మధ్య వాగ్వాదం చోటు చేసుకుంది. ఓరియన్ విల్లాకు భారీగా బీఆర్ఎస్ కార్యకర్తలు చేరుకోవడం.. అక్కడ ఉద్రిక్త పరిస్థితి నెలకొనడంతో ముందస్తు చర్యల్లో భాగంగా పోలీసులు ఎమ్మెల్యే కేపీ వివేకానంద, మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్ సహా పలువురు బీఆర్ఎస్ నేతలను అదుపులోకి తీసుకున్నారు.

**న్వాడ ఫామ్‌హౌస్‌లో 7 లీటర్ల మద్యం స్వాధీనం: సీఐ శ్రీలత**

జన్వాడ ఫామ్ హౌస్ పార్టీ కేసులో విచారణ చేస్తున్నట్లు ఎక్సైజ్ సీఐ శ్రీలత వెల్లడించారు. ఏ1గా ఫామ్‌హౌస్ సూపర్‌వైజర్ కార్తిక్, ఏ2గా రాజ్ పాకాలను చేర్చామన్నారు.నిబంధనలను ఉల్లంఘించి పార్టీ నిర్వహించినట్లు తెలిపారు. " కర్ణాటక లిక్కర్‌తోపాటు విదేశీ మద్యం కూడా స్వాధీనం చేసుకున్నాం. ఏడు లీటర్ల మద్యాన్ని సీజ్ చేశాం. రాజ్ పాకాల పరారీలో ఉన్నారు. విచారణలో మరికొన్ని విషయాలు వెలుగులోకి వస్తాయి." అని సీఐ శ్రీలత పేర్కొన్నారు.

**గాజాపై విరుచుకుపడ్డ ఇజ్రాయెల్**

**(1వపేజీ తరువాయి)** పాణాలు కాపాడాలని అమెరికాను కోరింది. ఈ దాడులను ఐడీఎఫ్ సైతం ధృవీకరించింది. హమాస్ కమాండ్ సెంటర్ లక్ష్యంగా ఈ దాడులు చెసినట్లు తెలిపింది.మరోవైపు.. ఈ దాడులను జోర్డాన్ విదేశాంగ మంత్రిత్వ శాఖ ఖండించింది. 'ఈ దాడులు అంతర్జాతీయ మానవతా చట్టాలకు కఠోరమైన సవాలు. అమాయక పౌరుల లక్ష్యంగా దాడులు చేయడం దారుణం' అని ఎక్స్ వేదికగా పేర్కొంది. మరోవైపు బీరుట్ దక్షిణ శివారు ప్రాంతాల్లోని రెండు భవనాలను ఖాళీ చేయాలని లెబనాన్ నివాసితులకు ఇజ్రాయెల్ దళాలు సూచించాయి.

నవభూమి
www.navabhoomi.in
www.epaper.navabhoomi.in
3
హైదరాబాద్
సోమవారం
28 । అక్టోబర్ । 2024



## ఢిల్లీ మార్కెట్‌లో చైనీస్ మొబైల్ ఫోన్ జామర్లు.. షాపు ఓనర్ అరెస్ట్



**న్యూఢిల్లీ-నవభూమి:** దేశ రాజధాని ఢిల్లీలోని మార్కెట్‌లో చైనీస్ మొబైల్ ఫోన్ జామర్లను పోలీసులు గుర్తించారు. భద్రతకు ముప్పు కలిగించే వీటిని అక్రమంగా అమ్మేందుకు ఉంచిన ఆ షాపు యజమానిని అరెస్ట్ చేశారు. పాలికా బజార్‌లోని షాపు యజమాని రవి మాథుర్‌కు ఈ పరికరాలను విక్రయించడానికి లైసెన్స్, తగిన పత్రాలు లేవని పోలీసులు తెలిపారు. అతడ్ని ప్రశ్నించగా ఢిల్లీలోని లజపత్ రాయ్ మార్కెట్ నుంచి రూ. 25,000 చొప్పున రెండు చైనా తయారీ మొబైల్ ఫోన్ జామర్‌లను కొనుగోలు చేసినట్లు చెప్పారు. వాటిని అధిక ధరకు విక్రయించేందుకు షాపులో ఉంచాడని పోలీసులు వివరించారు. దీని గురించి టెలికమ్యూనికేషన్ విభాగానికి సమాచారం అందించినట్లు తెలిపారు. ఢిల్లీలోని ఇతర మార్కెట్లలో కూడా సోదాలు నిర్వహిస్తామని వెల్లడించారు.కాగా, మొబైల్ ఫోన్ జామర్లు 50 మీటర్ల వరకు మొబైల్ సిగ్నల్స్‌కు అంతరాయం కలిగిస్తాయి. ఇన్‌కమింగ్, అవుట్‌గోయింగ్ కాల్స్, ఎస్ఎంఎస్‌లు, సమీపంలోని అన్ని సెల్యూలర్ యాక్టివిటీస్‌ను నిరోధిస్తాయి. అలాగే ఆ ప్రాంతంలోని అన్ని మొబైల్స్ నెట్‌వర్క్‌ను, యాక్టివ్ కాల్స్‌ను బలవంతంగా డిస్‌కనెక్ట్ చేస్తాయి. దీంతో మొబైల్ ఫోన్లలో 'నో నెట్‌వర్క్' గుర్తు కనిపిస్తుంది.మరోవైపు ఈ జామర్ల వల్ల నేరాలు జరిగిన ప్రాంతాల్లో ఎలాంటి కమ్యూనికేషన్ జరిగిందో అన్నది పోలీసులు ట్రాక్ చేయలేరు. ఈ నేపథ్యంలో భద్రతకు ముప్పు కలిగించే వీటిని అనధికార వ్యక్తులు వినియోగించడం, విక్రయించడాన్ని నిషేధించారు. కేంద్ర ప్రభుత్వం నిబంధనల ప్రకారం నిర్దిష్ట లైసెన్స్, పత్రాలు కలిగిన అధీకృత ప్రభుత్వ, రక్షణ శాఖ అధికారులు మాత్రమే మొబైల్ జామర్లు వినియోగించేందుకు అనుమతి ఉంటుంది.

## పంజాబ్ సీఎం రాజీనామా చేస్తే రెండు రోజుల్లో రైతుల సమస్యలు పరిష్కారం: కేంద్ర మంత్రి



**చండీగఢ్-నవభూమి:** పంజాబ్‌లో రైతుల నిరసనలకు రాష్ట్రంలో అధికారంలో ఉన్న ఆమ్ ఆద్మీ పార్టీ (ఆప్) ప్రభుత్వమే కారణమని కేంద్ర మంత్రి రవ్‌నీత్ సింగ్ బిట్టూ ఆరోపించారు. సీఎం భగవంత్ మాన్ రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. ఆయన రాజీనామా చేస్తే రైతుల సమస్యలు రెండు రోజుల్లో పరిష్కారమవుతాయని అన్నారు. బీజేపీ నాయకుడైన కేంద్ర మంత్రి రవ్‌నీత్ సింగ్ బిట్టూ శనివారం ఏఎన్ఐతో మాట్లాడారు. ఆప్ అధినేత అరవింద్ కేజ్రీవాల్, ఆ పార్టీ నేత రాఘవ్ చద్దా పంజాబ్ ప్రజలకు శత్రువులని విమర్శించారు. పంజాబ్‌లోని ఆప్ ప్రభుత్వం ఉద్దేశపూర్వకంగా రైతుల సమస్యను సృష్టించిందని ఆరోపించారు. ఈ సమస్య రైతుల వైపు నుంచి లేదా కేంద్ర ప్రభుత్వం నుంచి కాదని అన్నారు.కాగా, కనీస మద్దతు ధర (ఎంఎస్పీ)కు పంటలను సేకరించేందుకు కేంద్ర ప్రభుత్వం రెండు నెలల కిందటే రూ.44,000 కోట్లు విడుదల చేసిందని కేంద్ర మంత్రి రవ్‌నీత్ సింగ్ బిట్టూ తెలిపారు. అయితే పంజాబ్‌కు శత్రువులైన అరవింద్ కేజ్రీవాల్, రాఘవ్ చద్దా వంటి వ్యక్తులు అక్కడ పట్టు కలిగి ఉన్నారని విమర్శించారు. పంటలను సేకరించేందుకు అధికారులకు ఆదేశాలు జారీ చేయడం లేదని మండిపడ్డారు. 'గవర్నర్‌ను కలుస్తాం. ముఖ్యమంత్రి (భగవంత్ మాన్) రాజీనామా చేస్తే, ఈ సమస్య రెండు రోజుల్లో పరిష్కారమవుతుంది' అని అన్నారు.మరోవైపు సకాలంలో వరి సేకరణతో సహా పలు డిమాండ్ల కోసం రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలకు వ్యతిరేకంగా తమ నిరసనలు కొనసాగుతాయని పంజాబ్ రైతులు స్పష్టం చేశారు. రాష్ట్రంలోని సంగ్రూర్, భటిండా, మోగా, బటాలా, ఫగ్వారాలో రోడ్ల దిగ్బంధం నిర్వహిస్తామని చెప్పారు. పంట వ్యర్థాలు తగులబెట్టిన రైతులపై పోలీసుల చర్యలకు వ్యతిరేకంగా ఆందోళనలు చేస్తామన్నారు. రోడ్ల దిగ్బంధం వల్ల ప్రజలకు ఇబ్బంది కలుగకుండా ఉండేందుకు పంజాబ్, కేంద్ర ప్రభుత్వాలు పరిష్కారాన్ని కనుగొని సమస్యను సకాలంలో పరిష్కరించాలని డిమాండ్ చేశారు.

## నాలుగు నెలల కిందట మహిళ మిస్సింగ్.. వీవీఐపీ ప్రాంతంలో మృతదేహం లభ్యం




**లక్నో-నవభూమి:** ఒక మహిళ నాలుగు నెలల కిందట అదృశ్యమైంది. అయితే జిల్లా కలెక్టర్ బంగ్లా, ఇతర ప్రభుత్వ అధికారుల నివాసాలు ఉన్న వీవీఐపీ ప్రాంతంలో ఆమె మృతదేహం లభించింది. నిందితుడైన జిమ్ ట్రైనర్‌ను పోలీసులు అరెస్ట్ చేశారు. ఉత్తరప్రదేశ్‌లోని కాన్పూర్‌లో ఈ సంఘటన జరిగింది. జూన్ 24న వ్యాపారవేత్త భార్య అదృశ్యమైంది. మిస్సింగ్ కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు చేపట్టారు. కాన్పూర్‌లోని రాయ్‌పూర్వా ప్రాంతానికి చెందిన జిమ్ ట్రైనర్ విమల్ సోనీ వద్దకు ఆమె చివరిగా వెళ్లినట్లు గుర్తించారు. మహిళ అదృశ్యమైన తర్వాత మాయమైన అతడి కోసం పూణే, ఆగ్రా, పంజాబ్‌లో పోలీస్ బృందాలు వెతికాయి. అయితే విమల్ మొబైల్ ఫోన్ వాడకపోవడంతో అతడి ఆచూకీ గుర్తించడం ఆలస్యమైంది.

కాగా, చివరకు నిందితుడు విమల్‌ను పోలీసులు అరెస్ట్ చేశారు. అతడ్ని ప్రశ్నించగా ఆ మహిళను తానే చంపినట్లు ఒప్పుకున్నాడు. తనకు పెళ్లి సంబంధం కుదరడంతో ఆమె సంతృప్తి చెందినట్లు తెలిపాడు. ఈ అంశంపై మాట్లాడేందుకు తామిద్దరం కారులో వెళ్లినట్లు చెప్పాడు. వాగ్వాదం సందర్భంగా మహిళ మెడపై తాను పంచ్ ఇవ్వడంతో స్పృహతప్పిందని, దీంతో ఆమెను హత్య చేసినట్లు వెల్లడించాడు. అనంతరం మహిళ మృతదేహాన్ని జిల్లా కలెక్టర్ బంగ్లా, ఇతర ప్రభుత్వ అధికారుల నివాసాలు ఉన్న వీవీఐపీ ప్రాంతంలో పాతిపెట్టినట్లు చెప్పాడు.మరోవైపు పోలీసులు ఆ ప్రాంతానికి వెళ్లి మహిళ మృతదేహాన్ని వెలికితీశారు. నిందితుడు విమల్‌పై పలు సెక్షన్ల కింద కేసు నమోదు చేశారు. మహిళను చంపిన తర్వాత ఆమె ధరించిన బంగారు ఆభరణాలను విమల్ దొంగిలించాడా? అన్నది దర్యాప్తు చేస్తున్నారు.

## నవంబర్ 26న పార్లమెంట్ ప్రత్యేక సమావేశం.. ఎందుకో తెలుసా..?



**న్యూఢిల్లీ-నవభూమి:** భారత రాజ్యాంగానికి ఆమోదం లభించి 75 ఏళు పూర్తవుతున్న సందర్భంగా నవంబర్ 26న పార్లమెంటు ఉభయ సభలు ప్రత్యేకంగా సమావేశం కానున్నాయి. 1949 నవంబర్ 26న రాజ్యాంగాన్ని ఆమోదించిన పార్లమెంటు సెంట్రల్ హాల్లోనే ఉభయసభల సభ్యులు సమావేశమవుతారు. రాజ్యాంగానికి ఆమోదం లభించినప్పటి నుంచి ఇప్పటి వరకు వివిధ ఆర్టికల్స్, చట్టాల్లో జరిగిన మార్పులు, చేర్పుల గురించిన విషయాలు ఈ సమావేశంలో ప్రస్తావనకు వచ్చే అవకాశం ఉంది.కాగా గతంలో నవంబర్ 26వ తేదీని జాతీయ న్యాయదినోత్సవంగా నిర్వహించే వారు. అయితే 2015లో అంబేద్కర్ 125వ జయంతిని పురస్కరించుకొని ఆ రోజును రాజ్యాంగ దినోత్సవంగా మార్చారు. వచ్చే నవంబర్ 26 నాటికి మన రాజ్యాంగం ఆమోదం పొంది సరిగ్గా 75 ఏళ్లు పూర్తవుతుంది. ఈ నేపథ్యంలో ఆ రోజున పార్లమెంట్ ఉభయసభలను ప్రత్యేకంగా సమావేశపర్చాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయించింది.

## ఇరాన్ సుప్రీం లీడర్ ఆరోగ్యం విషమం.. అనుమానం ఆ దేశంపైనేనా?



**టెహ్రాన్-నవభూమి:** ఇప్పటి ఇరాన్ వేరు.. ఒకప్పటి ఇరాన్ వేరు.. 1970లకు ముందు ఆ దేశం యూరప్ దేశాల తరహాలో ఆధునికంగా ఉండేది. ఆ దేశానికి రాజు ఉండేవాడు. 1979 మార్చిలో అయతుల్లా రుహోల్లా అలీ ఖొమేని ప్రవాసం నుంచి తిరిగొచ్చి.. ఇరాన్ లో రాజు షా పాలనను కూలదోశారు. ఆ తర్వాత "ఇస్లామిక్ రిపబ్లిక్, అవునా కాదా?" అనే ప్రశ్నతో ఇరాన్ అంతటా జాతీయ ప్రజాభిప్రాయ సేకరణ నిర్వహించారు. దీంతో ఇస్లామిక్ రిపబ్లిక్ కే ప్రజలు ఓటు వేశారు. అలా ఇస్లామిక్ విప్లవం అనంతరం సంప్రదాయ దేశంగా మారిపోయింది. దీంతోనే ఇరాన్ కు సుప్రీం లీడర్ ఆవిర్భవించాడు. వారే ఆయతుల్లాలు. ఇరాన్ సుప్రీం లీడర్ గా ప్రస్తుతం అయతొల్లా అలీ ఖమేనీ ఉన్నారు. ఈయన దేశాధినేత. అధ్యక్షుడి కంటే ఈయన మాటే శాసనం. సాయుధ దళాలు, న్యాయ వ్యవస్థ , రాష్ట్ర రేడియో, టీవీ, గార్డియన్ కౌన్సిల్, ఎక్స్ పెడియెన్సీ డిస్సర్న్ మెంట్ కౌన్సిల్ వంటి ఇతర కీలక ప్రభుత్వ సంస్థలు సుప్రీం లీడర్ కు జవాబుదారీగా ఉంటాయి. ఇదీ గంభీర్ మార్క్.. సీనియర్లకు షాక్.. తదుపరి వేటే.. తొలి పదేళ్లు రుహెల్లా.. రుహొల్లా ఖొమేనీ 1989 వరకు ఇరాన్ సుప్రీం లీడర్ గా ఉన్నారు. ఆ తర్వాత అయతొల్లా అలీ ఖమేనీ నియమితులయ్యారు. 85 ఏళ్ల ఖమేనీ వారసుడిగా గత మే నెలలో హెలికాప్టర్ ప్రమాదంలో మరణించిన ఇబ్రహీం రైసీ పేరు వినిపించింది. రైసీ దుర్మరణంతో ఖమేనీ వారసుడిపై పెద్దఎత్తున చర్చ జరిగింది. కాగా, ఇరాన్ ప్రస్తుతం నేరుగా ఇజ్రాయెల్ తో యుద్ధం చేస్తోంది. శనివారం తెల్లవారుజామున వంద ఫైటర్ జెట్లు ఇరాన్ పై దాడికి దిగాయి. హిజ్బుల్లాలకు మద్దతుగా ఇరాన్ సాగిస్తున్న ఈ పోరాటం ముమ్ముందు ఎక్కడకు వెళ్తుందో చెప్పలేని పరిస్థితి. అలాంటి సమయంలో ఖమేనీ తీవ్ర అనారోగ్యానికి గురైనట్లు ప్రచారం జరుగుతోంది. దాడులు చేయకుంటే దైవ ద్రోహమే తమ అత్యున్నత సైనిక విభాగం ఇరాన్ రెవల్యూషనరీ గార్డ్స్ కార్ప్ (ఐఆర్జీసీ) సైనికులను హతమార్చిన, తమ దేశ అధ్యక్షుడి ప్రమాణ స్వీకారానికి వచ్చిన హమాస్ పొలిటికల్ చీఫ్ హనియేను కూడా చంపేసిన ఇజ్రాయెల్ పై దాడి చేయకుంటే అది దైవ ద్రోహమేనని గతంలో ఖమేనీ వ్యాఖ్యానించారు. ఇజ్రాయెల్ పై దాడికి దిగాలని కూడా ఆదేశాలు జారీ చేశారు. వయోభారమా..? కుట్ర కోణమా? 85 ఏళ్ల ఇరాన్ సుప్రీం లీడర్ అయతొల్లా అలీ ఖమేనీ వయోభారంతో అనారోగ్యానికి గురయ్యారా? లేక ఇందులో ఏమైనా కుట్ర కోణం ఉందా? అనే అనుమానం పలువురు వ్యక్తం చేస్తున్నారు. ఎందుకంటే.. రైసీ దుర్మరణం తొలుత ప్రమాదమే అని భావించారు. అయితే, ఆయనను 'పేజర్' పేల్చి హతమార్చారనే ఊహాగానాలూ వచ్చాయి. దీని తర్వాత ఇరాన్ కు అతిథిగా వచ్చిన హమాస్ పొలిటికల్ చీఫ్ ఇస్మాయిల్ హనియేనూ ఇజ్రాయెల్ వ్యూహాత్మకంగా హతమార్చింది. వీటన్నిటినీ పరిగణనలోకి తీసుకునే ఇజ్రాయెల్ పై కొందరు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. %ూశ్రీంశీ =ఝు౦% - ఇరాన్ ను ఏడాది కోలుకోలేనంత దెబ్బకొట్టిన ఇజ్రాయెల్ మరి ఆయన వారసుడెవరు? ఒకవేళ రైసీ జీవించి ఉంటే గనుక ఆయనే ఇరాన్ సుప్రీం లీడర్ అయ్యేవారు. ఇప్పుడు ఖమేనీ లేకుంటే.. ఇరాన్ సుప్రీం లీడర్ ఎవరనేది ప్రశ్నగా మారింది. ఆయన రెండో కుమారుడు మెజ్తాబా (55) ఆ స్థానంలోకి వచ్చే అవకాశం ఉంది. అయితే, ఇరాన్ ఈ నెల 1న ఇజ్రాయెల్ 200 క్షిపణులతో దాడులు చేసింది. దానికి ప్రతీకారంగా శనివారం ఇజ్రాయెల్ స్పందించింది. దీనిపై తదుపరి ఏం చేయాలనేదానిపై చర్చ జరుగుతోంది. ఈ సమయంలో ఖమేనీ అనారోగ్యంపై ఊహాగానాలు వస్తున్నాయి.

## "డిజిటల్ కండోమ్" వచ్చేసింది.. ఏమిటిది.. ఎలా పనిచేస్తోంది?



**న్యూఢిల్లీ-నవభూమి:** ఒక జర్మనీ లైంగిక ఆరోగ్య బ్రాండ్, బిల్లీ బాయ్, సన్నిహిత క్షణాలలో ఏకాభిప్రాయం లేని రికార్డింగ్ ను ఎదుర్కోవడానికి ఒక ప్రత్యేకమైన ఉత్పత్తిని ప్రారంభించింది. "కాండోమ్" అని పిలువబడే ఈ యాప్ "డిజిటల్ కండోమ్" గా పనిచేస్తుంది. ఇది స్మార్ట్ ఫోన్‌లు సెక్స్ సమయంలో ఆడియో లేదా వీడియోను రికార్డ్ చేయకుండా నిరోధిస్తుంది. సంభోగం సమయాల్లో అనధికారికంగా ఆడియో, వీడియో రికార్డులు కాకుండా రహస్యంగా ఉంచిన ఎలక్ట్రానిక్స్ డివైజ్‌ల కట్టడికి జర్మనీకి చెందిన ఓ సంస్థ డిజిటల్ కండోమ్ యాప్‌ను ప్రవేశపెట్టింది. అయితే... లైంగిక చర్యల్లో పాల్గొనే ముందు ఈ యాక్టివ్ చేసుకుని వర్చువల్ బటన్ స్వైప్ చేస్తే ఆడియో, వీడియో డివైజ్‌లను బ్లూటూత్ ద్వారా బ్లాక్ చేస్తుంది. తదుపరి వేటే.. ఇలా అనధికార రికార్డింగ్‌ల నుంచి రక్షణను అందిస్తుంది. ఈ నేపథ్యంలో... "నిజమైన కండోమ్‌ను ఉపయోగించేటంత సులభం" అనే ట్యాగ్ లైన్ తో ఈ ప్రోడక్ట్ సోషల్ మీడియాలో సరికొత్త చర్చలను రేకెత్తించింది. ఈ సందర్భంగా స్పందించిన కంపెనీ... సన్నిహిత కార్యచరణకు ముందు వినియోగదారులు ఇద్దరూ తమ స్మార్ట్ ఫోన్ లను సమీపంలో ఉంచుతారు.. అనంతరం, అన్ని కెమెరాలు, మైక్రోఫోన్‌లను బ్లాక్ చేయడానికి వర్చువల్ బటన్‌ను స్వైప్ చేస్తారు. ఈ సమయంలో ఒక ఫోన్ బ్లాక్ నుంచి వైదొలగడానికి ప్రయత్నిస్తే ఓ అలర్ట్ సౌండ్ వస్తుందని తెలిపింది. ఈ నేపథ్యంలో... "ఇది ఏకకాలంలో అవసరమైనన్ని పరికరాలను బ్లాక్ చేయగలదు" అని తెలిపింది. ఇదే క్రమంలో స్పందించిన ఇన్నోసియన్ బెర్లిన్ సీసీఓ గాబ్రియేల్... ఈ యాప్‌ను సృష్టించడం వెనుక సామాజిక బాధ్యత ఉందని అన్నారు. క్లయింట్ ల కోసం మాత్రమే కాకుండా.. సమాజం కోసం కూడా సమస్యలను పరిష్కరిస్తామని చెప్పుకొచ్చారు.

## నరాలు తెగే ఉత్కంటగా మారిన అమెరికా అధ్యక్ష ఎన్నిక



**న్యూఢిల్లీ-నవభూమి:** గతానికి భిన్నంగా తాజాగా అమెరికా అధ్యక్ష ఎన్నికల పోరు నడుస్తోంది. గడిచిన నాలుగైదు దశాబ్దాలుగా ఎప్పుడూ లేనంత ఉత్కంట తాజా ఎన్నికల్లో కనిపిస్తోంది. ఎప్పుడు అధ్యక్ష ఎన్నికలు నిర్వహించిన మెజార్టీ ఎవరికి ఉంది? ఎన్నిక ఎవరికి అనుకూలంగా ఉండనుందన్న విషయాన్ని తెలిపేలాసర్వే ఫలితాలు ఉండేవి. అందుకు భిన్నంగా ఈసారి ఇరువురు అభ్యర్థులు పోటాపోటీగా ఉన్నారు. దీంతో.. తుది ఫలితం ఎలా ఉంటుందన్నది అంచనాలకు అందని రీతిలో తయారైంది. రిపబ్లికన్ పార్టీ అభ్యర్థిగా ట్రంప్ బరిలో ఉన్నారు. ఇప్పటికే ఒకసారి అధ్యక్ష బాధ్యతలు చేపట్టి.. గత ఎన్నికల్లో ఓటమి చవి చూసిన ఆయన.. ఈసారి ఎలాగైనా అధ్యక్ష పీఠాన్ని సొంతం చేసుకోవాలని తపిస్తున్నారు. డెమొక్రాట్ల అభ్యర్థిగా దేశ ఉపాధ్యక్షురాలు కమలా హారీస్ బరిలో ఉన్నారు. తొలిసారి అధ్యక్ష బరిలో దిగిన ఆమె.. ట్రంప్ కు గట్టి పోటీ ఇస్తుండటం ఆసక్తికరంగా మారింది. ఎన్నికలకు తుది గడువు దగ్గరపడుతున్న కొద్దీ.. ఇరువురి మధ్య పోటీ అంతకంతకూ తీవ్రం కావటం.. ఇద్దరిలో ఏ ఒక్కరు తగ్గకపోవటం ఇప్పుడు ఆసక్తికరంగా మారింది. నరాలు తెగే ఉత్కంటలా ఎన్నికల సర్వే ఫలితాలు వెలువడుతు న్నాయి. పోలింగ్ కు ఇంకా పది రోజులు మాత్ర మే సమయం ఉంది. ఈ సందర్భంగా చేసిన సర్వేల్లో ఇరువురు సమానంగా ఉన్నారు. స్వింగ్ రాష్ట్రాల్లోనూ ఇదే పరిస్థితి నెలకొని ఉండ`టంతో.. తుది ఫలితం ఎలా ఉంటుందన్న అంచ నాపై ఎవరూ ఒక మాటను చెప్పలేని పరిస్థితి నెలకొంది. సీఎన్ఎన్ నిర్వహించిన తుది పోల్ లో ట్రంప్.. హారిస్ లకు చెరో47 శాతం మద్దతు పలుకుతున్నట్లు పేర్కొంది. న్యూయార్క్ టైమ్స్, సియానా కాలేజ్ నిర్వహించిన తుది సర్వేలో చెరో 48 శాతం ఓటర్ల మద్దతు ఇద్దరికి సమానంగా వచ్చినట్లు పేర్కొంది. తదుపరి వేటే.. ఫైనాన్షియల్ టైమ్స్, వర్సిటీ ఆఫ్ మిషిగన్ కు చెందిన రాస్ స్కూల్ ఆఫ్ బిజినెస్ సర్వేలో ట్రంప్ నకు 44శాతం మంది.. హారిస్ కు 43 శాతం మంది మద్దతు పలికినట్లుగా పేర్కొంది. ఫైవ్ థర్టీఎయిట్ అనే సంస్థ పోల్ సర్వే నిర్వహించగా.. పోల్ ట్రాకర్ లో హారిస్ 1.7 శాతం అధిక్యంలో ఉన్నట్లుగా వెల్లడించింది. ఎన్నికల ఫలితంలో కీలకమైన జార్జియా, మిషి గన్, ఆరిజోనా, పెన్సిల్వేనియా, నార్త్ కరోలినా, విస్కాన్సిన్, నెవడాల్లోనూ ఇరువురి మధ్య పోటీ పోటాపోటీగా ఉంది తుది ప్రచారంలో మహిళల సంతాన హక్కుల మీద హారిస్ ఫోకస్ చేస్తే.. ట్రంప్ అక్రమవలసల్ని లక్ష్యంగా చేసుకొని వ్యాఖ్యలు చేస్తున్నారు. విదేశాలు వద్దనుకున్న చెత్తనంతా అమెరికాలో డంప్ చేస్తున్నట్లుగా అక్రమ వలసలపై ట్రంప్ తీవ్ర వ్యాఖ్యలు చేస్తున్నారు.టెక్సాస్ తో సహా 14 రాష్ట్రాల్లో అబార్షన్ మీద నిషేధం ఉండగా దానిని ఎత్తేసేందుకు ప్రయత్నం చేస్తానని హారిస్ సభల్లో హామీ ఇస్తున్నారు. మొత్తంగా తుది ఫలితం మహా టెన్షన్ గా మారిందని చెప్పక తప్పదు.

## యమునలో మునకేసి.. అస్వస్థతకు గురై.. బెడిసి కొట్టిన బీజేపీ నేత నిరసన



**న్యూఢిల్లీ-నవభూమి::** కాలుష్య కాసారంగా మారిన యమున నదిలో మునకేసిన ఢిల్లీ బీజేపీ చీఫ్ వీరేంద్ర సచ్‌దేవ అస్వస్థతకు గురయ్యారు. ఆప్‌పై నిరసనగా చేపట్టిన 'యమునా స్నానం' ఆయనను దవాఖాన పాలు చేసింది. ఒంటిపై దురదలు, శ్వాసలో ఇబ్బంది సమస్యలతో ఆయన శనివారం ఢిల్లీలోని ఓ నర్సింగ్ హెూమ్‌లో చేరారు. యమున నది ప్రక్షాళన విషయంలో ఆప్ ప్రభుత్వం ఘోరంగా విఫలమైందని, ఆ నది శుద్ధికి కేటాయించిన నిధులు దుర్వినియోగం అయ్యాయని ఆరోపిస్తూ గురువారం ఆయన యమునలో స్నానం చేశారు. స్నానం చేసిన కొద్ది సేపటికే ఆయన ఒంటిపై దద్దుర్లు రావడంతో పాటు ఊపిరి తీసుకోవడంలో స్వల్పంగా ఇబ్బందులు ఎదురయ్యాయి. దీంతో ఆయన దవాఖానకు వెళ్లగా వారు మూడు రోజులకు మందులు ఇచ్చారు. అనారోగ్య సమస్యలు తీవ్రం కావడంతో ఆయన శనివారం అదే దవాఖానలో చేరారు. అయితే ఇలాంటి నాటకాలతో యమున నది ప్రక్షాళన కాదని సచ్‌దేవ్ తెలుసుకోవాలని ఢిల్లీ మంత్రి గోపాల్ రాయ్ వ్యాఖ్యానించారు.

**యమున కాలుష్యంపై జోరుగా రాజకీయాలు**

యమునా నది కాలుష్యం ఇప్పటికే బీజేపీ, ఆప్ పరస్పరం రాజకీయ విమర్శలు చేసుకుంటున్నాయి. ఇటీవల విష పూరితమైన నురగ నదీ జలాలపై పొరగా ఏర్పడటంతో అవి మరింత అధికమయ్యాయి. యమునా నది అలా కావడానికి కారణం బీజేపీయేనని, ఆ పార్టీ పాలిత యూపీ, హర్యానాల్లోని వందలాది పరిశ్రమల్లోని శుద్ధి చేయని మిలియన్ గ్యాలన్ల పారిశ్రామిక వ్యర్థాలు డ్రైన్ల ద్వారా యమునలో కలవడం వల్లే పూర్తిగా కలుషితం అయినట్టు ఆప్ ప్రభుత్వం ఆరోపిస్తున్నది.

## జైల్లో బిష్ణోయ్ ఇంటర్వ్యూకి సహకారం ఏడుగురు పోలీసులపై సస్పెన్షన్ వేటు



**చండీగఢ్-నవభూమి:** పోలీసు కస్టడీలో ఉన్న గ్యాంగ్‌స్టర్ లారెన్స్ బిష్ణోయ్ టీవీ ఇంటర్వ్యూ ఇచ్చేందుకు అవకాశం ఇచ్చిన ఇద్దరు డీఎస్పీలు సహా ఏడుగురు పోలీసు అధికారులను పంజాబ్ ప్రభుత్వం సస్పెండ్ చేసింది. 2022 సెప్టెంబరు 3, 4 తేదీల్లో పోలీస్ కస్టడీలో ఉండగా లారెన్స్ వీడియో కాన్ఫరెన్సింగ్ ద్వారా ఓ ప్రైవేట్ టీవీ చానల్‌కు ఇంటర్వ్యూ ఇచ్చినట్లు, ఈ ఇంటర్వ్యూ రెండు భాగాలుగా గత ఏడాది మార్చిలో ప్రసారమైనట్లు సిట్ ధ్రువీకరించింది. దీంతో పంజాబ్ హెూం శాఖ కార్యదర్శి గుర్‌కిరత్ కిర్పాల్ సింగ్ ఈ నెల 25 రాత్రి ఈ అధికారులను సస్పెండ్ చేస్తూ ఆదేశాలు ఇచ్చారు.

## కాంగ్రెస్ ఎమ్మెల్యేకు ఏడేండ్ల జైలు



**బెంగళూరు-నవభూమి:** దొంగతనం, ఇనుప ఖనిజం అక్రమ రవాణా కేసులో కర్ణాటక కాంగ్రెస్ ఎమ్మెల్యే సతీశ్ కృష్ణ సెయిల్, మరో ఆరుగురికి ప్రత్యేక కోర్టు ఏడేండ్ల జైలు శిక్షతో పాటు భారీ జరిమానాలు విధించింది. దీంతో ఆయన ఎమ్మెల్యే పదవికి అనర్హుడయ్యే అవకాశం ఉందని భావిస్తున్నారు. న్యాయస్థానం జైలు శిక్ష విధించినందున సతీశ్‌ను వెంటనే ఎమ్మెల్యే పదవికి అనర్హుడిగా ప్రకటించాలని అసెంబ్లీ స్పీకర్‌కు కేంద్ర మంత్రి ప్రహ్లాద్ జోషి విజ్ఞప్తి చేశారు. ప్రస్తుతం కార్వార్ శాసనసభ్యుడిగా ఉన్న సతీశ్ కృష్ణ శ్రీ మల్లికార్జున షిప్పింగ్ ప్రైవేట్ లిమిటెడ్ ఎండీగా చోరీ, మోసం, నేరపూరిత కుట్రలకు పాల్పడినట్టు మోపిన అభియోగాలు రుజువు కావడంతో ఆయనతో పాటు మరో ఆరుగురికి జైలు శిక్ష, రూ.6 కోట్ల జరిమానా విధిస్తూ న్యాయస్థానం గురువారం తీర్పు చెప్పింది.

## చంద్రయాన్-4, 5లపై ఇస్రో కీలక అప్‌డేట్



**బెంగళూరు-నవభూమి:** భారత అంతరిక్ష పరిశోధన సంస్థ ఇస్రో చైర్మన్ ఎస్ సోమనాథ్ సంస్థ భవిష్యత్ లక్ష్యాలను వెల్లడించారు. రానున్న దశాబ్దంలో స్పేస్ ఎకానమీలో ప్రపంచ భాగస్వామ్యంలో భారత్ కనీసం10 శాతం మేర సహకారం అందించాలని లక్ష్యంగా నిర్దేశించుకుందని ఆయన చెప్పారు. ప్రస్తుతం భారత్ 2 శాతం మేర సహకారాన్ని అందిస్తోందని ఆయన చెప్పారు. అక్టోబర్ 31న సర్దార్ పటేల్ జయంతి సందర్భంగా ఆకాశవాణిలో (ఆల్ ఇండియా రేడియో) చేసిన స్మారక ఉపన్యాసంలో ఆయన ఈ కీలక వ్యాఖ్యలు చేసినట్టు 'ఇండియన్ ఎక్స్‌ప్రెస్' కథనం పేర్కొంది. పెద్ద, చిన్న అనేక పరిశ్రమలు అంతరిక్ష రంగంలో పెట్టుబడులు పెట్టేందుకు ఆసక్తిని వ్యక్తం చేస్తున్నాయని, వారిని భాగస్వామ్యం చేసేందుకు తగిన కృషి చేస్తామని చెప్పినట్టు తెలిపింది. ఈ కంపెనీలకు సహాయం, మార్గదర్శకత్వం చేస్తున్నామని సోమనాథ్ వెల్లడించారు. రానున్న సంవత్సరాలలో భారత్ చేపట్టనున్న అంతరిక్ష యాత్రల వివరాలను కూడా సోమనాథ్ వెల్లడించారు. అంతరిక్షానికి మినిషి పంపించే లక్ష్యంగా నిర్దేశించుకున్న మొట్టమొదటి మానవ సహిత మిషన్ 'గగన్‌యాన్'ను 2026లో చేపట్టే అవకావం ఉందని ఆయన చెప్పారు. శాంపిల్ రిటర్న్ మిషన్ చంద్రయాన్-4 మరో రెండేళ్ల తర్వాత అంటే 2028లో ప్రారంభమయ్యే అవకాశం ఉందని తెలిపారు.

**చంద్రయాన్-5పై కీలక ప్రకటన**

ఇక భారత్-అమెరికా సంయుక్తంగా చేపట్ట దలచిన నిసార్ మిషన్‌పై కూడా సోమనాథ్ కీలక అప్‌డేట్ ఇచ్చారు. ఈ మిషన్‌ను వచ్చే ఏడాది ప్రారంభించే అవకాశం ఉందని తెలిపారు. జపాన్ అంతరిక్ష పరిశోధన సంస్థ జగ్జాతో చంద్రయాన్-5 మిషన్ ప్రయోగం చేపట్టనున్నామని, ఇది మూన్-ల్యాండింగ్ మిషన్ అని వివరించారు. ఈ మిషన్ అసలు పేరు లుపెక్స్ లేదా 'లునార్ పోలార్ ఎక్స్‌ప్లోరేషన్' అని చెప్పారు. అయితే ఈ ప్రయోగాన్ని ఎప్పుడు చేపడతారన్న సమయాన్ని ఆయన వెల్లడించలేదు. అయితే ముందుగా నిర్ణయించిన షెడ్యూల్ ప్రకారం 2025లో ఈ ప్రయోగం చేపట్టాల్సి ఉంటుంది. కానీ ఇప్పుడు ఆ ప్రాజెక్టుని చంద్రయాన్-5గా సోమనాథ్ పేర్కొన్నారు కాబట్టి చంద్రయాన్-4 పూర్తయిన తర్వాత 2028లో చేపట్టే సూచనలు కనిపిస్తున్నాయి.చంద్రయాన్-5 ప్రాజెక్ట్ చాలా భారీ మిషన్ అని, ఈ ప్రాజెక్టులో భారత్ ల్యాండర్ అందించనుండగా, జపాన్ రోవర్‌ను అందిస్తుందని ఆయన పేర్కొన్నారు.

నవభూమి
www.navabhoomi.in
www.epaper.navabhoomi.in
4 | హైదరాబాద్
సోమవారం
28 । అక్టోబర్ । 2024



## అనుమానాస్పద ఎలక్ట్రానిక పరికరం స్వాధీనం..ఇదెంత డేంజర్ అంటే




**న్యూఢిల్లీ-నవభూమి:** అనుమానాస్పద ఎలక్ట్రానిక పరికరం స్వాధీనం..ఇదెంత డేంజర్ అంటే న్యూఢిల్లీ: దేశవ్యాప్తంగా పలు సీఆర్‌పీఎఫ్ స్కూళ్లకు బాంబు బెదిరింపులు, ఢిల్లీ ప్రశాంత్ విహార్ ప్రాంతంలో బాంబు పేలుడు ఘటనతో పోలీసులు ముమ్మరం గాలింపులు జరుపుతున్నారు. ఇందులో భాగంగా ఢిల్లీలోని పాలికా బజార్ లోని ఓ దుకాణంలో అనుమానాస్పద ఎలక్ట్రానిక్ పరికరాన్ని ఢిల్లీ పోలీసులు కనుగొన్నారు. ఇది మొబైల్ నెట్‌వర్క్ జామర్ తరహాలో పనిచేస్తుందని పోలీసులు తెలిపారు. ప్రస్తుతం ఈ ఎలక్ట్రానిక పరికరాన్ని క్షుణ్ణంగా పరిశీలిస్తు న్నారు. పాలికా బజార్‌లోని ఓ దుకాణంలో అనుమానాస్పద ఎలక్ట్రానిక్ పరికరాన్ని స్వాధీనం చేసుకున్న విషయాన్ని ఢిల్లీ పోలీసులు ధ్రువీకరించారు. మొబైల్ నెట్‌వర్క్ జామర్ తరహాలో ఇది పనిచేస్తుందని, మొబైల్ నెట్‌వర్క్ జామర్‌గా పనిచేసే ఎలాంటి పరికరాన్ని అమ్మినా అది చట్టవిరుద్ధమవుతుందని తెలిపారు. ప్రస్తుతం క్షుణ్ణంగా ఆ పరికరాన్ని పరిశీలిస్తున్నామని, అది పూర్తయిన తర్వాత దుకాణం యజమానిపై తగిన చర్యలు తీసుకుంటామని చెప్పారు.



## చట్టం మారిస్తేనే ఫిరాయింపులు ఆగేది!

దేశంలోని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సుస్థిరత కోసం, ప్రజాస్వామ్య సంస్థల శ్రేష్ఠతను కాపాడేందుకుగాను పార్టీ ఫిరాయింపుల నిరోధక చట్టాన్ని రూపొందించారు. 1985లో ఈ చట్టం అమల్లోకి వచ్చినప్పటి నుంచి దీనిపై విస్తృతమైన చర్చ జరుగుతూనే ఉన్నది. ప్రభుత్వాల మనుగడను ప్రశ్నార్థకం చేసే పార్టీ ఫిరాయింపులను అడ్డుకోవటానికి ఈ చట్టాన్ని తీసుకువచ్చారు. కాలక్రమంలో కొంత మేర ఫిరాయింపులు తగ్గినప్పటికీ అందులో లోపాలు క్రమంగా బయటపడుతున్నాయి. అందుకే ఈ చట్టంలో సవరణలు చేయాల్సిన అవసరం ఉన్నది.దేశానికి స్వాతంత్ర్యం రాకముందు నుంచే ఈ ఫిరాయింపుల జాడ్యం ఉన్నది. స్వాతంత్ర్యం సిద్ధించాక కూడా పార్టీ మారటం అనే జాడ్యం వల్ల చాలా ప్రభుత్వాలు కూలిపోయాయి. ఈ ఫిరాయింపులు కేవలం ఎన్నికలపైనే కాకుండా ప్రజాప్రతినిధుల వ్యవహారశైలిపైనా నైతిక ప్రశ్నలు లేవనెత్తాయి. ఈ చట్టాని కంటే ముందు చాలా తీవ్రంగా ఫిరాయింపులు జరిగాయి. ఆర్థిక లాభం, పదవుల కోసం ప్రజాప్రతినిధులు పార్టీలు మారేవారు. దీనివల్ల ప్రభుత్వాలు మెజారిటీని కోల్పోయి, ఎన్నికలు జరుగకుండానే కొత్త ప్రభుత్వాలు ఏర్పాటయ్యేవి. 1960లో హర్యానాలో గయారాం అనే ఎమ్మెల్యే ఒకే రోజులో చాలా పార్టీలు మారటం వల్లనే 'ఆయారాం, గయారాం' అనే పదం స్థిరపడిపోయింది. ఇలాంటి సంఘటనల వల్లనే పార్టీ ఫిరాయింపుల నిరోధక చట్టం అవసరం ఏర్పడింది. రాజీవ్‌గాంధీ ప్రధానిగా ఉన్న కాలంలో 52వ రాజ్యాంగ సవరణ ద్వారా, 10వ షెడ్యూల్‌ను రాజ్యాంగంలో పొందుపర్చారు. ఈ చట్టం ద్వారా పార్టీ మారిన ఎంపీలు, ఎమ్మెల్యేలపై అనర్హత వేటు వేసే అవకాశం లభించింది. సభ్యులు పార్టీ విప్ ధిక్కరించినా, స్వచ్ఛందంగా పార్టీని వదిలిపెట్టినా అనర్హతకు గురవుతారు. ఈ చట్ట ముఖ్య ఉద్దేశ్యం సుస్థిర ప్రభుత్వాల ఏర్పాటు, సభ్యులు ఎన్నికైన పార్టీలోనే కొనసాగటం. మొదట్లో పార్టీ ఫిరాయింపులు ఆగినప్పటికీ ఆ తర్వాత ఈ చట్టంలోని లోపాలు బయటపడ్డాయి. అందులో మొదటిది%-% ఏదైనా పార్టీలో చీలిక వచ్చి మూడో వంతు సభ్యులు పార్టీ మారవచ్చనే నిబంధన. దీన్ని నివారించటానికి రెండింట మూడు వంతుల మంది సభ్యులు అంగీకరిస్తేనే విలీనం జరిగేలా 2003లో 91వ రాజ్యాంగ సవరణ చేశారు. దీనివల్ల తక్కువ మంది సభ్యుల ఫిరాయింపు ఆగిపోయింది.

ఈ చట్టం అమలుపై అనేక విమర్శలు, సవాళ్లు ఎదురయ్యాయి. అందులో ముఖ్యమైనది, స్పీకర్ లేదా సభాధ్యక్షుడు అనర్హతపై నిర్ణయం తీసుకోవటం. లోక్‌సభ లేదా అసెంబ్లీ, రాజ్యసభ లేదా మండలిలో అనర్హతపై స్పీకర్‌దే తుది నిర్ణయం. ఈ బాధ్యతను కొందరు ఆలస్యం చేయటం లేదా దుర్వినియోగం చేయటం వల్ల జవాబుదారీతనం లేకుండా పోయింది. కొన్ని సందర్భాల్లో స్పీకర్ లేదా సభాధ్యక్షులు, సంవత్సరాలు లేదా నెలల తరబడి ఎలాంటి నిర్ణయం తీసుకోకుండా చట్ట స్ఫూర్తికి తూట్లు పొడిచారు. నిర్ణయంలో ఆలస్యం వల్ల కొందరు పార్టీ మారినా ఎలాంటి అనర్హత, చర్యలు లేకుండా తప్పించుకోలిగారు. సభాధ్యక్షులపై పెట్టిన ఈ బాధ్యతకు ఎలాంటి కాల వ్యవధి లేకపోవటం ఈ చట్టంలో అతిపెద్ద లోపంగా మారింది. మరోవైపు పార్టీ విప్‌లు జారీచేయటంలో ఎలాంటి నిబంధనలు లేకపోవటం సమస్యగా మారింది. విప్‌లు ఆయా పార్టీ ప్రతినిధులకు సభలో జరిగే ఓటింగ్‌లపై క్రమశిక్షణ చర్యలు కీలకమైనవి. కానీ, విప్‌ల జారీ వివాదాస్పదంగా మారి, సభ్యులపై ఎలాంటి చర్యలు తీసుకోవాలన్న అడ్డంకులుగా తయారయ్యాయి. స్పీకర్ నిర్ణయం, న్యాయసమీక్షకు లోబడి ఉన్నప్పటికీ చాలాసార్లు న్యాయస్థానాలు శాసన సంబంధిత విషయాల్లో తలదూర్చేందుకు ఆసక్తి చూపట్లేదు. ఇది అతిపెద్ద ప్రతిబంధకంగా మారింది. అందుకోసమే ఈ చట్టంలో ఉన్న సవాళ్లను తొలగించాలి.

స్పీకర్ లేదా సభాధ్యక్షులు అనర్హత వేటుపై నిర్ణయం తీసుకోవటానికి సమయాన్ని నిర్దేశించాలి. చట్టంలో నిర్దేశిత సమయాన్ని చేర్చకపోవటం వల్ల అనవసరమైన ఆలస్యం, అధికార దుర్వినియోగం జరుగుతున్నది. తద్వారా ప్రజాప్రతినిధులు తమ పదవుల్లో కొనసాగేందుకు ఆస్కారం ఏర్పడుతున్నది. పార్టీ ఫిరాయింపులపై నాలుగు వారాల్లో నిర్ణయం తీసుకునేలా చట్ట సవరణ చేసి, ఆ బాధ్యతను స్పీకర్లు/ సభాధ్యక్షులపై పెట్టడం వల్ల సమస్యను అధిగమించవచ్చు. ఈ బాధ్యత వల్ల స్పీకర్లు/ సభాధ్యక్షులు నిర్దేశిత సమయంలో నిర్ణయాలు తీసుకొని ప్రజాస్వామిక పద్ధతులను పాటించేలా చేయవచ్చు.విప్‌ల జారీ పార్టీల అంతర్గత విషయమైనప్పటికీ, సభ్యులకు తగిన విధంగా విప్ జారీ చేశారా లేదా అన్న విషయం వివాదాస్పదమవుతున్నది. విప్‌ల జారీని బహిరంగం చేసి మీడియాలో ప్రచారం చేసేలా చర్యలు తీసుకోవాలి. దీనివల్ల పార్టీ సభ్యులు ఆదేశాలను తగిన విధంగా అర్థం చేసుకొని జవాబుదారీతనంతో మెలిగేలా చట్టం సహకరిస్తుంది. ఏదైనా వివాదం చెలరేగినప్పుడు ప్రజా బాహుళ్యంలోనే తేల్చుకునే అవకాశం ఉంటుంది. పార్టీ ఆదేశాలను సక్రమంగా పాటించేలా సభ్యులకు ఒక దిశా నిర్దేశం వలె పనిచేస్తుంది. కీలక అంశాల్లో పార్టీ నిర్ణయాలు ప్రజలకు అర్థమయ్యేందుకు ఈ సవరణ దోహదపడుతుంది. విప్‌లను ధిక్కరించే సభ్యులు ప్రజల దృష్టిలో పడేలా ఉపయోగపడుతుంది. సభ్యుల్లో క్రమశిక్షణ, శాసనవ్యవస్థపై నమ్మకం పెరుగుతుంది. అంతేకాకుండా, భారత ప్రభుత్వం 1990లో దినేశ్ గోస్వామి, 1994లో హాశీం అబ్దుల్ హాలీమ్, 1999లో 170వ లా కమిషన్, రాజ్యాంగ సమీక్ష కమిషన్ చేసిన పార్టీ ఫిరాయింపులను నిరోధించటానికి చేసిన సిఫారసులను పరిగణనలోకి తీసుకోవాల్సిన అవసరం ఉన్నది. ఎన్నికల పవిత్రతను, ప్రభుత్వాల సుస్థిరతను కాపాడటానికి పార్టీ ఫిరాయుంపుల నిరోధక చట్టం ఎంతగానో దోహదపడింది. కానీ, ఈ చట్టం అమలులో ఉన్న లోపాలను నివారించి పటిష్ఠం చేయాల్సిన అవసరం ఉన్నది.

నిర్దేశిత సమయంలో నిర్ణయం తీసుకోవటం, పార్టీ విప్‌లను ప్రజల్లోకి వెలువరించటం లాంటి సవరణలు ఈ చట్టాన్ని బలోపేతం చేస్తాయి.

# 'మహా' యుద్ధంలో గెలుపు ఎవరిది?

హరియాణా ఎన్నికల ఫలితాల తర్వాత సర్వేలు నిర్వహించేవారు చాలా స్తబ్దంగా కనపడుతున్నారు. నవంబర్ 20న జరిగే మహారాష్ట్ర ఎన్నికల గురించి అడిగితే చాలా ఆచితూచి స్పందిస్తున్నారు. సర్వేలు నిర్వహించేవారు మాత్రమే కాదు, ఎగ్జిట్‌పోల్స్ నిర్వహించేవారికి కూడా ఏమీ అంతుబట్టడం లేదు. మహారాష్ట్రలో వారు యథా ప్రకారం ఎగ్జిట్‌పోల్స్ నిర్వహించే సాహసం చేస్తారా లేదా అన్నది చెప్పలేం. హరియాణాలో బీజేపీ హ్యాట్రిక్ సాధిస్తుందని ఒక్క సర్వే కానీ, ఎగ్జిట్‌పోల్స్ కానీ వెల్లడించలేదు. అదే విధంగా జమ్ముకశ్మీర్‌లో హంగ్ అసెంబ్లీ ఏర్పడుతుందని అంచనా వేసినవారు కూడా నేషనల్ కాన్ఫరెన్స్%-%కాంగ్రెస్ కూటమి మెజారిటీ సీట్లు సాధిస్తుందని ఊహించలేకపోయాయి. ఇప్పుడే కాదు, 2024 సార్వత్రిక ఎన్నికల్లో కూడా ఎగ్జిట్‌పోల్స్ నిర్వహించిన 12 సంస్థలు ఎన్డీఏ 400 సీట్లు దాటుతుందని చెప్పి బోల్తా పడ్డాయి. అసలు మన దేశంలో ఎగ్జిట్‌పోల్స్, సర్వే సంస్థలు ఎందుకు విశ్వసనీయత కోల్పోతున్నాయి? గల్లీకొక్కటిగా పుట్టగొడుగుల్లా ఏర్పడిన సంస్థల గురించి పెద్దగా మాట్లాడనక్కర్లేదు కాని ఒకప్పుడు కచ్చితంగా అంచనా వేయగలవని గుర్తింపు తెచ్చుకున్న సంస్థలు కూడా ఎందుకు విఫలమవుతున్నాయి? వాటిలో వృత్తి నైపుణ్యం లోపించిందా? లేదా ఈ సంస్థలు కూడా సోషల్ మీడియా సంస్థల్లాగా గాలివాటంగా జనంలో వినపడుతున్నది బయటకు వదిలేస్తున్నాయా? అన్న అనుమానం వస్తోంది. యూట్యూబ్‌ల్లో సర్వేరాయుళ్లు, ఏదో ఒకటి మాట్లాడే విశ్లేషకులు ఆవిర్భవించాక వారిని కూడా మేనేజ్ చేసే నేతల పీఆర్ బృందాలు బయలుదేరాయి. 'మీరు ఆయనను గొప్ప విశ్లేషకుడు అనుకుంటారు.. ఆయనకు గత ఎన్నికల్లో ఎంత చెల్లించామో తెలుసా?' అని రాష్ట్రంలో ఒక నేతకు పనిచేసిన పీఆర్వో ఒకరు అడిగారు. అందువల్ల మనకు వచ్చే సమాచారం విశ్వసనీయతను గ్రహించడం చాలా కష్టం.

రాజకీయ నాయకులు తమ పార్టీని, అభ్యర్థులను గెలిపించుకునేందుకు ప్రైవేట్ సంస్థల్ని నియమించుకుని విజయం కోసం ప్రయత్నించే ప్రక్రియ మన దేశ రాజకీయాల్లో ఆలస్యంగా ప్రవేశించింది. కాని సంస్థల్ని నిర్వహించే వ్యూహకర్తల విశ్వసనీయత కూడా క్రమక్రమంగా తగ్గడం ప్రారంభమైంది. గత ఎన్నికల్లో ఏపీలో వైసీపీ తాను అఖండ విజయం సాధిస్తానని భావించింది. తమ తరఫున వ్యూహరచన చేసిన సంస్థ ప్రతినిధులను వైసీపీ అధినేత ఫలితాలు రాకముందే సత్కరించారు. కాని వైసీపీ ఎన్నికల్లో చిత్తుగా ఓడిపోయింది. కర్ణాటక, తెలంగాణల్లో కాంగ్రెస్‌లో చక్రం తిప్పిన ఒక ప్రైవేట్ వ్యూహకర్తకు సలహాదారుగా కేబినెట్ హోదా కూడా కల్పించారు. నేతలు టిక్కెట్ల కోసం ఆయన చుట్టూ తిరిగారు. కాని రాజస్థాన్, మధ్యప్రదేశ్, హరియాణాలో ఆయన వ్యూహం ఫలించలేదు. సర్వేల ఆధారంగా టిక్కెట్లు పొందినవారు అనేకమంది పరాజయం పాలయ్యారు. ఇందుకు వ్యూహకర్తనే తప్పుపట్టలేం కాని ఇలా ఎందుకు జరుగుతోంది? నిజానికి ఏపీలో ఏ వ్యూహకర్తతో నిమిత్తం లేకుండా ప్రజలు తీర్పు చెప్పారు. తెలంగాణలో కూడా



కేసిఆర్ చేసిన తప్పిదాల వల్ల బీఆర్ఎస్ ఓటమి పాలైందని స్పష్టంగా తేలింది కాని ఏ వ్యూహకర్తవల్లో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిందని చెప్పలేం. ప్రజలు వ్యూహకర్తలతో నిమిత్తం లేకుండా ప్రభుత్వ పాలనపై, రాజకీయ పార్టీల తీరుతెన్నులపై ఆధారపడి తీర్పునిస్తారన్న విషయం అనేక సందర్భాల్లో వెల్లడైంది. ఎమర్జెన్సీ తర్వాత జనతా పార్టీ విజయానికి ఏ వ్యూహకర్తా కారణం కాలేదు. 2014లో నరేంద్రమోదీ నేతృత్వంలో బీజేపీ ప్రభంజనానికి కానీ, 2024లో బీజేపీ సీట్లు తగ్గడానికి కూడా పూర్తిగా వ్యూహకర్తలు కారణమని చెప్పలేము. కాకపోతే ఒక పార్టీకి ప్రజాభిప్రాయం అనుకూలంగా ఉంటే ఆ వాతావరణాన్ని సంఘటితం చేసేందుకు కొన్ని సంస్థలు తోడ్పడవచ్చు కాని ఈ సంస్థలే రాజకీయ పార్టీల తలరాతల్ని నిర్ణయించలేవు. అందువల్ల నేతలు ఎప్పుడూ ప్రజలతో నిత్యసంబంధాలు ఏర్పర్చుకుంటూ, వారికోసం పనిచేస్తూ ఉండక తప్పదు.

ప్రస్తుతం దేశంలో నెలకొన్న పరిస్థితుల్లో మహారాష్ట్రలో ఏ కూటమి గెలుస్తుంది అన్న విషయంపై అనేకమంది రాజకీయ పరిశీలకుల్లోనే అయోమయం నెలకొన్నది. నాలుగు నెలల క్రితం జరిగిన లోక్‌సభ ఎన్నికల్లో 48 సీట్లలో కేవలం 9 సీట్లలోనే బీజేపీ విజయం సాధిస్తే ఏకనాథ్ షిండే నేతృత్వంలోని శివసేనకు 7, అజిత్ పవార్ నేతృత్వంలోని ఎన్‌సీపీకి ఒక సీటు లభించాయి. మరో వైపు కాంగ్రెస్‌కు 12, ఉద్ధవ్ థాకరే నేతృత్వంలోని శివసేనకు 9, శరద్ పవార్ నేతృత్వంలోని ఎన్‌సీపీకి 8 సీట్లు లభించాయి. ఉత్తరప్రదేశ్‌లో మాదిరి మహారాష్ట్రలో కూడా మోదీ ప్రభంజనం అంతగా పనిచేయలేదు. గత ఎన్నికలతో పోలిస్తే బీజేపీ ఈ ఎన్నికల్లో 12 సీట్లు కోల్పోయింది. దేశంలో రెండుసార్లు బీజేపీకి పూర్తి మెజారిటీ సాధించిన సందర్భాల్లో కూడా మోదీ మహారాష్ట్రలో సంకీర్ణ ప్రభుత్వం రాకుండా చేయలేకపోయారు. 1995 నుంచి దాదాపు మూడు దశాబ్దాలుగా ఈ రాష్ట్రంలో సంకీర్ణ ప్రభుత్వాలే కొనసాగుతున్నాయి. కేవలం ఒకే ఒక్కసారి బీజేపీ నేతృత్వంలో సంకీర్ణ ప్రభుత్వం ఏర్పాటు చేయగలిగింది. రెండోసారి దొడ్డి దారిన సంకీర్ణ ప్రభుత్వం ఏర్పాటు చేసేందుకు ప్రయత్నించి అయిదు రోజుల్లోనే ఇంటి దారి పట్టింది. ఆ తర్వాత శివసేనను, ఎన్‌సీపీని చీల్చి సంకీర్ణ ప్రభుత్వం ఏర్పాటు చేసినా అధికారం మాత్రం శివసేన చీలిక వర్గానికి చెందిన ఏకనాథ్ షిండేకు అప్పగించక తప్పలేదు. ముఖ్యమంత్రి పదవి నిర్వహించిన దేవేంద్రనాథ్ ఫడ్నవీస్ ఉప ముఖ్యమంత్రి పదవితో సంతృప్తిపడాల్సి వచ్చింది. ఇప్పుడైనా ఒకవేళ బీజేపీ అత్యధిక సీట్లు సాధించి గెలిచినా మహారాష్ట్రలో ప్రభుత్వం ఏర్పాటు చేయగలదా? లేదా ఏక్‌నాథ్ షిండేకే మళ్లీ ముఖ్యమంత్రి పదవి అప్పగించక తప్పదా?

లోక్‌సభ ఎన్నికల ఫలితాల తీరు తెన్నులను బట్టి చూస్తే షిండే ముఖ్యమంత్రిగా ఉన్న మహాయుతితో పోలిస్తే ఉద్ధవ్ ఠాక్రే నేతృత్వంలోని మహా వికాస్ అగాధి బలంగా ఉన్నదని చెప్పవచ్చు. శివసేన, ఎన్‌సీపీని బీజేపీ చీల్చిన తీరు, ప్రతిపక్షాలపై ఈడీ, ఆదాయపు పన్ను కేసులు మోపిన తీరు పట్ల జనం తమ వ్యతిరేకతను లోక్‌సభ ఎన్నికల్లో ప్రదర్శించారు. అధిక ధరలు, నిరుద్యోగంతో పాటు వ్యవసాయ సంక్షోభం, మంచి నీటి కొరత, మరాఠా కోటా, ధారవి మురికివాడల అభివృద్ధి పథకం వంటి స్థానిక సమస్యలు అనేకం ఉన్నాయి.కాని హరియాణాలో అనూహ్యంగా బీజేపీ గెలిచిన తర్వాత మహారాష్ట్ర గురించి ఇదమిత్థంగా చెప్పేందుకు అనేకమంది పరిశీలకులు వెనుకాడుతున్నారు. హరియాణాలో మాదిరి కాంగ్రెస్ విజయావకాశాలు చేజార్చుకోవడం, శివసేనతో సీట్ల ఒప్పందం తేలకపోవడం, ముఖ్యమంత్రి సీటు కోసం కాంగ్రెస్ నేతలు పోటీ పడడం మొదలైనవి కాంగ్రెస్‌కు ప్రతికూల అంశాలుగా ఉన్నాయి. ఉద్ధవ్ ఠాక్రే వర్గం స్థానిక కాంగ్రెస్ నేతలతో కాకుండా ఢిల్లీలోని కాంగ్రెస్ పెద్దలతో చర్చలు జరుపుతోంది.మరోవైపు ప్రభుత్వ వ్యతిరేకతను అధిగమించేందుకు మహాయుతి కూటమి వరాల వర్షం కురిపిస్తోంది. ఉచితాలను వ్యతిరేకిస్తూ మోదీ అనేక ఉపన్యాసాలు ఇచ్చినప్పటికీ దేశ వాణిజ్య రాజధాని అయిన మహారాష్ట్రలో అధికారం కైవసం చేసుకునేందుకు బీజేపీ రాజీపడక తప్పడం లేదు. ఎన్నికలు సమీపిస్తుండగానే తేలికపాటి మోటార్ వెహికల్స్‌కు టోల్ రాయితీతో పాటు దాదాపు 1500 నిర్ణయాల అమలు ప్రారంభించింది. అన్నిటికన్నా ముఖ్యమైనది రూ. 46వేల కోట్ల లడ్కీ బహనా యోజన. ఈ పథకం క్రింద మహారాష్ట్రలోని 4.5 కోట్ల మంది మహిళల్లో 2.5 కోట్ల మందికి నెలకు రూ. 1500 చొప్పున చెల్లిస్తారు. ఇప్పటికే మహిళలకు రూ. 7500 చొప్పున అయిదు నెలల అడ్వాన్స్‌ను వారి ఖాతాల్లో జమ చేశారు. దీన్నే 'గేమ్ ఛేంజర్'గా పరిశీలకులు భావిస్తున్నారు. సంక్షేమ కార్యక్రమాల అమలు వల్ల ఏక్‌నాథ్ షిండే సర్కార్‌పై ప్రజల్లో సానుకూలత ఏర్పడిందని తాజాగా లోక్‌నీతి సిఎస్‌డిఎస్ తదితర సంస్థలు నిర్వహించిన సర్వేలో తేలింది. అయితే ఎన్నికల్లో ఏ కూటమి గెలుస్తుందో మాత్రం ఈ సంస్థలు తేల్చలేదు.

# ఏదీ అలనాటి స్వేచ్ఛా చింతన?




రామ్‌మోహన్ రాయ్ నుంచి అంబేడ్కర్ దాకా ఎంతోమంది సాంఘికసంస్కర్తలు తమ దేశస్థులను కాలం చెల్లిన సంప్రదాయాల భారం నుంచి విముక్తం చేసేందుకు నిరంతర కృషి చేశారు. ఆ సంస్కర్తల కృషి భారత రాజ్యాంగ రూపకల్పనతో ఒక సమున్నత స్థితికి చేరింది. వీరివలే కాకుండా ఆరెస్సెస్ సిద్ధాంతకర్తలు ఇతర సంస్కృతులు, దేశాల నుంచి హిందువులు నేర్చుకునేది ఏమీ లేదని భావిస్తారు. 'విశ్వగురువు' హిందువులే అన్న ఆత్మస్తుతి గోల్వాల్కర్ మొదలు సంఘ్ సైద్ధాంతికుల రచనలన్నిటా పరివ్యాప్తమై ఉన్నది.'నేను ఏమిటి? ఆసియా సంస్కృతికి చెందిన వాడినా? యూరోపియన్ నాగరికత అనుయాయినా? లేక అమెరికా జాతీయుడినా? విభిన్న వ్యక్తిత్వాల ఆసక్తికరమైన సమ్మేళనం ఒకటి నాలో విలసిల్లుతున్నట్టు అనుభూతి చెందుతున్నాను'

–స్వామి వివేకానంద

సంస్కర్త జ్యోతిరావు ఫూలే 1873లో కులవ్యవస్థపై ఒక తీవ్ర విమర్శను వెలువరించారు. 'గులాంగిరి' అనే ఆ సుప్రసిద్ధ విమర్శాగ్రంథాన్ని ఆయన మరాఠీ భాషలో రచించారు. అయితే అంకితంను ఆంగ్లంలో రాశారు. బానిసత్వాన్ని నిర్మూలించే లక్ష్యానికి 'ఉదాత్త, నిస్వార్థ, ఆత్మత్యాగంతో నిబద్ధమైన అమెరికా సుజనుల' పట్ల గౌరవాదరాలను ఫూలే ఆ అంకితంలో వ్యక్తం చేశారు. అమెరికాలో జాతి సమానత్వ సాధనకు సంస్కర్తలు చూపిన నిష్ఠ, 'బ్రాహ్మిణ్ బానిసత్వ బంధనాల నుంచి శూద్రసోదరులను విముక్తపరిచేందుకు కృషి చేస్తున్న భారతీయులకు' ఒక ఉత్కృష్ట ఉదాహరణగా స్ఫూర్తి నివ్వగలదనే ఆశాభావాన్ని ఫూలే వ్యక్తం చేశారు.

విదేశీ విధ్వంసక భావజాలానికి వ్యతిరేకంగా భారతీయులను హెచ్చరిస్తూ పార్లమెంటులో ప్రధానమంత్రి ప్రసంగం గురించిన వార్తలను చదివినప్పుడు నాకు జ్యోతిరావు ఫూలే 'అంకితం' మాటలు గుర్తుకొచ్చాయి. అన్నీ ఒక్కడై పోరాడిన సంస్కర్త విశాల విశ్వజనీన భావాలు ఒక వైపు, భారత్‌లో అత్యంత శక్తిమంతుడైన వ్యక్తిలో విదేశీయుల పట్ల ఒక మానసిక రుగ్మతగా పెచ్చరిల్లిన విముఖత మరోవైపు– ఈ వాస్తవాలు విశదం చేస్తున్నదేమిటి? స్వతంత్ర జాతిగా, సమస్త రంగాలలోనూ గర్వకారణమైన విజయాలతో సాగు తున్న వర్తమానంలో కంటే పరాయిపాలనలో మగ్గిపోతున్నప్పుడు మాత్రమే హిందూ చింతన స్వేచ్ఛగా, మానవ విశ్వమంత విశాల దృక్పథంతో వర్ధిల్లిందని స్పష్టమవుతోంది. 19వ శతాబ్దంలోనూ, ఇరవయ్యో శతాబ్దం పూర్వార్ధంలోనూ హిందూసమాజ నాయకులకు తమ మహోన్నత మత సమూహపు బలహీనతలు, దౌర్బల్యాలు ఏమిటో బాగా తెలుసు. హిందువులను బాధిస్తున్న అశక్తతలు గణనీయంగా తమకు తాము విధించుకున్నవనే సత్యం కూడా వారికి బాగా తెలుసు. మన వైఫల్యాలకు కారకులు విదేశీ వలసపాలకులే అని నిందించడం సహేతుకం కాదు. ఏమైనా ఈ దౌర్బల్యాల నుంచి బయటపడి, సంక్లిష్ట, పరస్పరాధారిత, సదా మారుతున్న ప్రపంచం విసురుతున్న సవాళ్లను సమర్థంగా ఎదుర్కొనేందుకు హిందువులు అంతర్గత, బాహ్య విమర్శకుల వివేచనాయుత వాణిని విధిగా వినవలసి ఉందని ఆనాటి పునరుజ్జీవోద్యమకారులు నిండుగా విశ్వసించారు. ఆధునిక హిందూ సాంఘిక సంస్కరణల సంప్రదాయం రామ్‌మోహన్ రాయ్‌తో ప్రారంభమయింది. వర్తమాన హిందూత్వవాదులు విశ్వసిస్తున్నట్లుగా హిందువులు స్వచ్ఛమైన, పరిపూర్ణమైన మానవులని, దోష రహితులని రామ్‌మోహన్ రాయ్, ఆయన సమకాలికులు భావించలేదు. మూడు అంశాల ఆధారంగా హిందువులను ఆయన తీవ్రం గా తప్పుపట్టారు. అవి: మహిళల పట్ల వ్యవహరిస్తున్న తీరుతెన్నులుబీ ఆధునిక విజ్ఞానంలో కొరవడిన ఆసక్తిబీ వివేచనాశక్తిని కాకుండా మతగ్రంథాలు వెల్లడించిన విషయాలను విశ్వసించడం. హిందువుల వైయక్తిక, సామాజిక జీవితాలలోని ఈ లొసుగులను పూర్తిగా రూపు మాపేందుకు రాయ్ తన జీవితాన్ని అంకితం చేసి మహత్తర ఫలితాలను సాధించారు. రామ్‌మోహన్ రాయ్ పాశ్చాత్య దేశాలలో విస్తృతంగా పర్యటించారు. యూరోపియన్ చింతకులు, ఉద్యమకారులు, రాజనీతిజ్ఞులతో సమాలోచనలు జరిపారు. 'రాయ్ తన ప్రాచ్య సంస్కృతీ వారసత్వాన్ని ఏ మాత్రం త్యజించకుండా విశాలహృ దయం, నిశితమేధతో పాశ్చాత్య జ్ఞానాన్ని అంగీకరించారని' రవీంద్రనాథ్ టాగోర్ అన్నారు. రామ్‌మోహన్ రాయ్ వలే రవీంద్రుడు కూడా బెంగాలీ అయినప్పటికీ విశాల భారతదేశంలోని ఇతర భాషా సాహిత్యాలు, సంస్కృతుల పట్ల ఆసక్తి చూపారు. అలాగే తన భారతీయ వారసత్వానికి అమితంగా గర్వించినప్పటికీ విశాల ప్రపంచంలోని వివిధ దేశాల సంస్కృతీ సంప్రదాయాలను తెలుసుకోవడానికి సదా శ్రద్ధాళువు అయ్యేవారు. ఆయన వాస్తవంగా విశ్వ భారతీయుడు. ఆయన శ్రద్ధా సక్తులు కేవలం ఐరోపా, ఉత్తర అమెరికాకు మాత్రమే పరిమితం కావు. జిజ్ఞాస ఆయన్ని జపాన్, చైనా, జావా, ఇరాన్‌తో పాటు లాటిన్ అమెరికాకు కూడా తీసుకుపోయింది. ఈ విస్తృత పర్యటనలు, విశ్వ స్నేహ సంబంధాల పర్యవసానంగానే ఆయన గ్రామీణ బెంగాల్‌లో విశ్వవిద్యాలయాన్ని స్థాపించి, దానికి విశ్వభారతి అని నామకరణం చేశారు. 1920–21లో మహాత్మాగాంధీ సహాయ నిరాకరణోద్యమాన్ని ప్రారంభించారు. వలసపాలన నుంచి భారత్ విముక్తం కావాలని కోరుకోవడంలో రవీంద్రుడు ఎవరికీ ద్వితీయుడు కారు. అయితే సహాయ నిరాకరణోద్యమంలో విదేశీ వస్తువుల పట్ల ప్రజలలో పెచ్చరిల్లి పోతున్న విముఖత ఆయన్ని కలవరపరిచింది. 'భారతీయులుగా మనం పాశ్చాత్య నాగరికత నుంచి నేర్చుకోవలసింది చాలాఉంది. అలాగే ప్రపంచ సమున్నతికి మనం కూడా చేయవలసింది ఉంది. కనుక పాశ్చాత్యప్రపంచానికి మనం దూరం కాకూడద'ని ఆయన మహాత్ముడికి చెప్పారు. రామ్‌మోహన్ రాయ్, రవీంద్రనాథ్ టాగోర్ ఇరువురూ దార్శనికులు. తమ సొంత సంస్కృతిని, సమాజాన్ని సమున్నతం చేసుకోవాలంటే ఇతర సంస్కృతులు, సమాజాల నుంచి నేర్చుకోవలసి ఉంటుందన్న సత్యాన్ని గుర్తించిన ఉదాత్తులు. వారి సమకాలిక సంస్కర్తలు కూడా ఈ సత్యాన్ని గౌరవించారు.

అమెరికాలో బానిసత్వం రద్దు, కులవివక్షలకు వ్యతిరేకంగా తన జీవితాంతం పోరాడిన జ్యోతిరావు ఫూలేకు అదే ఒక సమున్నత స్ఫూర్తిదాయక ఉదాహరణగా నిలిచింది. ఫూలే భారత్ వెలుపల ఎప్పుడూ ఎక్కడా పర్యటించలేదు. అయితే ఆయన మహోన్నత వారసుడు డాక్టర్ బిఆర్ అంబేడ్కర్ ప్రపంచంలో విస్తృతంగా పర్యటించారు. అమెరికాలో ఉన్నత విద్యాభ్యాసం ఆయనపై చెరిగిపోని ముద్ర వేసింది. ఫూలే వలే ఆయన కూడా అమెరికాలో నల్లజాతీయుల విషయంలోను, భారత్‌లో దళితుల విషయం లోను వ్యక్తమవుతున్న అమానుష వివక్షల్లో సమానాంతరాలు ఉన్నాయని గుర్తించారు. రామ్‌మోహన్ రాయ్ నుంచి అంబేడ్కర్ దాకా, ఆ ఇరువురి మధ్యకాలంలో ఫూలే, గోఖలే, రవీంద్రుడు, గాంధీ, పెరియార్, కమలాదేవి ఛటోపాధ్యాయ, ఇంకా ఎంతోమంది సాంఘికసంస్కర్తలు తమ దేశస్థులను కాలం చెల్లిన సంప్రదాయాల భారం నుంచి విముక్తం చేసేందుకు నిరంతర కృషి చేశారు. వారికి తెలిసిన, వారికి అనుభవంలోకి వచ్చిన హిందూసమాజం ఏకకాలంలో అసమ, నిరక్షరాస్య, అస్వతంత్ర సమాజం. మహిళలు, అణగారిన కులాల వారి పట్ల వివక్షలను రూపుమాపడం ద్వారా తమ సమాజాన్ని సమసమాజంగా రూపొందించేందుకు వారు కృషి చేశారుబీ పాఠశాలలు, కళాశాలల్లో ఆధునిక లౌకిక విద్యను ప్రోత్సహించి, జ్ఞానాన్ని అందరికీ అందుబాటులో ఉంచడం ద్వారా తమ సమాజాన్ని విద్యావంతుల సమాజంగా మార్చేందుకు వారు పాటుపడ్డారు.

## లక్ష్మీ కటాక్షం పొందాలంటే...





దీపావళి నాడు లక్ష్మీదేవిని పూజించడం సంప్రదాయం. లక్ష్మీతత్త్వాన్ని గురించి తెలుసుకుంటే... ఈ పండుగలోని అంతరార్థం మనకు తెలుస్తుంది. ఈ సృష్టి పరిణామక్రమానికి ప్రతీక 'లక్ష్మీదేవి' అని గ్రహించాలి. ఆమె శక్తి ద్వారానే మనం పరిణామ దశల్లో అట్టడుగు స్థాయి నుంచి ఉన్నత స్థాయికి చేరుకుంటాం. ఇది లక్ష్మీతత్త్వంతో మొదలవుతుంది. అమృతం కోసం సాగిన అద్భుతమైన మధనంలో... లోకుల అన్వేషణకు ప్రతీకగా సముద్రం నుంచి శ్రీలక్ష్మీదేవి ఆవిర్భవించింది. జీవుల సృష్టి సముద్రం నుంచే ఆరంభమయింది. వాటికి శక్తి సముద్రం నుంచే రావలసి ఉంది. ఆ విధంగా జీవులలో లక్ష్మీతత్త్వ సారం అంతర్గతంగా నెలకొని ఉంటుంది. మనల్ని పోషించేదీ, రక్షించేదీ, భద్రత కల్పించేదీ అదే. ఆటవిక దశ నుంచి ఒక స్థిరత్వాన్ని మానవులకు ఈ తత్త్వమే కలిగించింది. ఇక్కడ లక్ష్మీదేవి గృహలక్ష్మిగా తన పాత్ర పోషిస్తోంది. ఇంటిని, కుటుంబాన్ని, వ్యక్తిగత జీవితాన్ని ఏర్పరచుకోవడానికి అదే ప్రేరణ కలిగించింది. ఆ తరువాత మనిషి సంఘ జీవిగా రూపుదిద్దుకున్నాడు. రాజ్యం ఏర్పడింది. దీనికి మూలం రాజ్యలక్ష్మీ తత్త్వం.ఏ ఇంట్లో మహిళలు 'గృహలక్ష్మి'గా గౌరవం పొందుతారో... ఆ ఇంట శ్రీలక్ష్మీదేవి సిరులు కురిపిస్తుంది. అందుకే... 'యత్రనార్యస్తు పూజ్యంతే, రమంతే తత్రదేవతాః' అన్నారు పూర్వులు. ఎక్కడ స్త్రీలను దేవతలుగా బావించి పూజిస్తారో... అక్కడ లక్ష్మీదేవి స్థిరంగా నిలుస్తుంది. 'యాదేవీ సర్వ భూతేషు శాంతి రూపేణ సంస్థితా...' అంటే ఆ శాంతి దేవతే గృహ లక్ష్మి రూపంలో స్థిరపడింది. గృహిణులు తమ ప్రాధాన్యతను గ్రహించినప్పుడు, సహన శక్తి, క్షమాశక్తితో కుటుంబంలో సంబంధ బాంధవ్యాలను మెరుగుపరిచే శక్తి సాధించినప్పుడే... ఆ ఇంట్లో శాంతి సాధ్యపడుతుంది. అలా కానప్పుడు కుటుంబ వ్యవస్థ గాడి తప్పుతుంది.జీవ పరిణామ దశలో మనం అత్యున్నతమైన మానవులుగా ఉన్నాం. అనుక్షణం భగవంతుడి సంరక్షణలో ఉన్నాం. మనకు సంపదలు సమకూరినప్పుడు... లక్ష్మీ కటాక్షం కలిగిందని భావిస్తాం. మన సూక్ష్మ శరీర వ్యవస్థలో... నాభీ చక్రంలో లక్ష్మీదేవి, మనలోని కుండలిని ప్రయాణించే సుషుమ్న నాడిలో మహాలక్ష్మీదేవి అధిష్ఠాన దేవతలుగా ఉంటారు. లక్ష్మీదేవి మనకు ధనాన్ని ప్రసాదిస్తే, మహాలక్ష్మీ దేవి దాతృత్వ స్వభావాన్ని ప్రసాదిస్తుంది. ఇంటిలో గాలి రావడానికి, గాలి పోవడానికి రెండు ద్వారాలు ఉంటాయి. అలాగే జీవితంలో సమతుల్యత కోసం... ధనం రావడానికి, బయటకు వెళ్ళడానికి రెండు దారులు ఉంటాయి. అంటే ధన సంపాదన ఉండాలి. దానితోపాటే ఇతరులకు చేతనైనంత సాయం చేసే స్వభావం కూడా ఉండాలి. పిసినారితనం లేకుండా, మనకు ఉన్నదానిలోనే ఇతరులకు సాయపడే గుణం ఉంటేనే లక్ష్మీదేవి ఆశీస్సులు మనకు లభిస్తాయి. మానవులలో లక్ష్మీతత్త్వం పెంపొందాలంటే... సంతృప్తి, దాతృత్వం, ధర్మ నిరతి, సమతుల్యత తదితర సద్గుణాలు ఉండాలి. వాటిలో లోపం ఉంటే లక్ష్మీకటాక్షం ఉండదు. మద్యపానం, జూదం లాంటి దుర్వ్యసనాలు, ఉన్నదానితో సంతృప్తి చెందకుండా అత్యాశకు పోవడం, మోసపూరితంగా, అధర్మ మార్గంలో ధనం సంపాదించాలనే దురాశ... ఇవన్నీ లక్ష్మీదేవికి వ్యతిరేకమైన గుణాలు. చాలామంది ధనసంపాదనే అన్ని సమస్యలకు పరిష్కారంగా భావిస్తారు. ధనం కోసం తాపత్రయపడి, రాత్రి–పగలు కష్టపడతారు. ఈ పోటీ ప్రపంచంలో ఇతరుల పిల్లలకన్నా తమ పిల్లలు ఉన్నతస్థాయిలో జీవించాలని కలలుకంటారు. ఈ తాపత్రయంలో పడి... మానవులందరి సంక్షేమం చూసేది ఆ భగవంతుడే అనే విషయాన్ని మరచిపోతారు. అప్పుడు వారి చిత్తం భగవంతుడి నుంచి దూరమవుతుంది. తమ వారసుల కోసం కూడబెట్టాలనుకుంటున్న ధనం మీదకు మరలిపోతుంది. దీనితో భగవంతుడి శక్తిని మరచిపోతారు. అలాకాకుండా ఉండాలంటే... మనం ధర్మబద్ధంగా ఎంత సంపాదించగలమో అంతే సంపాదించి, మన సంక్షేమాన్ని భగవంతుడికి విడిచిపెట్టాలి. ఎల్లప్పుడూ ధనం కోసం ఆందోళన చెందుతూ ఉండకూడదు. "...యోగక్షేమం వహామ్యహం" అన్నాడు 'భగవద్గీత'లో శ్రీకృష్ణుడు. అంటే "నాతో (భగవంతుడితో) యోగం (కలయిక) పొందినట్టయితే, మీ క్షేమాన్ని నేను చూసుకుంటాను" అని అర్థం.

## పండుగ వేళ జుంకాలు



దీపావళి వచ్చేస్తోంది. పండుగ రోజున ప్రత్యేకంగా కనిపించాలని మహిళలంతా కోరుకొంటారు. ప్రత్యేకించి లక్ష్మీపూజకి చక్కని చీర, నగలతో ముస్తాబవుతారు. చీరకు తగ్గట్టు జుంకాలు కూడా పెట్టుకుంటే ముఖం దేదీప్యమానంగా మెరిసిపోతుంది. పండుగ రోజున అలా మురిపించే జుంకాలు మీకోసం...ముత్యాల జుంకాలు తెల్లని ముత్యాలు వరుసగా పేర్చిన జుంకాలు, ఒక పెద్ద సైజు ముత్యం వేలాడేలా ఉండే బుట్టలు యువతులకు బాగా నప్పుతాయి. నీలం, గులాబీ, ఎరుపు వంటి ముదురు రంగు పట్టుచీరలు కట్టుకున్నప్పుడు ముత్యాల చోకర్‌తోపాటు వీటిని ధరిస్తే చాలా అందంగా కనిపిస్తారు. వెడల్పాటి గుండ్రని ముఖం ఉన్నవారికి ఇవి అద్భుతంగా సూటవుతాయి. కొంచెం ఛాయ తక్కువగా ఉన్నవారు కూడా నిరభ్యంతరంగా వీటిని పెట్టుకోవచ్చు. సన్నని ముత్యాలతో కూడిన చెంపస్వరాలు అదనపు అందాన్నిస్తాయి.చాంద్‌బాలీలు..గోల్డ్ బాల్స్ లేదా ముత్యాలు వేలాడేలా అర్ధచంద్రాకారంలో రూపొందించిన చాంద్‌బాలీలను ఇష్టపడని మగువలు ఉండరు. ఇవి రెండు, మూడు వరసల్లో కూడా లభ్యవుతాయి. రంగు రంగుల బీడ్స్‌తో రూపొందించిన చాంద్‌బాలీలు అన్ని చీరలమీదికి సూటవుతాయి. కోలముఖం ఉన్నవారికి ఇవి ఆకర్షణీయంగా కనిపిస్తాయి..పోల్కీ డ్రాప్స్..వజ్రాలు, అమెరికన్ డైమండ్స్, పగడాలతో రూపొందించిన పోల్కీ డ్రాప్స్ మధ్య వయసు మహిళలకు బాగా నప్పుతాయి. చక్కగా కొప్పు పెట్టుకొని వీటిని ధరిస్తే హుందాగా కనిపిస్తారు.టెంపుల్ జుంకాలు..ప్రస్తుతం టెంపుల్ జువెలరీకి అత్యధికంగా ఆదరణ ఉంది. దేవతా మూర్తులు, హంసలు, నెమళ్లు, లతలు, పూలతో రూపొందించిన పెద్ద సైజు బుట్టలు గ్రాండ్‌గా కనిపిస్తాయి. వీటికి ముత్యాలు, కెంపులు, పచ్చలు వేలాడేలా కూడా తయారు చేస్తున్నారు


నవభూమి
www.navabhoomi.in
www.epaper.navabhoomi.in
5
హైదరాబాద్
సోమవారం
28 । అక్టోబర్ । 2024


# అమ్మే నాకు గురువు



**ఇంట్లో అమ్మ దగ్గర నేర్చుకున్న పాకశాస్త్ర నైపుణ్యమే! ఎక్కడా చెఫ్‌గా పనిచేసిన అనుభవం కూడా లేదు. అయితేనేం... మాస్టర్ చెఫ్ ఇండియా పోటీల్లో పాల్గొని విజేతగా నిలిచారు. ఇండియాలో మొదటి మాస్టర్ చెఫ్‌గా గుర్తింపు సాధించారు పంకజ్ భదౌరియా. స్కూల్ టీచర్ నుంచి మాస్టర్ చెఫ్‌గా ఆమె ప్రయాణం ఎంతో స్ఫూర్తిదాయకం. ఆ విశేషాలు ఇవి...**

అమ్మ వంట చేస్తున్నప్పుడు కిచెన్‌లో నుంచి వచ్చే మసాలా ఘుమఘుమలు ఆమెను కుదురుగా కూర్చోనిచ్చేవి కాదు. ఆ సువాసనలే కుకింగ్‌పై ఇష్టాన్ని పెంచేలా చేశాయి. గంటల కొద్దీ అమ్మతో పాటు కిచెన్‌లో గడిపేవారు. రకరకాల వంటలు ఎలా చేయాలో నేర్చుకున్నారు. వంటలు రుచిగా రావడానికి కీలకమైన మసాలాల తయారీలో నైపుణ్యం సంపాదించారు. అదే అమెను ఇండియా ఫస్ట్ మాస్టర్ చెఫ్‌గా నిలబెట్టింది. ఆమె పేరు పంకజ్ భదౌరియా. లక్నోకు చెందిన పంకజ్ మొదట ఈ రంగం వైపు రాలేదు. పదహారేళ్ల పాటు టీచర్‌గా పనిచేశారు. హైస్కూల్ విద్యార్థులకు చదువు చెబుతున్న మనసులో ఏదో వెలితి. తన కలను సాకారం చేసుకోవడానికి ఏదైనా చేయాలని, అది ఇప్పుడు కాకపోతే ఇంకెప్పుడు కాదని అనుకున్నారు. వెంటనే టీచర్ ఉద్యోగానికి రాజీనామా చేశారు.

**మొదటి అడుగుతోనే విజయం**

ఉద్యోగానికి రాజీనామా చేసిన తరువాత మాస్టర్ చెఫ్ ఇండియా పోటీల్లో పాల్గొనాలని నిర్ణయించుకున్నారు పంకజ్. ఆ నిర్ణయం ఆమె జీవితాన్ని పూర్తిగా మార్చివేసింది. ఆ పోటీ సాధారణమైనది కాదు. దేశవ్యాప్తంగా ఎంతో అనుభవం ఉన్న చెఫ్‌లు బరిలో ఉంటారు. అలాంటి కాంపిటీషన్‌లోకి ఎంట్రీ అయ్యాక ఆమె ఎన్నో సవాళ్లను, అడ్డంకులను ఎదుర్కొన్నారు. అయితే ఆమె కుటుంబ సభ్యులు, స్నేహితుల నుంచి అద్భుతమైన సహకారం లభించింది. పోటీల్లో వంటలను సరికొత్త పద్ధతుల్లో తయారుచేయడం ద్వారా అందరి దృష్టిని ఆకర్షించారు. సంప్రదాయ భారతీయ ఫ్లేవర్లకు ఆధునిక టెక్నిక్స్‌ను జోడించి న్యాయనిర్ణేతల దృష్టిలో పడ్డారు. అదే సమయంలో ప్రేక్షకుల మనసు గెలుచుకున్నారు. ఎప్పటికప్పుడు తన నైపుణ్యాలను మెరుగుపరుకుంటూ పంకజ్ ముందుకెళ్లారు. కొన్ని వారాల పాటు సాగిన పోటీల్లో చివరకు పంకజ్ విజేతగా నిలిచారు. మాస్టర్ చెఫ్ ఇండియాగా టైటిల్ అందుకున్నారు. "మా పేరెంట్స్ ఇద్దరూ అద్భుతంగా వంట చేస్తారు. మా అమ్మ పెళ్లయిన తరువాతే నానమ్మ దగ్గర వంట నేర్చుకుందట. మా ఇంట్లో ఏదైనా ఫంక్షన్స్ జరిగితే రుచికరమైన కొత్త కొత్త వంటలు తయారుచేశారు. వాటిని రుచి చూసేందుకు స్నేహితులు, బంధువులు ఆసక్తిగా ఉండేవారు. అది నాకు స్ఫూర్తినిచ్చేది. అమ్మే నాకు గురువు" అంటారు పంకజ్.

**అశేష అభిమాన గణం**

ఆ విజయం తరువాత పంకజ్‌కు వెనుదిరిగి చూసుకునే అవకాశం రాలేదు. ఆ రంగంలో ఉన్నత స్థానానికి ఎదిగారు. టెలివిజన్ షోలు చేశారు. వంటలకు సంబంధించి పుస్తకాలు రాశారు. 'మాస్టర్ చెఫ్ ఇండియా కుక్‌బుక్', 'చికెన్ ఫ్రం మై కిచెన్' పుస్తకాలు బాగా ప్రాచుర్యం పొందాయి. ప్రపంచవ్యాప్తంగా ఎంతోమంది అభిమానులను సంపాదించిపెట్టాయి. 'కేఫ్ బై డీఫాల్ట్' పేరుతో లక్నోలో రెస్టారెంట్‌ను ప్రారంభించారు. రుచికరమైన ఆహారం లభించే రెస్టారెంట్‌గా ఇది గుర్తింపు పొందింది. కేంబ్రిడ్జ్ యూనివర్సిటీ, న్యూయార్క్‌లోని వర్ల్డ్ ఫుడ్ ఫెస్టివల్, బిబిసి సిరీస్ వంటి ప్లాట్‌ఫామ్స్ నుంచి అందిన ఆహ్వానం మేరకు వాటిలో పాల్గొన్నారు. ఈవెంట్లు, సెమినార్లు, టెడెక్స్ సెషన్లతో బిజీబిజీగా గడిపారు. ప్రపంచవ్యాప్తంగా అనేక ఫుడ్ వర్క్‌షాపుల్లో, సెమినార్లలో, ఫుడ్ ఫెస్టివల్స్‌లో పాల్గొన్నారు. "మా ఆయన సపోర్టు లేకుంటే ఈ విజయం సాధించేదాన్ని కాదు" అని అంటారు పంకజ్. సామాజిక కార్యక్రమాల్లోనూ పంకజ్ ఎప్పుడూ ముందు ఉంటారు. యునిసెఫతో, స్థానిక స్వచ్ఛంద సంస్థలతో కలిసి పనిచేశారు. ఎన్‌జీఓలతో కలిసి ఫండ్ రైజింగ్ వర్క్‌షాపుల్లో పాల్గొన్నారు. రాష్ట్రపతి కోవింద్ చేతుల మీదుగా అవార్డును అందుకున్నారు. చెఫ్‌లు ఎదగాలనుకుంటున్న ఎంతో మందికి ఆమె స్ఫూర్తిగా నిలిచారు. "హార్డ్‌వర్క్‌తోనే ఈ స్థానానికి చేరుకున్నాను" అని వినమ్రంగా అంటారామె. అంకితభావం, పట్టుదల, సృజనాత్మకత ఉంటే విజయం సాధించవచ్చని నిరూపించారు పంకజ్ భదౌరియా.



# బలాన్నిచ్చే... ప్రొటీన్ ఫుడ్



తినే తిండి బలాన్ని ఇవ్వకపోతే ఉపయోగమే లేదు. అందుకే తరచుగా ప్రొటీన్ ఫుడ్ తీసుకోమంటారు వైద్యులు. కండ కలగాలంటే..

**బలాన్నిచ్చే... ప్రొటీన్ ఫుడ్**

తినే తిండి బలాన్ని ఇవ్వకపోతే ఉపయోగమే లేదు. అందుకే తరచుగా ప్రొటీన్ ఫుడ్ తీసుకోమంటారు వైద్యులు. కండ కలగాలంటే.. శరీరం గట్టిగా ఉండాలంటే ప్రొటీన్లుండే ఆహారాన్ని తీసుకోవాల్సిందే. పిండి చోలె, ఓట్స్ ఆమ్లెట్, కజ్జు సోయాలాంటి రుచికరమైన ప్రొటీన్ వంటకాలను సులువుగా చేసుకోండిలా..

**పిండి చోలె**

**కావాల్సిన పదార్థాలు**

తెల్ల శనగలు- కప్పు, టీబ్యాగ్స్-2, దాల్చిన చెక్క-1, బిర్యానీ ఆకులు- 2, యాలకులు- 6, లవంగాలు-5, బేకింగ్ సోడా- పావు టీస్పూన్, ఉప్పు- అర టీస్పూన్, జీరా- అర టీస్పూన్, ధనియాలు- టీస్పూన్, సాజీరా- పావు టీస్పూన్, యాలకులు- పావు టీస్పూన్, సోంపు- పావు టీస్పూన్, కసూరి మేథి- 1 టీ స్పూన్, ఎండు మిరపకాయలు-3, ఆమ్‌చూర్- పావు టీస్పూన్, పసుపు- కొద్దిగా, నూనె- మూడు టీస్పూన్లు, ఉల్లిపాయ-1 (సన్నగా తరగాలి), అల్లం, వెల్లుల్లి పేస్ట్- 1 టీస్పూన్, పచ్చిమిర్చి-2, టొమాటోలు- 2 (చిన్న ముక్కలుగా తరగాలి),

**తయారీ విధానం**

బౌల్‌లో శనగలు వేశాక నీళ్లు వేసి రాత్రంతా కనీసం ఎనిమిది గంటలపాటు నానబెట్టాలి. వంట చేసేప్పుడు నీళ్లను తీసేసి నానబెట్టిన శనగలను కుక్కర్‌లో వేయాలి. అందులో రెండు చిన్న టీబ్యాగ్స్, దాల్చిన చెక్క, ఒక బిర్యానీ ఆకు, మూడు యాలకులు, మూడు లవంగాలు, బేకింగ్ సోడా, ఉప్పు వేసిన తర్వాత మూడు కప్పుల నీళ్లు పోసి కుక్కర్‌పై మూత పెట్టాలి. ఐదు విజిల్స్ వచ్చేంత వరకూ ఉండాలి. ఆ తర్వాత కుక్కర్ మూత తీసి టీబ్యాగ్స్ తీసేయాలి.ప్యాన్‌లో జీరా, ధనియాలు, సాజీరా, యాలకులు, సోంపు, మూడు లవంగాలు, రెండు యాలకులు, ఎండు మిరపకాయలు వేశాక లోఫ్లేమ్‌లో రోస్ట్ చేసుకోవాలి. మంచివాసన వస్తుంది. దీన్ని చల్లార్చి మిక్సీ పట్టుకోవాలి. మరో ప్యాన్ తీసుకుని అందులో మసాలా మిశ్రమంతో పాటు పసుపు, ఆమ్‌చూర్ వేసి కలిపి పక్కన ఉంచుకోవాలి. అదే ప్యాన్‌లో నూనె వేశాక బిర్యాకీ ఆకు, ఉల్లిపాయ ముక్కలు వేసి రంగుమారేంత వరకూ కలపాలి. అల్లం- వెల్లుల్లి పేస్ట్, పచ్చిమిర్చి వేసి బాగా రెండు నిముషాల పాటు కలిపి మసాలా పౌడర్ వేసి బాగా కలిపాక టమోటా ముక్కలు వేయాలి. గరిటెతో కదుపుతూ ఉంటే నూనె పైకి తేలినట్లు ఉంటే బాగా వేగినట్లు. వెంటనే కుక్కర్‌లోని శనగల మిశ్రమం వేసి ఉప్పును చెక్ చేసుకోవాలి. లేకుంటే సరిపడినంత ఉప్పు వేయాలి. మిశ్రమాన్ని కలిపి ప్యాన్ మూత మూసేసి పదిహేను నిముషాల పాటు లోఫ్లేమ్‌లో కుక్ చేయాలి. మాష్ చేసినట్లు గరిటెతో కదపాలి. కొత్తిమీరతో సర్వ్ చేసుకుని దింపిన తర్వాత.. పూరీ, దోశ, చపాతీ, పరోటాల్లో తినాలి.

**ఓట్స్ ఆమ్లెట్**

**కావాల్సిన పదార్థాలు**

ఓట్స్- పావు కప్పు, పాలు- అరకప్పు, కోడిగుడ్లు-2, ఉప్పు- తగినంత, పసుపు- పావు టీస్పూన్, బ్లాక్ పెప్పర్- అర టీస్పూన్, పింక్ హిమాలయన్ సాల్ట్- కొద్దిగా, క్యాప్సికమ్ ముక్కలు- 2 టేబుల్ స్పూన్లు, టొమాటో- 1 (చిన్నది), ఉల్లిపాయ ముక్కలు- 2 టేబుల్ స్పూన్లు, క్యారెట్ ముక్కలు- 2 టేబుల్ స్పూన్లు, కొత్తిమీర- టీస్పూన్, మునగాకు- 2 టేబుల్ స్పూన్లు, నూనె- 2 టేబుల్ స్పూన్లు,

**తయారీ విధానం**

ప్యాన్‌లో ఓట్స్ వేసి లోఫ్లేలో వేయించాలి. వీటిలో ఫైబర్ కంటెంట్ ఎక్కువగా ఉంటుంది. ఇక రంగుమారిన తర్వాత ఓట్స్‌ను ఇంకో ప్లేట్‌లోకి తీసుకుని చల్లబర్చాలి. ఆ తర్వాత మిక్సీ పట్టి మెత్తటి పిండిలా చేసుకున్న తర్వాత పాలను కొద్ది కొద్దిగా పోస్తూ స్పూన్‌తో కలపాలి. ఐదు నిముషాల పాటు అలానే ఉంచాలి.

బౌల్‌లో రెండు కోడిగుడ్ల సొన తీసుకున్న తర్వాత తగినంత ఉప్పు, పసుపు బ్లాక్ పెప్పర్ వేశాక ఫోర్క్ సాయంతో గిలక్కొట్టినట్లు వేగంగా మిశ్రమాన్ని కలిపితే బుడగల్లా వస్తుంది. ఆ తర్వాత ఓట్స్ పిండి మిశ్రమంలో హిమాలయన్ సాల్ట్ వేసి కలిపాక క్యాప్సికమ్ ముక్కలు, టమోటా ముక్కలు, క్యారెట్ ముక్కలు, కొత్తిమీర, ఉల్లిపాయ ముక్కలు వేశాక మునగాకును తుంచి వేయాలి. ఈ మిశ్రమాన్నంతా బాగా కలపాలి. అవసరం అనుకుంటే మష్రూమ్ ముక్కలను కూడా వేసుకోవచ్చు. ఓట్స్ మిశ్రమంలోకి కోడిగుడ్ల సొన వేసి మిశ్రమాన్ని బాగా కలపాలి. చివరగా ప్యాన్‌మీద నూనె వేసిన తర్వాత ప్యాన్ అడుగంతా కదిలేట్లు తిప్పిన తర్వాత ఆమ్లెట్ వేసుకోవాలి. దోశలా రెండు వైపులా కాల్చుకోవాలి. ఈ ఆమ్లెట్‌లో ఫైబర్‌తో పాటు ప్రొటీన్లు ఉండటం వల్ల బరువు తగ్గేవాళ్లు ఇలాంటి ఫుడ్ చేసుకుని తినొచ్చు.

**కజ్జు సోయా**

**కావల్సిన పదార్థాలు**

సోయా ముక్కలు- 1 కప్పు, నూనె- మూడు టేబుల్ స్పూన్లు, బిర్యానీ ఆకులు-2, మీడియం సైజ్ ఉల్లిపాయలు-2 (సన్నగా తరగాలి), పచ్చిమిర్చి-2 (నిలువునా చీరి రెండుగా కట్ చేసుకోవాలి), కరివేపాకు- ఆరు ఆకులు, అల్లం,వెల్లుల్లి పేస్ట్- అర టీస్పూన్, ఉప్పు- తగినంత, పసుపు- చిటికెడు, కారం- టీస్పూన్, జీడిపప్పు-10, ధనియాల పొడి- అర టీస్పూన్, జీలకర్ర పొడి- అరటీస్పూన్, మసాలా పౌడర్- అరటీస్పూన్,

**తయారీ విధానం,,**ముందుగా గ్యాస్‌మీద చిన్న గిన్నెలో నీళ్లు పోసి బాగా వేడి చేసుకోవాలి. ఇందులో సోయా గ్రాన్యుల్స్ వేయాలి. గరిటెతో సోయా ముక్కలను వేడి నీళ్లలో ముంచుతూ కలపాలి. ఆ తర్వాత పది నిముషాలపాటు అలానే వదిలేయాలి. ఆ తర్వాత వడగట్టుకోవాలి. సోయా గ్రాన్యుల్స్‌లో నీళ్లు లేకుండా వత్తుకోవాలి. ఈ మిశ్రమాన్ని పక్కన ఉంచుకోవాలి. దీన్నే సోయా కీమా అంటారు.

ప్యాన్‌లో నూనె వేసి బిర్యానీ ఆకులు, ఉల్లిపాయ ముక్కలు వేసి గరిటెతో కలియబెట్టాలి. ఉల్లిపాయల రంగు మారిన తర్వాత పచ్చిమిర్చి ముక్కలు, కరివేపాకు వేసి రెండు నిముషాల పాటు కుక్ చేయాలి. అల్లం, వెల్లుల్లి పేస్ట్ వేశాక నిముషం పాటు గరిటెతో కలిపిన తర్వాత ఉప్పు, పసుపు, కారం వేసి గరిటెతో మూడు నిముషాల తర్వాత జీడిపప్పు వేసి కలపాలి. జీలకర్ర పొడి, ధనియాల పొడి, మసాలా పౌడర్ వేసి నిముషం పాటు కలిపిన తర్వాత నానబెట్టిన సోయా గ్రాన్సుల్స్ వేయాలి. మిశ్రమాన్ని కలిపిన తర్వాత కొత్తిమీర వేసుకుని దించేసుకోవాలి. నాలుగైదు జీడిపప్పులతో గార్నిష్ చేసుకుని చపాతీలోకి తినాలి. రుచిగా ఉంటుంది.

# సీజన్ వేడిగా... శరీరం చల్లగా...



**యోగా:** వేసవిలో జీవక్రియలు ఎక్కువగా ఉంటాయి. ఆక్సిడేటివ్ స్ట్రెస్ ఎక్కువ. ఆక్సిజన్ లెవల్స్ పడిపోతుంటాయి. ఇలాంటప్పుడు శరీరానికి ఇంకా అలసట కలిగించే ఆసనాలు కాకుండా కావల్సినంత ఆక్సిజన్ తీసుకుంటూ నిదానంగా చేసే ఆసనాలను సాధన చేయాలి. జీవక్రియ వేగాన్ని తగ్గించే చంద్ర నమస్కారాలు, శరీరం, మనసు బాగా విశ్రాంతి పొందడానికి సహకరించే శశాంకాసనం, మకరాసనం, మార్జాలాసనం, బాలాసనం, అర్ధ అధోముఖ శ్వాసాసనం, నిరాలంబాసన... వీటితో ఎక్కువ విశ్రాంతి పొందుతాం.

అలాగే ఆసనాలైన పాద హస్తాసనం, జాను శిరాసనం, ఉష్ట్రాసనం లాంటివి చేయడంతో పాటు ప్రతిరోజూ యోగనిద్ర కూడా చేయాలి. ఉష?క్రియ, సమశీతోష్ణక్రియ, శీతలీక్రియలుగా ప్రాణాయామాలు విభజింపబడ్డాయి. ఉష్ణక్రియ ప్రాణాయామాలు (శరీరంలో ఉష్ణాన్ని జనింపచేసేవి. ఇవి చలికాలానికి మంచివి). సమశీతోష్ణక్రియ ప్రాణాయామాలు సీజన్స్ మారే సమయంలో మంచివి. శరీరాన్ని చల్లబరచడానికి చంద్రభేది, అనులోమ విలోమ, శీతలీ, శీతకారి, ఉజ్జయి ప్రాణాయామాలు ఉపకరిస్తాయి. ఈ కోవకు చెందిన ప్రాణాయమాలు ఈ వారం తెలుసుకుందాం...

1. చంద్రబేధి ప్రాణాయామం

అర్ధ పద్మాసనం లేదా సుఖాసనంలో కూర్చోవాలి. వెన్నెముక, మెడ నిటారుగా ఉంచి ఎడమచెయ్యిని ధ్యానముద్ర (చూపుడు వేలు చివరభాగం బొటవేలు చివరభాగానికి తాకించి) లేదా చిన్ముద్ర (చూపుడు వేలు చివరభాగం బొటనవేలు మధ్యభాగానికి తాకించి)లో ఉంచి, కుడిచేతిని నాసికా ముద్ర లేదా నాసాగ్రముద్రలో లేదా మధ్యలో మూడు వేళ్లు మడిచి బొటన వేలు చిటికెన వేలితో నాసిక రంధ్రాలను మూస్తూ చేయాలి.చేసే విధానం: కుడి ముక్కు రంధ్రాన్ని మూసి ఎడమ ముక్కు ద్వారా శ్వాస తీసుకుంటూ, శ్వాస తీసుకున్న తరువాత ఎడమ ముక్కు రంధ్రాన్ని మూసి ఉంచి కుడి ముక్కు రంధ్రాన్ని తెరిచి కుడి ముక్కు ద్వారా శ్వాసను బయటకు వదలాలి. మళ్లీ ఎడమ ముక్కు ద్వారా శ్వాస తీసుకుని కుడి ముక్కు ద్వారా శ్వాసను బయటకు పంపించాలి. ఈ విధంగా 5 లేదా 10 సార్లు రిపీట్ చేయాలి.

గమనిక: రైట్ హ్యాండర్స్ కుడి చేత్తో, లెఫ్ట్ హ్యాండర్స్ ఎడమచేత్తో చేయవచ్చు. కుడిచేత్తో చేసేటట్లయితే కుడిముక్కు రంధ్రాన్ని మూయడానికి తెరవడానికి బొటనవేలును ఉపయోగిస్తారు. ఎడమచేతి వాటం ఉన్నవాళ్ళు చిటికెన వేలుతో కుడి ముక్కు రంధ్రాన్ని తెరవడం, మూయడం చేస్తారు.

ఉపయోగాలు: ఎడమ ముక్కు నుండి శ్వాస తీసుకుంటాం కనుక మెదడులోని కుడి గోళార్ధానికి ఆక్సిజన్ ఎక్కువగా పంపబడి మనసుకు ప్రశాంతత చేకూరుతుంది. స్ట్రెస్, టెన్షన్స్, హై బీపి, ఎమోషనల్ ఇన్‌బ్యాలెన్స్ వంటి సమస్యలకు చాలా మంచిది. క్రియేటివ్ థింకింగ్, ప్యారలెల్ ప్రాసెసింగ్‌కి ఉపయోగించే కుడి మెదడు పనితీరు మెరుగవడానికి ఉపయోగపడుతుంది.

2. విభాగ ప్రాణాయామం..ఊపిరితిత్తులు మూడు భాగాలుగా (అప్పర్, మిడిల్, లోయర్), ఎడమ ఊపిరితిత్తులలో రెండు భాగాలుగా (అప్పర్, లోయర్) విభజింపబడి ఉంటాయి. ఊపిరితిత్తులలో అన్ని భాగాలకు ఆక్సిజన్‌ను అందించడానికి చేసే ప్రాణాయామాలే విభాగ ప్రాణాయామాలు. పక్కన చూపించిన విధంగా ఆసనంలో కూర్చుని మోచేతుల పొజిషన్‌ను పైకి పక్కలకు కిందకు చూపిస్తూ, ప్రతి పొజిషన్‌లో 5 లేదా 10 సార్లు రిపీట్ చేస్తూ చేయాలి. విభాగ ప్రాణాయామాలు చేసే పలు విధానాలలో పైన చెప్పబడినవి ఒక విధానం. తీసుకునే ఆహారంలో ముఖ్యంగా గమనించదగినది - క్షారతత్వం గల పదార్థాలను ఆమ్లతత్వం గల పదార్థాలను 60:40 నిషాత్తిలో తీసుకోవడం ముఖ్యం.

క్షారతత్వం కలవి: పచ్చికూరలు, సగం ఉడికిన కూరగాయలు, పండ్లు, డ్రై ఫ్రూట్స్ మొదలైనవి.ఆమ్లతత్వం కలవి: వెన్న తీయని పాలు, వెన్న, వైట్ బ్రెడ్, మాంసం, గుడ్లు, చీజ్ శరీరం డీ-హైడ్రేట్ కాకుండా తగినన్ని నీళ్లు, జ్యూసులు తాగడం ఎంతైనా అవసరం. ప్రతి కిలోగ్రాము శరీర బరువుకు 60 ఎం.ఎల్ నీళ్లు లేదా ద్రవపదార్థాలు తీసుకోవాలి. అధిక అమ్లతత్వం గల ఆహారం తీసుకోవడం వల్ల శరీరంలోని వివిధ వ్యవస్థలలో పిహెచ్ ఇన్‌బ్యాలెన్స్‌కి దారి తీస్తుంది. పిహెచ్ బాలెన్స్ కాకపోతే అది దీరికాలంలో యూరిక్ యాసిడ్‌గా మారి కిడ్నీ స్టోన్స్, క్యాన్సర్, కాలేయం, గుండె సమస్యలకు దారి తీస్తుంది.




## ధన త్రయోదశి రోజున ఏ సమయంలో బంగారం కొనాలి

**న్యూఢిల్లీ-నవభూమి:** బంగారం, వెండి లక్ష్మీదేవికి బాగా ప్రీతికరమైనవి కావడంతో వీటిని కొనుగోలు చేస్తారు. అందుకే ప్రతి ఏడాది ధన త్రయోదశి రోజున పసిడి కొనుగోళ్లు ఎక్కువగా నమోదవుతుంటాయి. మరి ఈ ఏడాది సమయంలో బంగారం కొనాలి..హిందువులకు ముఖ్యమైన పర్వదినాల్లో ధన త్రయోదశి కూడా ఒకటి. పవిత్రమైన ఈ రోజున బంగారాన్ని కొనుగోలు చేస్తే ఏడాదంతా శుభం జరుగుతుందని, ఆరోగ్యం, సిరిసంపదలు నిండుతాయని హిందువులు విశ్వసిస్తుంటారు. ప్రత్యేకమైన ఈ రోజున ధన్వంతరీ, లక్ష్మీ దేవి, వినాయకుడు, కుబేర దేవతలను పూజిస్తుంటారు. బంగారం, వెండి, రాగి వంటి విలువైన లోహాలు కొనుగోలు చేసి దేవుళ్లను పూజిస్తారు. ముఖ్యంగా బంగారం, వెండి లక్ష్మీదేవికి బాగా ప్రీతికరమైనవి కావడంతో వీటిని కొనుగోలు చేస్తారు. అందుకే ప్రతి ఏడాది ధన త్రయోదశి రోజున పసిడి కొనుగోళ్లు ఎక్కువగా నమోదవుతుంటాయి.మంచి ముహూర్తం ఎప్పుడుంటే..కాగా ఈ ఏడాది ధన త్రయోదశి పండగ అక్టోబర్ 29న జరగనుంది. అయితే దీపావళి, ధన త్రయోదశి పూజకు ప్రత్యేక సమయం లేదా ముహూర్తం ఉన్నట్టే బంగారం లేదా వెండి కొనుగోలుకు కూడా అనుకూలమైన సమయం ఉంది. అక్టోబర్ 29న ఉదయం 10:31 గంటలకు ధన త్రయోదశి శుభ ముహూర్తం ప్రారంభమై.. అక్టోబర్ 30 మధ్యాహ్నం 1:15 గంటల వరకు ఉంటుందని నిపుణులు చెబుతున్నారు. ఈ సమయంలో బంగారం కొనుగోలు చేయవచ్చని చెబుతున్నారు. అయితే ఇంకా సరైన సమయం కావాలనుకుంటే అక్టోబర్ 29 అర్ధరాత్రి 12:01 గంటలకు ప్రారంభమై అదే రాత్రి 2:45 గంటల మధ్య కొనుగోలు చేయవచ్చని పేర్కొన్నారు.

## స్విగ్గీ మార్కెట్ ఎంట్రీకి రంగం సిద్ధం.. ఐపీఓ వివరాలు తెలుసుకోండి..




**న్యూఢిల్లీ-నవభూమి:** ప్రముఖ ఫుడ్ డెలివరీ యాప్ స్విగ్గీ ఇనీషియల్ పబ్లిక్ ఆఫరింగ్ కు సిద్ధమవుతోంది. ఇప్పటికే జొమాటో స్టాక్ పరుగులు పెడుతున్న నేపథ్యంలో స్విగ్గీ కూడా మార్కెట్ ఎంట్రీకి రెడీ అవుతోంది. ఇప్పటికే స్విగ్గీ ఐపీఓకు సెబీ నుంచి గ్రీన్ సిగ్నల్ లభించింది. దీంతో స్విగ్గీ ఐపీఓకోసం కోసం చాలా మంది మదుపర్లు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. వారందరికీ గుడ్ న్యూస్ చెబుతూ మరికొద్ది రోజుల్లో స్విగ్గీ ఐపీఓ ప్రారంభం కాబోతోందనే వార్తలు మొదలయ్యాయి.
స్విగ్గీ సబ్‌స్క్రిప్షన్ నవంబర్ 6వ తేదీ నుంచి ప్రారంభం కాబోతోందని తెలుస్తోంది. అంతకు ఒక రోజు ముందే అంటే నవంబర్ 5న యాంకర్ ఇన్వెస్టర్ల కోసం ఐపీఓ ప్రారంభం కాబోతోంది. మిగతా వారి కోసం నవంబర్ 6వ తేదీన మొదలై 8వ తేదీన ముగియబోతోంది. ఈ ఐపీఓ ద్వారా దాదాపు రూ.10 వేల కోట్లు సమీకరించాలని స్విగ్గీ లక్ష్యంగా పెట్టుకుంది. తాజా షేర్ల జారీ ద్వారా రూ.3750 కోట్లు, యాంకర్ ఇన్వెస్టర్ల నుంచి రూ.750 కోట్లు సమీకరించనున్నారు. ఇక, ఇక మిగిలిన మొత్తాన్ని ఆఫర్ ఫర్ సేల్ ద్వారా విక్రయించే 18.2 కోట్ల షేర్ల నుంచి సమీకరించనున్నారు.స్విగ్గీ ఐపీఓ ధరల శ్రేణి వివరాలు ఇంకా వెల్లడి కాలేదు. బెంగళూరుకు చెందిన ఈ స్టార్టప్ కంపెనీని 2014లో స్థాపించారు. 2022లో స్విగ్గీ విలువను 10.7 బిలియన్ డాలర్ల కంపెనీగా లెక్క కట్టారు. తాజా ఐపీఓ ద్వారా 15 బిలియన్ డాలర్ల కంపెనీగా అవతరించాలని స్విగ్గీ భావిస్తోంది. కాగా, ఇదే రంగానికి చెందిన జొమాటో 2021లో చాలా బలంగా మార్కెట్ ఎంట్రీ ఇచ్చింది. ఆ తర్వాత షేర్ ధర పతనమైనప్పటికీ ఆ తర్వాత భారీగా కోలుకుంది.ల

## అదానీ గూటికి ఐటీడీ సిమెంటేషన్




**న్యూఢిల్లీ-నవభూమి:** భారత్ లో రెండో అతిపెద్ద ధనవంతుడైన గౌతమ్ అదానీకి చెందిన అదానీ గ్రూప్ కొనుగోళ్ల జైత్రయాత్ర కొనసాగుతోంది. ఈ మధ్యనే ఓరియంట్ సిమెంట్‌ను టేకోవర్ చేస్తు న్నట్లు ప్రకటించిన గ్రూప్.. తాజాగా మరో కంపెనీని చేజిక్కించుకుంది. ఇంజనీరింగ్ అండ్ కన్‌స్ట్రక్షన్ కంపెనీ ఐటీడీ సిమెంటేషన్ ఇండియా ప్రమోటర్ కు చెందిన 46.64 శాతం వాటాను రూ.3,204 కోట్ల కు కొనుగోలు చేయన్నునట్లు దుబాయ్ కేంద్రంగా కార్యకలాపాలు సాగిస్తున్న అదానీ గ్రూప్ కంపెనీ రెన్యూ ఎక్సిమ్ డీఎంసీసీ శనివారం వెల్లడించింది. కంపెనీ ప్రమోటరైన ఇటాలియన్- థాయ్ డెవలప్‌మెంట్ పబ్లిక్ కంపెనీ లిమిటెడ్ (ఐటీడీ) నుంచి ఒక్కో షేరు రూ.400 చొప్పున కొనుగోలు చేసేందుకు విధిగా కట్టుబడి ఉండే ఒప్పందాన్ని కుదుర్చుకున్నట్లు స్టాక్ ఎక్స్ఛేంజీలకు సమాచారం అందించింది. అలాగే, బహిరంగ మార్కెట్లో ఐటీడీ సిమెంటేషన్ పబ్లిక్ వాటాదారుల నుంచి మరో 26 శాతం వాటా కొనుగోలు చేసేందుకు సెబీ నిబంధనల ప్రకారం ఓపెన్ ఆఫర్ సైతం ప్రకటించింది.ఓపెన్ ఆఫర్‌లో భాగంగా ఒక్కో షేరుకు రూ.571.68 చొప్పున చెల్లించనుంది. 26 శాతం వాటా కొనుగోలుకు మొత్తం రూ.2,553 కోట్లు వెచ్చించనుంది. అంటే, మొత్తం 72.64 శాతం వాటాను రూ.5,757 కోట్లకు దక్కించుకోనుంది. విమానాశ్రయాలు, రహదారులు, మెట్రో ప్రాజెక్టు విభాగాల్లో విస్తరిస్తున్న నేపథ్యంలో సివిల్ ఇంజనీరింగ్ సామర్థ్యాలను పెంచుకునేందుకు అదానీ గ్రూప్‌నకు ఐటీడీ సిమెంటేషన్ కొనుగోలు దోహదపడనుంది.
బీఎస్ఈలో ఐటీడీ సిమెంటేషన్ షేరు ధర శుక్రవారం రూ.532.80 వద్ద ముగిసింది. కంపెనీ మార్కెట్ క్యాపిటలైజేషన్ రూ.9,152 కోట్లుగా ఉంది. గడిచిన ఏడాది కాలంలో కంపెనీ షేరు 180 శాతానికి పైగా పెరిగింది. గత ఆర్థిక సంవత్సరం (2023-24)లో ఐటీడీ సిమెంటేషన్ రూ.7,542 కోట్ల ఆదాయంపై రూ.274 కోట్ల లాభాన్ని ఆర్జించింది.

## జియో దివాళి ధమాకా




**హైదరాబాద్- నవభూమి:** టెలికం దిగ్గజం జియో..దివాళి ధమాకా ఆఫర్లను అందుబాటులోకి తీసుకొచ్చింది. ఇటీవల మార్కెట్లోకి విడుదల చేసిన చౌకైన 4జీ ఫీచర్ ఫోన్‌ను రూ.699కి తగ్గిస్తున్నట్లు ప్రకటించింది. 4జీ నెట్‌వర్క్ పరిధిలోకి మరింత మంది యూజర్లను తీసుకురావాలనే ఉద్దేశంతో ఇటీవల విడుదల చేసిన ఫీచర్ ఫోన్లను దీపావళి పండుగను దృష్టిలో పెట్టుకొని భారీగా తగ్గించినట్లు పేర్కొంది. స్వల్ప కాలం మాత్రమే ఈ ఆఫర్ అందుబాటులో ఉండనున్నదని పేర్కొంది. ఈ ఫోన్‌తోపాటు నెలవారి ప్లాన్‌ను ఉచితంగా అందిస్తున్నది. ఈ ఆఫర్ కింద అన్‌లిమిటెడ్ వాయిస్ కాల్స్‌తోపాటు 14జీబీ డాటా, 455 లైవ్ టీవీ చానెళ్లను తిలకించవచ్చును.

### బీఎస్ఈ టాప్-10 తొమ్మిది సంస్థల ఎం-క్యాప్ రూ.2.09 లక్షల కోట్లు హరీ..

# హిందూస్థాన్ యూనీ లివర్‌కు భారీ నష్టం..!




**న్యూఢిల్లీ-నవభూమి:** గతవారం దేశీయ స్టాక్ మార్కెట్లలో ట్రేడింగ్ ముగిసిన తర్వాత బీఎస్ఈలో టాప్-10లో తొమ్మిది సంస్థలు రూ.2,09,952.26 కోట్ల మార్కెట్ క్యాపిటలైజేషన్ కోల్పోయాయి. ఈక్విటీ మార్కెట్లు బేర్' చూపులు చూడటంతో హిందూస్థాన్ యూనీ లివర్ (హెచ్‌యూఎల్), రిలయన్స్ ఇండస్ట్రీస్ భారీగా నష్టపోయాయి. గతవారం బీఎస్ఈ-30 ఇండెక్స్ సెన్సెక్స్ 1,822.46 (2.24 శాతం) పాయింట్లు నష్టంతో ముగిసింది. టాప్-10 సంస్థల్లో హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంకు మాత్రమే లబ్ధి పొందింది. హిందూస్థాన్ యూనీ లివర్ (హెచ్‌యూఎల్) మార్కెట్ క్యాపిటలైజేషన్ రూ.44,195.81 కోట్లు కోల్పోయి రూ.5,93,870.94 కోట్లకు చేరుకున్నది. రిలయన్స్ ఇండస్ట్రీస్ ఎం-క్యాప్ రూ.41,994.54 కోట్ల నష్టంతో రూ.17,96,726.60 కోట్ల వద్ద స్థిర పడింది. స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఎస్బీఐ) ఎం-క్యాప్ రూ.35,117.72 కోట్ల పతనంతో రూ.6,96,655.84 కోట్లకు చేరింది.
భారతీ ఎయిర్ టెల్ మార్కెట్ క్యాపిటలైజేషన్ రూ.24,108.72 కోట్ల నష్టంతో 9,47,598.89 కోట్ల వద్ద ముగిసింది. టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్ (టీసీఎస్) ఎం-క్యాప్ రూ.23,137.67 కోట్లు కోల్పోయి రూ.14,68,183.73 కోట్ల వద్ద నిలిచింది. భారతీయ జీవిత బీమా సంస్థ (ఎల్ఐసీ) ఎం-క్యాప్ రూ.19,797.24 కోట్ల నష్టంతో రూ.5,71,621.67 కోట్ల వద్ద స్థిర పడింది. ఇన్ఫోసిస్ మార్కెట్ క్యాపిటలైజేషన్ రూ.10,629.49 కోట్లు కోల్పోయి రూ.7,69,496.61 కోట్ల వద్ద నిలిచింది. ఐటీసీ ఎం-క్యాప్ రూ.5,690.96 కోట్ల నష్టంతో రూ.6,02,991.33 కోట్లకు చేరుకున్నది. ఐసీఐసీఐ బ్యాంకు ఎం-క్యాప్ రూ.5,280.11 కోట్ల నష్టంతో రూ.8,84,911.27 కోట్ల వద్ద ముగిసింది. హెచ్‌డీఎఫ్సీ బ్యాంకు మార్కెట్ క్యాపిటలైజేషన్ రూ.46,891. కోట్లు పెరిగి రూ.13,29,739.43 కోట్ల వద్ద స్థిర పడింది. గతవారం ట్రేడింగ్ ముగిసిన తర్వాత బీఎస్ఈ-30 ఇండెక్స్ లో విలువైన టాప్-10 సంస్థల్లో రిలయన్స్ మొదటి స్థానంలో నిలిచింది. తర్వాత టీసీఎస్, హెచ్‌డీఎఫ్సీ బ్యాంక్, భారతీ ఎయిర్ టెల్, ఐసీఐసీఐ బ్యాంకు, ఇన్ఫోసిస్, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, ఐటీసీ, హిందూస్థాన్ యూనీ లివర్, ఎల్ఐసీ నిలిచాయి.

## హైదరాబాద్: దీపావళి సందర్భంగా బంగారం కొనాలనుకునేవారికి ధరలు షాక్



**హైదరాబాద్:** దీపావళి సందర్భంగా బంగారం కొనాలనుకునేవారికి ధరలు షాక్ ఇస్తున్నాయి. బంగారం రేట్లు రోజురోజుకూ పెరుగుతూ కొనుగోలు దారులను ఆందోళనలకు గురి చేస్తున్నాయి. కొన్ని రోజులుగా రేట్లు పైకి ఎగబాకుతూ పసిడి కొనాలా, వద్దా? అనే ఆలోచనలో పడేస్తున్నాయి. దీపావళి ముందు వచ్చే దంతేరాస్‌ను దేశ ప్రజలు ఘనంగా జరుపుకుంటారు. అయితే ఆ రోజు బంగారం కొనుగోలు చేయడం సంప్రదాయంగా భావిస్తారు. దంతేరాస్ రోజున పసిడి కొంటే సకల శుభాలు కలుగుతాయని భావిస్తారు. అయితే ఈసారి మాత్రం పేద, మధ్య తరగతి ప్రజలకు ధరలు షాక్ ఇస్తున్నాయి.

**తెలుగు రాష్ట్రాల్లో బంగారం ధరలు..**

హైదరాబాద్ మార్కెట్‌లో బంగారం ధరలు పెరుగుతూనే ఉన్నాయి. నిన్న (అక్టోబర్ 26న) పసిడి రేట్లు భారీగా పెరిగాయి. 22 క్యారెట్ల గోల్డ్ ధర తులానికి రూ.650 పెరిగి రూ.73,600లకు చేరింది. నేడూ (అక్టోబర్ 27న) అదే రేటు కొనసాగుతోంది. అలాగే 24 క్యారెట్ల 10 గ్రాముల ధర నిన్న రూ.710 పెరిగి రూ.80,290కి చేరగా.. నేడూ ఇదే రేటు వద్ద కొనసాగుతోంది. మరోవైపు విజయవాడ, విశాఖపట్నం నగరాల్లోనూ 22 క్యారెట్ల పసిడి ధర రూ.73,600 కాగా.. 24 క్యారెట్ల ధర రూ.80,290లుగా ఉంది. అలాగే హైదరాబాద్, విజయవాడ, విశాఖపట్నంలో కిలో వెండి ధర రూ.1,07,00లకు చేరింది. దీపావళి నాటికి బంగారం ధరలు రూ.80వేలకు చేరుతాయని మొదట ట్రేడ్ పండితులు అంచనా వేశారు. అయితే వారి అంచనాలను తలకిందులు చేస్తూ ముందుగానే పసిడి ధర రూ.80వేలు దాటింది. దేశ రాజధాని ఢిల్లీలో 22 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.73,750 కాగా.. 24 క్యారెట్ల ధర రూ. 80,440కు చేరింది.

**30 శాతం మేర తగ్గిన కొనుగోళ్లు..**

మరోవైపు ధరలు బాగా పెరగడంతో బిజినెస్ బాగా తగ్గిపోయిందని వ్యాపారాలు వాపోతున్నారు. గతంతో పోలిస్తే 30శాతం మేర కొనుగోళ్లు తగ్గాయని చెబుతున్నారు. పసిడి ధర రూ.80వేల మార్క్ దాటడంతో కొనేందుకు ప్రజలు ఆసక్తి కనబరచడం లేదని అంటున్నారు. వివాహాలు వంటి కార్యక్రమాలు ఉంటే తప్ప షాపులకు రావడం లేదని చెబుతున్నారు. కొనే వారు కూడా పరిస్థితుల బట్టి కొనాల్సిన దాని కంటే తక్కువగానే కొంటున్నారని వాపోతున్నారు. ఇలాగే ధరలు పెరుగుతూ పోతే రానున్న రోజుల్లో వ్యాపారం మరింత దిగజారుతుందని ఆందోళనకు గురవుతున్నారు.

## కార్లపై పండుగ డిస్కౌంట్.. 3 లక్షల వరకు రాయితీ ఇస్తున్న సంస్థలు



**న్యూఢిల్లీ-నవభూమి:** పండుగ సీజన్‌పై గంపెడు ఆశలు పెట్టుకున్న ఆటోమొబైల్ సంస్థలకు నిరాశే ఎదురైంది. దసరా నుంచి దీపావళి పండుగ సీజన్‌లో ఈసారి అమ్మకాలు భారీ స్థాయిలో ఉంటాయని ఆశించిన సంస్థలకు కొనుగోలుదారులు పెద్ద షాకిచ్చారు. దీంతో తమ వద్దవున్న స్టాక్స్‌ను వదిలించుకోవడానికి ఆటోమొబైల్ సంస్థలు ఏకంగా భారీ స్థాయిలో రాయితీలు ప్రకటించాయి. ప్రతియేటా పండుగ సీజన్‌లో అమ్మకాలు రెండంకెల వృద్ధిని నమోదు చేసుకున్న సంస్థలు.. ఈసారి మాత్రం సింగిల్ డిజిట్‌కు పరిమితం కావడంతో కస్టమర్లను ఆకట్టుకోవడానికి రూ.3 లక్షల వరకు డిస్కౌంట్‌ను ప్రకటించాయి. వీటిలో దేశీయ ఆటోమొబైల్ దిగ్గజాలతోపాటు పలు విదేశీ సంస్థలు కూడా ఉన్నాయి. వీటి వివరాలు..

**టాటా నెక్సాన్**

దేశంలో అత్యంత ప్రజాదరణ పొందిన నెక్సాన్‌పై కూడా టాటా మోటర్స్ లక్ష రూపాయల వరకు రాయితీని ఇస్తున్నది. పెట్రోల్, డీజిల్, సీఎన్‌జీ, ఈవీ రకాల్లో లభించనున్న ఈ మాడల్‌పై రూ.16 వేల నుంచి రూ.లక్ష రూపాయల వరకు తగ్గింపు ధరతో విక్రయిస్తున్నది. దీంతోపాటు మై23 మాడల్‌పై అదనంగా రూ.15 వేల డిస్కౌంట్ ఇస్తున్నది.

**నిస్సాన్ మ్యాగ్నెట్**

నిస్సాన్ మ్యాగ్నెట్‌పై రూ.1.25 లక్షల వరకు తగ్గింపు ధరతో విక్రయిస్తున్నది. అమ్ముడిపోని ఇన్వెంటరీలను క్లీయర్ చేసుకోవడంలో భాగంగా ఈ ఎస్‌యూవీపై భారీగా రాయితీని కల్పిస్తున్నది సంస్థ. ప్రస్తుతం ఈ కారు రూ.6 లక్షల నుంచి రూ.10.66 లక్షల లోపు లభించనున్నది.

**మారుతి గ్రాండ్ విటారా**

కార్ల తయారీ దిగ్గజం మారుతి సుజుకీ మధ్యస్థాయి ఎస్‌యూవీ హైబ్రిడ్ మాడల్ గ్రాండ్ విటారాను రూ.1.28 లక్షల వరకు తగ్గింపు ధరతో విక్రయిస్తున్నది.

**కియా సెల్టోస్**

కొరియాకు చెందిన ఆటోమొబైల్ సంస్థ కియా..తన ఎస్‌యూవీ మాడల్ సెల్టోస్‌పై రూ.1.3 లక్షల వరకు రాయితీని ఇస్తున్నది. దీంట్లో నగదు రాయితీతోపాటు ఎక్స్ఛేంజ్ బోనస్, విడిభాగాలపై ప్యాకేజీ కల్పిస్తున్నది. ఈ కారు రూ.10.90 -20.34 లక్షల ధరల శ్రేణిలో లభిస్తున్నది.

సిట్రాయిన్ సీ3 ఎయిర్‌క్రాస్

సిట్రాయిన్ సీ3 ఎయిర్‌క్రాస్‌పై రూ.1.5 లక్షల వరకు ఆర్థిక ప్రయోజనాలు కల్పిస్తున్నది సదరు కంపెనీ. మాన్యువల్, ఆటోమేషన్ ట్రాన్స్‌మిషన్‌లో ఈ వాహనం లభిస్తున్నది.

**టాటా సఫారి**

టాటా మోటర్ తన మాడల్ సఫారిపై రూ.50 వేల నుంచి రూ.1.4 లక్షల వరకు డిస్కౌంట్‌ను కల్పిస్తున్నది. ఈ ఎస్‌యూవీ మాడల్ రూ.15.49-27.34 లక్షల ధరల శ్రేణిలో లభిస్తున్నది.

**ఎంజీ హెక్టార్**

హెక్టార్ మాడల్‌తో దేశీయ మార్కెట్లోకి అడుగుపెట్టిన ఎంజీ మోటర్..కస్టమర్లను ఆకట్టుకోవడానికి భారీ స్థాయిలో రాయితీ ఇస్తున్నది. అన్ని రకాల మాడళ్లపై రూ.2 లక్షల వరకు తగ్గింపు ధరతో విక్రయిస్తున్నది. దీంతోపాటు గ్లోస్టర్ ఎస్‌యూవీపై రూ.6 లక్షల ధరను తగ్గించింది. దీంతో ధర రూ.38.80 లక్షల నుంచి రూ.33.16 లక్షలకు దిగొచ్చింది.

**మారుతి జిమ్నీ**

కొనుగోలుదారులను ఆకట్టుకోవడానికి జిమ్నీ మాడల్‌పై రూ.2.5 లక్షల వరకు డిస్కౌంట్‌ను ప్రకటించింది మారుతి సుజుకీ. ప్రస్తుతం ఈ కారు రూ.12.74 లక్షల నుంచి రూ.14.79 లక్షల మధ్యలో లభిస్తున్నది.

మహీంద్రా ఎక్స్‌యూవీ 400

మహీంద్రా తన తొలి ఎలక్ట్రిక్ ఎస్‌యూవీ ఎక్స్‌యూవీ 400ని రూ.3 లక్షల వరకు ఆర్థిక ప్రయోజనాలు కల్పిస్తున్నది. 7.2 కిలోవాట్ల చార్జర్ కలిగిన మాడల్‌పై అత్యధికంగా రాయితీని ఇస్తున్నది.

## పోస్టాఫీస్‌లో డబ్బు పొదుపు చేస్తున్నారా..?




**న్యూఢిల్లీ-నవభూమి:** డబ్బు పొదుపు చేసుకునేందుకు మనకు అనేక మార్గాలు అందుబాటులో ఉన్నాయి. చాలా మంది వివిధ రకాల మార్గాల్లో డబ్బును పొదుపు చేస్తుంటారు. ఇక కొందరు పోస్టాఫీస్‌లోని పథకాలను కూడా ఉపయోగించుకుంటారు. దేశంలోని పౌరుల కోసం డబ్బును పొదుపు చేసుకునేందుకు పోస్టాఫీస్‌లలో అనేక పథకాలు అందుబాటులో ఉన్నాయి. బ్యాంకుల కన్నా కాస్త వడ్డీ రేటు పోస్టాఫీస్‌లలోనే ఎక్కువ లభిస్తుందని చెప్పవచ్చు. అయితే పోస్టాఫీస్‌లో చాలా మంది ఎఫ్‌డీ అంటే.. ఫిక్స్‌డ్ డిపాజిట్ రూపంలో నగదును పొదుపు చేస్తారు. దీంతోపాటు నేషనల్ సేవింగ్స్ సర్టిఫికెట్ అనే మరో స్కీమ్ కూడా పోస్టాఫీస్‌లో అందుబాటులో ఉంది. ఇక ఈ రెండింటి మధ్య తేడాలు ఏమిటో, దేంట్లో ఎక్కువ వడ్డీ వస్తుందో, దేని ద్వారా మనకు ఎక్కువ లాభం ఉంటుందో ఇప్పుడు తెలుసుకుందాం.

**వడ్డీ రేట్లు ఇలా..**

పోస్టాఫీస్‌లో మనం ఎఫ్‌డీని నిర్ణీత కాలం పాటు ఉంచాల్సి ఉంటుంది. దీన్నే టర్మ్ డిపాజిట్ అని కూడా అంటారు. పోస్టాఫీస్‌లో మనం డబ్బును 1, 2, 3 లేదా 5 ఏళ్ల పాటు ఎఫ్‌డీలో ఉంచవచ్చు. అలాగే %చీూజ% లో కూడా మనం 5 ఏళ్ల వరకు డబ్బును ఉంచి పొదుపు చేసుకోవచ్చు. ఇక పోస్టాఫీస్‌లో ప్రస్తుతం ఎఫ్‌డీకి గాను 7.5 శాతం వడ్డీని అందిస్తుండగా, %చీూజ% లో 7.7 శాతం వడ్డీని ఏడాదికి చెల్లిస్తున్నారు. అయితే వడ్డీ ఎక్కువగా ఉన్నప్పటికీ మనకు రిటర్న్ తక్కువగా, ఎఫ్‌డీలో ఎక్కువగా రిటర్న్ వస్తాయి. అవును, మీరు విన్నది నిజమే. ఇది ఎలాగో ఇప్పుడు చూద్దాం.

**పోస్టాఫీస్‌లో ఎఫ్‌డీ అయితే..**

పోస్టాఫీస్‌లో మనం ఎఫ్‌డీ చేస్తే ఏడాదిలో 4 సార్లు వడ్డీ చెల్లిస్తారు. అదే అయితే ఏడాదికి ఒకసారే వడ్డీ చెల్లిస్తారు. కనుకనే ఎఫ్‌డీ వడ్డీ రేటు తక్కువ అయినప్పటికీ పోస్టాఫీస్‌లో ఎఫ్‌డీ చేస్తేనే మనకు %చీూజ% కన్నా ఎక్కువ రిటర్న్ వస్తాయి. ఇక ఒక లెక్క ద్వారా కూడా దీన్ని చూద్దాం. ఉదాహరణకు మీరు రూ.1 లక్షను 5 ఏళ్ల పాటు పోస్టాఫీస్‌లో ఎఫ్‌డీ చేస్తే అప్పుడు ఏడాదికి 4 సార్ల చొప్పున మొత్తం 20 సార్లు వడ్డీ చెల్లిస్తారు. దీంతో మీరు పెట్టిన రూ.1 లక్ష 5 ఏళ్ల తరువాత రూ.1,44,995 అవుతుంది.
ఇకో అయితే ఏడాదికి ఒకసారే వడ్డీ చెల్లిస్తారు. కనుక 5 ఏళ్లలో మీరు పెట్టిన రూ.1 లక్షలకు కేవలం 5 సార్లు మాత్రమే వడ్డీ చెల్లిస్తారు. దీంతో మీరు %చీూజ% లో పెట్టిన రూ.1 లక్ష 5 సంవత్సరాల తరువాత రూ.1,44,903 అవుతుంది. అయితే ఎఫ్‌డీ, %చీూజ% రిటర్న్‌కు మధ్య పెద్ద తేడా లేనప్పటికీ ఎక్కువ మొత్తంలో డబ్బును పొదుపు చేస్తే మాత్రం కచ్చితంగా తేడా వస్తుంది. అందువల్ల పోస్టాఫీస్‌లో మీరు డబ్బును దాచుకునే పని అయతే కి బదులుగా ఎఫ్‌డీ మేలని ఆర్థిక నిపుణులు చెబుతున్నారు. ఇక పోస్టాఫీస్‌లో ఇవే కాకుండా మరెన్నో పథకాలు కూడా మనకు అందుబాటులో ఉన్నాయి. కానీ వడ్డీ ఎక్కువ వస్తుందని మాత్రం పథకంలో చేరకండి. అందులో వడ్డీని ఎలా చెల్లిస్తారు, ఎన్ని సార్లు చెల్లిస్తారు.. అన్న విషయాలను పూర్తిగా పరిశీలించాకే ఏ పథకంలో అయినా చేరండి. దీంతో ఎక్కువ మొత్తంలో లాభం పొందవచ్చు.

## అగార్ వుడ్.. ఆమ్దానీ ఫుల్..సాగుకు ఆసక్తి చూపుతున్న రైతులు

**హైదరాబాద్-నవభూమి:** సువాసనకు.. చక్కని ఆరోగ్యానికి.. గృహోపకరణ వస్తువులకు.. ఇలా ఎన్నో రకాలుగా ఉపయోగపడే 'అగార్ వుడ్' సాగుకు రైతులు ఆసక్తి చూపుతున్నారు. సాగుకు అనుకూలమైన వాతావరణం, అధిక ఆదాయం ఇచ్చేది కావడంతో తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లో అన్నదాతలు ఈ పంట సాగును మొదలుపెడుతున్నారు. అటవీ, తోట పంటల సాగులో 'అగార్ వుడ్' రైతులకు సిరులు పండిస్తున్నది. ఇప్పటి వరకు తైవాన్, లావోస్, థాయ్‌లాండ్, మలేషియా, ఇండోనేషియా, సింగపూర్ వంటి దేశాల్లోనే ఈ చెట్లను సాగు చేస్తుండగా..తాజాగా తెలుగు రాష్ట్రాల్లోని రైతులు సైతం ఈ చెట్లను పెంచడానికి ముందుకొస్తున్నారు.నాలుగేండ్లకే ఆదాయం..సువాసనలు వెదజల్లే కలప వృక్షాలైన ఎర్రచందనం, శ్రీగంధం మాదిరే అగార్‌వుడ్. అయితే, ఆ చెట్లు ఆదాయం తెచ్చిపెట్టాలంటే దాదాపు 25 నుంచి 30ఏండ్లపాటు ఎదురుచూడాలి. అదే అగార్‌వుడ్‌ని సాగుచేస్తే నాలుగేండ్లకే ఆదాయం కళ్లజూడొచ్చని నిపుణులు పేర్కొంటున్నారు. ఒకసారి సాగుచేస్తే 40ఏండ్లపాటు పలు రకాలుగా ఈ చెట్టు ఆదాయం తెచ్చిపెడుతుంది. మిగితా చెట్లతో పోలిస్తే అగార్‌వుడ్ చెట్లకు చీడపీడల ప్రభావం ఉండదు. ఈ చెట్టు ఫంగస్‌ను ఆహారంగా మలుచుకొని బలంగా పెరుగుతుంది. నాటిన నాలుగేండ్లకు చెట్టు కాస్త లావు అయ్యాక కాండానికి రంధ్రాలు పెట్టి ఫంగస్‌ను ఎక్కిస్తారు. దీంతో కాండం లోపల రెజిన్ లాంటి పదార్థం విడుదలై కొన్ని రకాల రసాయనాలను విడుదల చేయడంతో అగార్‌వుడ్ సుగంధ భరితమవుతుంది. అనంతరం ఆ బెరడు తొలగించి సేకరించి చెకముకలను కిలోల చొప్పున విక్రయిస్తారు.



# ఐసీఐసీఐ బ్యాంక్ లాభం రూ.11,746 కోట్లు

**న్యూఢిల్లీ-నవభూమి:** సెప్టెంబరుతో ముగిసిన రెండో త్రైమాసికానికి (క్యూ2) ఐసీఐసీఐ బ్యాంక్ స్టాండ్ఎలోన్ నికర లాభం వార్షిక ప్రాతిపదికన 14.5 శాతం వృద్ధితో రూ.11,746 కోట్లకు చేరుకుంది. గత ఆర్థిక సంవత్సరం (2023-24)లో ఇదే కాలానికి బ్యాంక్ లాభం రూ.10,261 కోట్లుగా నమోదైంది. సమీక్షా కాలానికి బ్యాంక్ మొత్తం ఆదాయం రూ.40,697 కోట్ల నుంచి రూ.47,714 కోట్లకు ఎగబాకగా.. వడ్డీ ఆదాయం రూ.34,920 కోట్ల స్థాయి నుంచి రూ.40,537 కోట్లకు పెరిగింది. నికర వడ్డీ ఆదాయం (ఎన్ఐఐ) 9.5 శాతం వృద్ధితో రూ.20,048 కోట్లుగా నమోదు కాగా.. నికర వడ్డీ మార్జిన్ (ఎన్ఐఎం) 4.53 శాతం నుంచి 4.27 శాతానికి తగ్గింది. మరిన్ని విషయాలు..

%సెప్టెంబరు చివరి నాటికి బ్యాంక్ మొండి బకాయిలు లేదా స్థూల నిరర్థక ఆస్తులు (గ్రాస్ ఎన్పీఏ) 1.97 శాతానికి తగ్గాయి. క్రితం సంవత్సరంలో ఇదే కాలానికి 2.48 శాతంగా నమోదయ్యాయి. కాగా, నికర ఎన్పీఏలు 0.43 శాతం నుంచి 0.42 శాతానికి తగ్గాయి.గత నెల చివరి నాటికి బ్యాంక్ డిపాజిట్లు వార్షిక ప్రాతిపదికన 15.6 శాతం వృద్ధి చెంది రూ.14,28,095 కోట్లకు చేరుకున్నాయి.గడిచిన మూడు నెలలకు ఐసీఐసీఐ బ్యాంక్ ఏకీకృత నికర లాభం వార్షిక ప్రాతిపదికన 18.8 శాతం వృద్ధితో రూ.12,948 కోట్లకు, ఏకీకృత ఆస్తుల విలువ 18.4 శాతం పెరుగుదలతో రూ.25,16,512 కోట్లకు చేరుకున్నాయి.



## 92 వేల కార్లు రీకాల్ చేసిన హోండా ఇండియా.. కారణమిదే..!



**న్యూఢిల్లీ- నవభూమి:** ప్రముఖ కార్ల తయారీ సంస్థ హోండా ఇండియా వివిధ మోడల్ కార్లు 90,468 యూనిట్లు రీకాల్ చేస్తున్నట్లు ప్రకటించింది. మరో 2,204 కార్లలో స్పేర్ పార్టులు మార్చాల్సి ఉందని పేర్కొంది. ఇందులో హోండా సిటీ, హోండా అమేజ్, హోండా బ్రియో, హోండా బీఆర్-వీ, హోండా డబ్ల్యూఆర్-వీ, హోండా జాజ్, హోండా అకార్డ్ ఉన్నాయి. 2017 సెప్టెంబర్ నుంచి 2018 జూన్ మధ్య తయారైన కార్లను రీకాల్ చేస్తున్నట్లు తెలిపింది. ఈ కార్లలో ఏర్పాటు చేసిన పెట్రోల్ పంపుల్లో డిఫెక్టివ్ ఇంపెల్లర్స్ ఉన్నాయని పేర్కొంది. దీనివల్ల ఇంజిన్ అర్ధంతరంగా ఆగిపోవడం లేదా ఇంజిన్ స్టార్ట్ కాకపోవడం గానీ జరుగుతుందని తెలిపింది. డిఫెక్టెడ్ కార్లలో ఫ్యుయల్ పంప్ ఉచితంగా రీప్లేస్ చేస్తామని వెల్లడించింది. నవంబర్ ఐదో తేదీ నుంచి దశల వారీగా రీప్లేస్ చేస్తామని వివరించింది.

-మోడల్ కారు -తృత్తి సమయం - ప్రభావితమైన యూనిట్లు
అమేజ్ - 2017 సెప్టెంబర్ 19 నుంచి 2018 జూన్ 30 %- 18,851
-బ్రియో -2017 ఆగస్టు 8 నుంచి 2018 జూన్ 27 %- 3,317
-బీఆర్-వీ - 2017 సెప్టెంబర్ 26 నుంచి 2018 జూన్ 14 %- 4,386
-సిటీ -2017 సెప్టెంబర్ 4 నుంచి 2018 నుంచి జూన్ 29 %- 32,872
%జాజ్ -2017 సెప్టెంబర్ 4 నుంచి 2018 జూన్ 29 %- 16,744
-డబ్ల్యూఆర్-వీ-2017 సెప్టెంబర్ 5 నుంచి 2018 జూన్ 30 -- 14,298
-అకార్డ్, అమేజ్, బ్రియో, బీఆర్-వీ, సిటీ, సివిక్, జాజ్, డబ్ల్యూఆర్-వీ -విడి భాగాల మార్పు -2,204

## మ్యూచువల్ ఫండ్స్‌లో 4 కొత్త పథకాలు



**న్యూఢిల్లీ- నవభూమి:** ఇటీవలి కాలంలో మ్యూచువల్ ఫండ్స్‌లోకి పెట్టుబడులు భారీగా వస్తున్నాయి. అందుకు ప్రధాన కారణం గత కొన్నేళ్లుగా చాలా రకాల ఫండ్స్ హైరిటర్న్స్ అందిస్తుండడమే. దీంతో అసెట్ మేనేజ్మెంట్ సంస్థలు సైతం ఎప్పటికప్పుడు కొత్త కొత్త ఫండ్స్ తీసుకొస్తున్నాయి. భవిష్యత్తులో మంచి లాభాలను అందించే రంగాల్లో పెట్టుబడులు పెట్టేలా ప్రత్యేక పోర్ట్ ఫోలియోలను రూపొందిస్తున్నాయి. దీంతో మదుపరులు న్యూ ఫండ్ ఆఫర్ల కోసం చూస్తున్నారు. ఈ వారం సైతం మరో 4 కొత్త ఫండ్స్ లాంచ్ అవుతున్నాయి. కొత్త ఫండ్ల కోసం చూస్తున్న వారికి ఇది మంచి అవకాశంగా చెప్పవచ్చు. ఈ ఫండ్స్ అన్నీ ఇండెక్స్ ఫండ్స్. వీటిని మోతీలాల్ ఓస్వాల్ మ్యూచువల్ ఫండ్ తీసుకొస్తోంది. వాటి గురించి తెలుసుకుందాం.న్యూ ఫండ్ ఆఫర్ ద్వారా వస్తున్న నాలుగు కొత్త స్కీమ్స్ సబ్‌స్క్రిప్షన్ అక్టోబర్ 29, 2024న ప్రారంభం కానుంది. వారం రోజులకుపైగా అవకాశం ఉంటుంది. నవంబర్ 6, 2024 వరకు సబ్‌స్క్రిప్షన్ కొనసాగుతోంది. ఆ తర్వాత మళ్లీ క్రయ విక్రయాల కోసం ఈ ఫండ్స్ అన్నీ నవంబర్ 19వ తేదీన రిటైల్ ఇన్వెస్టర్లకు అందుబాటులోకి వస్తాయి. ఈ ఫండ్స్‌లో కనీస పెట్టుబడి రూ.500గా నిర్ణయించారు. లంప్‌సమ్ లేదా సిస్టమాటిక్ ఇన్వెస్ట్‌మెంట్ ప్లాన్ (%ూఖూ%) ద్వారా ఇన్వెస్ట్ చేయవచ్చు. ఈ పథకాలను స్వప్నిల్ మయెంకర్, రాకేశ్ శెట్టిలు నిర్వహిస్తారు.ఈ జాబితాలో మోతిలాల్ ఓస్వాల్ నిఫ్టీ మిడ్ క్యాప్ ఐటీ అండ్ టెలికాం ఇండెక్స్ ఫండ్, మోతీలాల్ ఓస్వాల్ నిఫ్టీ మిడ్‌స్మాల్ ఫైనాన్షియల్ సర్వీసెస్ ఇండెక్స్ ఫండ్, మోతీలాల్ ఓస్వాల్ నిఫ్టీ మిడ్ స్మాల్ హెల్త్ కేర్ ఇండెక్స్ ఫండ్, మోతీలాల్ ఓస్వాల్ నిఫ్టీ మిడ్ స్మాల్ ఇండియా కన్జంప్షన్ ఇండెక్స్ ఫండ్స్ ఉన్నాయి. ఇవన్నీ ఓపెన్ ఎండెడ్ ఫండ్స్. తమ ఇన్వెస్టర్లకు మిడ్ స్మాల్ క్యాప్ స్టాక్స్ ద్వారా హైరిటర్న్స్ అందించాలనే ఉద్దేశంతో ఈ నాలుగు ఫండ్స్ లాంచ్ చేస్తున్నట్లు మోతీలాల్ ఓస్వాల్ వర్గాలు తెలిపాయి. ఐటీ, టెక్, టెలికాం, హెల్త్‌కేర్, ఫైనాన్షియల్ వంటి కీలక రంగాల్లో పెట్టుబడులు పెట్టడం ద్వారా మంచి లాభాలు అందుకోవడమే ఈ ఫండ్స్ ముఖ్య ఉద్దేశంగా తెలిపింది. అయితే, మ్యూచువల్ ఫండ్స్‌లోనూ హైరిస్క్ అంటుందని మదుపరులు గమనించాలి. మనం ఎంచుకునే ఫండ్స్ గురించి పూర్తిగా తెలుసుకున్నాకే డబ్బులు ఇన్వెస్ట్ చేయాలి. లేదంటే నష్టపోయే ప్రమాదం ఉంటుంది.

## ట్రంప్ గెలుస్తాడేమోనని భయంగా ఉంది : మిషెల్ ఒబామా

**అమెరికా- నవభూమి:** అమెరికాలో అధ్యక్ష ఎన్నికలు సమీపిస్తున్నాయి. మరో 10 రోజుల్లో అక్కడ అధ్యక్ష ఎన్నికలు జరగనున్నాయి. దాంతో అభ్యర్థులు పోటాపోటీగా ప్రచారాల్లో పాల్గొంటున్నారు. మాజీ అధ్యక్షుడు బరాక్ ఒబామా డెమోక్రాట్ అభ్యర్థి కమలా హారిస్‌కు మద్దతుగా ప్రచారం చేస్తున్నారు. ఈ నేపథ్యంలో ఆయన సతీమణి మిషెల్ ఒబామా కీలక వ్యాఖ్యలు చేశారు. ఎన్నికల్లో రిపబ్లికన్ పార్టీ అధ్యక్ష అభ్యర్థి డొనాల్డ్ ట్రంప్ అధికారంలోకి వస్తారేమోనని తనకు భయంగా ఉందని అన్నారు.'కమలా హారిస్ ఎన్నికల్లో విజయం సాధిస్తే దేశానికి ఓ అసాధారణ అధ్యక్షురాలు అవుతారు. కానీ హారిస్ కంటే ట్రంప్‌నకే అధికంగా విజయావకాశాలు ఉన్నట్లు తాజా సర్వేలు వెల్లడించాయి. ఇది హారిస్ మద్దతుదారుల్లో ఆందోళన, భయం పెంచుతున్నాయి. ఇప్పటికే ట్రంప్ పాలనలో నెలకొన్న అస్థిరతను, ఆయన మానసిక పరిస్థితి, దుందుడుకు ఆలోచనలను మనం చూశాం. అయినా ఆయనకు ప్రజలు మద్దతివ్వడం నాలో ఆగ్రహాన్ని కలిగిస్తోంది. అదే నిజమవుతుందేమో అని భయమవుతోంది' అని మిషెల్ అన్నారు.

# యువతిపై సామూహిక అఘాయిత్యం.. కాబోయే భర్త ఎదుటే దారుణం



**భువనేశ్వర్: నవభూమి:** బీజేపీ పాలిత ఒడిశాలోని ఫతేగఢ్‌లో గత ఆదివారం దారుణం జరిగింది. ఒక యువతిపై ఆమెకు కాబోయే భర్త ముందే కొందరు లైంగిక దాడి చేశారు. పోలీసుల కథనం ప్రకారం, ఈ నెల 20న సాయంత్రం బాధితులిద్దరూ రామాలయం నుంచి తిరిగి ఇంటికి వెళ్తున్న సమయంలో ముగ్గురు యువకులు వారిని అడ్డుకున్నారు. వారిద్దరినీ సమీపంలోని అడవిలోకి తీసుకెళ్లి, యువకుడిని కత్తితో బెదిరించి, అతడి సమక్షంలోనే ఆ యువతి (21)పై లైంగిక దాడి చేశారు. ఈ దారుణాన్ని మొబైల్ ఫోన్‌లో చిత్రీకరించి, సామాజిక మాధ్యమాల్లో అప్‌లోడ్ చేశారు. బాధితులు శుక్రవారం పోలీసులకు ఫిర్యాదు చేశారు. పోలీసులు ముగ్గురు అనుమానితులను అదుపులోకి తీసుకుని ప్రశ్నిస్తున్నారు.

ఇంకా చదవల్సిన వార్తలు

**సామాజిక మాధ్యమాలకు కేంద్రం ఆదేశం**

**న్యూఢిల్లీ:** విమానయాన రంగాన్ని నకిలీ బాంబు బెదిరింపులు కుదిపేస్తున్న నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం శుక్రవారం సామాజిక మాధ్యమాలను హెచ్చరించింది. ఐటీ చట్టం ప్రకారం నేరం జరగకుండా నిరోధించేందుకు చేపట్టాల్సిన సమంజసమైన చర్యలను చేపట్టాలని ఆదేశించింది. ఈ చర్యలను చేపట్టకపోతే, ఈ చట్టం ప్రకారం మధ్యవర్తిత్వ వేదికలుగా పొందుతున్న రక్షణ వర్తించదని స్పష్టం చేసింది. నకిలీ బాంబు బెదిరింపుల కారణంగా విమాన ప్రయాణికులు, భద్రతా సంస్థలు ప్రభావితమవుతున్నాయని తెలిపింది. ఫార్వార్డింగ్, రీ షేరింగ్, రీ పోస్టింగ్, రీ ట్వీటింగ్ ఆప్షన్ల వల్ల నకిలీ బాంబు బెదిరింపుల వ్యాప్తిని నియంత్రించే పరిస్థితి లేదని తెలిపింది. ఐటీ చట్టం, 2000బీ ఐటీ రూల్స్, 2021 ప్రకారం ప్రజా శాంతిభద్రతలపై ప్రభావం చూపి ంచే తప్పుడు సమాచారాన్ని తొలగించాలని ఎలక్ట్రానిక్స్, ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ శాఖ ఆదేశించింది. శనివారం గుజరాత్‌లోని రాజ్‌కోట్‌లో పది హోటళ్లకు బాంబు బెదిరింపులు వచ్చాయి.

# ఎవరీ నందిని పిరమిల్?



**న్యూఢిల్లీ- నవభూమి:** ఇటీవల కాలంలో దేశీయ ఫార్మాలో తరచూ వినిపిస్తున్న మహిళా పారిశ్రామికవేత్త నందిని పిరమిల్. ఒక్క ఫార్మా రంగంలోనే కాదు ఫైనాన్షియల్ సర్వీసెస్.. రియల్ ఎస్టేట్ రంగాల్లో దూసుకెళుతున్న పిరమిల్ వ్యాపార సామ్రాజ్యానికి నందిని అత్యంత కీలకంగా అభివర్ణిస్తారు. ఇంతకూ ఆమె ఎవరు? ఆమె బ్యాక్ గ్రౌండ్ ఏంటి? ఆమెకు ముకేశ్ అంబానీ కుటుంబానికి ఉన్న బంధం ఏమిటి? ఆమె నెట్ వర్త్ ఎంత? లాంటి అంశాలపై ఆరా తీస్తే ఆసక్తికర సమాచారం బయటకు వస్తుంది. ఇంతకూ నందిని పిరమిల్ ఎవరో కాదు.. దేశీయ కుబేరుడు ముకేశ్ అంబానీ కుమార్తె ఇషా అంబానీ వివాహమాడిన ఆనంద్ పిరమిల్ ఉన్నారు కదా. ఆయన కుమార్తె నందిని పిరమిల్. అంటే.. ఇషా అంబానీకి ఆడపడుచుగా చెప్పాలి. సీనియర్లకు షాక్.. తదుపరి వేటే.. మరోలా చెప్పాలంటే ముకేశ్ అంబానీ వియ్యంకుడైన అజయ్ పిరమిల్ కుమార్తె. పిరమిల్ గ్రూప్ డైరెక్టర్ల బోర్డులో సభ్యురాలు. నందిని తల్లిదండ్రులు అజయ్.. డాక్టర్ స్వామి పిరమిల్ కు సోదరుడు ఆనంద్ (ఈషా అంబానీ భర్త)తో కలిసి పిరమిల్ కంపెనీలో కీలక బాధ్యతల్ని నిర్వర్తిస్తోంది. ప్రస్తుతం పిరమిల్ ఎంట ప్రైజెస్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ గా.. పిరమిల్ ఫార్మా ఛైర్ పర్సన్ గా వ్యవహరిస్తున్నారు. అంతే కాదు.. పిరమిల్ గ్రూప్ లో హ్యూమన్ రిసోర్సెస్ అండ్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీకి అధిపతిగా ఉన్నారు. ఓవర్ ది కౌంటర్ వ్యాపార విభాగాన్ని పర్యవేక్షించటంలో ఆమెది ప్రధాన పాత్ర. ఆమె కెరీర్ లో 2010 అతి ముఖ్యమైనదిగా చెబుతారు. ఆ ఏడాది పిరమిల్ గ్రూపునకు చెందిన దేశీయ ఫార్ములేషన్ వ్యాపారాన్ని అబాట్ లాబొరేటరీస్ కు అమ్మేయటంలో ఆమె కీలక పాత్ర పోషించారు. సుమారు రూ.31.63 వేల కోట్ల డీల్ ను పూర్తి చేయటంలో ఆమె తన సత్తా చాటారు. మరో ఆసక్తికరమైన అంశం ఏమంటే.. దేశీయ ఔషధ రంగంలో ఇదే అతి పెద్ద డీల్ గా వ్యవహరిస్తారు. నందిని ఎడ్యుకేషన్ విషయానికి వస్తే.. ఆమె కాలిఫోర్నియాలోని స్టాన్ ఫోర్డ్ వర్సిటీలో గ్రాడ్యుయేషన్ స్కూల్ ఆఫ్ బిజినెస్ నుంచి ఎంబీఏ పట్టా పొందారు. ఇంగ్లండ్ లోని ఆక్స్ ఫర్డ్ వర్సిటీ నుంచి పాలిటిక్స్.. ఫిలాసఫీ.. ఆర్థిక శాస్త్రంలో బ్యాచిలర్స్ డిగ్రీ పొందారు. చదువు పూర్తి చేసిన తర్వాత అంటే 2006లో ఫ్యామిలీ బిజినెస్ లోకి ఎంట్రీ ఇచ్చారు. ఇక.. ఆమె వ్యక్తిగత విషయాలకు వస్తే.. 2009లో ఆమె పీటర్ డీ యంగ్ ను ప్రేమించి పెళ్లాడారు. అతను పిరమిల్ గ్లోబల్ ఫార్మా సీఈవోగా.. ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ గా వ్యవహరిస్తున్నారు. ఇతను కూడా స్టాన్ ఫోర్డ్ వర్సిటీలోనే చదువుకున్నాడు. ఆ తర్వాత మెకిన్సే కంపెనీలో చేరాడు. ఇంతకూ నందిని నెట్ వర్త్ ఎంతన్న విసయానికి వస్తే.. సరైన సమాచారం అందుబాటులో లేదు. కానీ.. ఆమె తండ్రి అజయ్ పిరమల్ నికర విలువ రూ.23,307 కోట్లుగా చెబుతారు. అంటే.. ఆమె నికర ఆస్తి దగ్గర దగ్గర రూ.10వేల కోట్లకు పైనే ఉండొచ్చన్నఅభిప్రాయం వ్యక్తమవుతోంది.

## లక్ష పెడితే రూ.1.5 కోట్ల లాభం అదరగొట్టిన సోలార్ కంపెనీ స్టాక్



**న్యూఢిల్లీ- నవభూమి:** దేశీయ స్టాక్ మార్కెట్లలో ప్రస్తుతం కొన్ని సెక్టార్లకు చెందిన స్టాక్స్ అదరగొడుతున్నాయి. అందులో ఒకటి పునరుత్పాదక ఇంధన రంగం. ఈ రంగానికి భవిష్యత్తు అద్భుతంగా ఉంటుందనే అంచనాల నేపథ్యంలో ఆ కంపెనీల స్టాక్స్ కొనుగోలు చేసేందుకు మదుపరులు మొగ్గు చూపుతున్నారు. ఈ క్రమంలో ఆ రంగానికి చెందిన ప్రముఖ కంపెనీ అయిన రేఫెక్స్ రెన్యూవబుల్స్ అండ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ లిమిటెడ్ స్టాక్ గురించి ఇప్పుడు మనం తెలుసుకుందాం. ఈ స్టాక్ గత ఐదేళ్ల కాలంలో ఏకంగా 15000 శాతం పెరిగింది. లక్ష రూపాయలు పెట్టిన వారికి రూ.1.5 కోట్ల లాభాలు అందించి మల్టీ మిలియనీర్లను చేసింది. ఇప్పుడు ఈ స్టాక్ మళ్లీ ఫోకస్‌లోకి వచ్చింది.రేఫెక్స్ రెన్యూవబుల్స్ అండ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ లిమిటెడ్ కంపెనీ ఇటీవలే విన్ విజన్ ఎంటర్‌ప్రైజెస్ ప్రైవేట్ లిమిటెడ్‌తో కలిసి రేఫెక్స్ గ్రీన్ ఎనర్జీ లిమిటెడ్ సంస్థలను స్థాపించింది. దేశీయ పవన విద్యుత్తు రంగాన్ని మరింత ముందుకు తీసుకెళ్లేందుకు ఈ భాగస్వామ్యం పాటుపడుతుందని పేర్కొంది. విండ్ ఎనర్జీ కోసం విండ్ టర్బైన్ల తయారీ, సరఫరా, అసెంబ్లింగ్, ఆపరేటింగ్ వంటి సేవలు అందించనుంది ఈ కొత్త కంపెనీ. ఈ కొత్త కంపెనీ ఏర్పాటుతో ఆర్ఆర్ఐఎల్ మార్కెట్ విలువను, వాటాను పెంచనుందని అంచనా వేస్తోంది. ఈ కొత్త కంపెనీ ద్వారా ఆర్ఆర్ఐఎల్ రెవెన్యూ పెరుగుతుందని అంచనా. ఆర్జీఆఎల్‌లో రెండు సంస్థలు కలిపి రూ.139 కోట్లు పెట్టుబడులు పెట్టాయి. ఇందులో ఆర్ఆర్ఐఎల్‌కు 75.5 శాతం వాటా ఉండగా.. విన్ విజన్ సంస్థకు 24.5 శాతం వాటా ఉంది.ఇటీవలే రేఫెక్స్ గ్రీన్ పవర్ లిమిటెడ్ కంపెనీకి 100 మెగావాట్ల సోలార్ పవర్ ప్రాజెక్ట్ కాంట్రాక్ట్ లభించినట్లు కంపెనీ తెలిపింది. నేషనల్ థర్మల్ పవర్ కంపెనీ లిమిటెడ్ నుంచి ఈ ప్రాజెక్ట్ దక్కించుకున్నట్లు తెలిపింది. ప్రాజెక్ట్ డిజైన్, నిర్మాణం, ఆపరేషన్ పూర్తి బాధ్యత తమదేనని తెలిపింది. ఈ ప్రాజెక్ట్ అంచనా విలువ రూ.480 కోట్లుగా పేర్కొంది. ఈ ఒప్పందం కుదిరినట్లు వివరాలు బహిర్గతమైన క్రమంలో ఈ స్టాక్ ఫోకస్‌లోకి వచ్చింది. స్టాక్ మార్కెట్ చివరి ట్రేడింగ్ సెషన్‌లో ఈ స్టాక్ 2.94 శాతం లాభంతో రూ.925 వద్ద ముగిసింది. అయితే ఒక దశలో దాదాపు 4 శాతం వరకు పెరిగి లైఫ్ టైమ్ హై స్థాయి రూ.943.45ను తాకడం గమనార్హం. ఈ స్టాక్ 52 వారాల కనిష్ఠ ధర రూ.355గా ఉంది.

ఈ కంపెనీ మార్కెట్ విలువ ప్రస్తుతం రూ.415.32 కోట్లుగా ఉంది. ఈ స్టాక్ గత వారం రోజుల్లో దాదాపు 10 శాతం పెరిగింది. గడిచిన ఆరు నెలల్లో చూస్తే 68 శాతం మేర లాభాలు ఇచ్చింది. ఈ ఏడాది 2024లో ఇప్పటి వరకు 10 నెలల్లో చూసుకుంటే ఈ స్టాక్ 128 శాతం లాభాలు అందించింది. ఏడాది కాలంలో చూస్తే 143 శాతం పెరిగింది. ఇక గత ఐదేళ్లలో చూసుకుంటే మాత్రం ఏకంగా 15,039 శాతం మేర పెరిగింది. లక్ష రూపాయలు పెట్టిన వారికి రూ.1.5 కోట్లకుపైగా

## దీపావళి వేళ టపాసుల కాల్చటంపై
# హైదరాబాదీయులకు ఆంక్షలు



**న్యూఢిల్లీ- నవభూమి:** దీపావళి వేళ హైదరాబాదీయుల పండుగ ఉత్సాహంపై నీళ్లు జల్లారు. ఉత్సాహంతో టపాసుల్ని పెద్ద ఎత్తున కాల్చాలనుకున్న వారికి పరిమితులు విధిస్తూ తాజాగా పోలీసులు డిసైడ్ చేశారు. ఎక్కువ శబ్దంతో వచ్చే టపాసుల్ని కాల్చకూడదని.. దీనికి సంబంధించిన మార్గదర్శకాల్ని హైదరాబాద్ నగర పోలీసులు పేర్కొన్నారు. దీపావళి రోజున బహిరంగ ప్రదేశాల్లో టపాసులు కాల్చటం.. రోడ్ల మీద అధిక ధ్వనులు వచ్చేక్రాకరస్ ను పేల్చకూడదని చెప్పారు. . హైదరాబాద్ మహా నగర వాసులు పండుగ రోజు రాత్రి 8 గంటలకు క్రాకర్స్ కాల్చటం మొదలు పెట్టి పది గంటల్లోపు ముగించేందుకు అనుమతిచ్చారు. అనుమతి తర్వాత టపాసులు కాల్చటంపై నిషేధం ఉంటుందన్నారు. అంతేకాదు.. సుప్రీంకోర్టు ఇచ్చిన డెసిబెల్స్ నిబంధనను అతిక్రమించకూడదని స్పష్టం చేశారు. శబ్ద కాలుష్య కంప్లైంట్ల కోసం డయల్ 100కు ఫోన్ చేయొచ్చని చెప్పారు. దీపావళి వేళ క్రాకర్స్ కాల్చటంపై ఉన్న పరిమితులకు లోబడి ప్రజలు వ్యవహరించాలన్నారు. లేని పక్షంలో చర్యలు తీసుకుంటామన్నారు. పోలీసు ఆదేశాల్ని పాటించకుండా వ్యవహరించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని.. టపాసులు అమ్మే షాపు యజమానులు ఎవరైనా సరే.. లైసెన్సు లేకుండా అమ్మొద్దని స్పష్టం చేశారు. సో.. దీపావళి వేళ.. క్రాకర్స్ కాల్చలనుకునే ఎవరైనా సరే.. పోలీసుల పరిమితులకు లోబడి ఉండాలన్న విషయాన్ని మర్చిపోకూడదు.

## పండగ ఆఫర్స్‌లో వడ్డీ తక్కువని..
# 'హోమ్ లోన్' తీసుకుంటున్నారా?



**న్యూఢిల్లీ- నవభూమి:** ప్రస్తుతం దేశంలో పండగ సీజన్ కొనసాగుతోంది. దీంతో తమ సేల్స్ పెంచుకునేందుకు కంపెనీలు ఆఫర్స్ ఇస్తుంటాయి. అదే క్రమంలో హోమ్ లోన్లపై బ్యాంకులు సైతం ప్రత్యేక ఆఫర్స్ ఇస్తున్నాయి. తక్కువ వడ్డీ, ప్రాసెసింగ్ ఫీ మాఫీ అంటూ పెద్ద ఎత్తున ప్రచారం చేస్తుంటాయి. దీంతో చాలా మంది మరో ఆలోచన లేకుండా లోన్ తీసుకునేందుకు సిద్ధమైపోతుంటారు. ఆ తర్వాత ఇబ్బందుల్లో పడుతుంటారు. హోమ్ లోన్ తీసుకునే ముందు కొన్ని విషయాలను కచ్చితంగా తెలుసుకోవాలి.

భారత దేశంలో పండగల సీజన్‌లో వార్షిక బోనస్‌లు, ఉత్సాహభరితమైన స్ఫూర్తితో ప్రజలు ఖర్చుకు వెనకాడరు. పండగ ఆఫర్ల విషయంలో వేగంగా నిర్ణయాలు తీసుకుంటుంటారు. ఆఫర్ ద్వారా తమకు ఎంతో ప్రయోజనం చేకూరుతుందని భావిస్తుంటారు. ఇలాంటి పరిస్థితులను తమకు అనుకూలంగా మార్చుకుంటున్నాయి చాలా బ్యాంకులు, ఫైనాన్షియల్ సంస్థలు. ఇంటి కొనుగోలుదారులను ఆకర్షించేందుకు హోమ్ లోన్లపై ప్రత్యేక ఆఫర్లు ప్రకటిస్తున్నాయి. తక్కువ వడ్డీ, ప్రాసెసింగ్ ఫీ మాఫీ, అనువైన రీపేమెంట్ ఆప్షన్ వంటివి ఇందులో ఉంటున్నాయి. ఈ ప్రత్యేక ఆఫర్‌లో లోన్ తీసుకోవడం ద్వారా పెద్ద మొత్తంలో ఆదా చేసుకోగలరని పెద్ద ఎత్తున ప్రచారం చేస్తున్నాయి. దీంతో చాలా మంది మరో ఆలోచన లేకుండా లోన్ తీసుకునేందుకు సిద్ధమైపోతుంటారు. కానీ, ఇలాంటి ఆఫర్ల విషయంలో జాగ్రత్తగా ఉండాలని నిపుణులు హెచ్చరిస్తున్నారు. పండగ సీజన్‌లో ఆఫర్స్ ఉన్నాయని కదా అని నిర్ణయం తీసుకుంటే అది దీర్ఘకాలంగా ఆర్థిక భారాన్ని మోపుతుంది.

ఇలాంటి ఆకర్షణీయమైన ఫీచర్లు ఉన్నప్పటికీ అటువంటి ఆఫర్లను విమర్శనాత్మక ఆలోచనతో సంప్రదించాల్సిన అవసరం ఉందని నిపుణులు సూచిస్తున్నారు. పండగ ప్రమోషన్ల ఉత్సాహం వ్యక్తులు తమ వాస్తవ అవసరాలు లేదా ఆర్థిక సామర్థ్యాల కంటే ఆకర్షణీయమైన నిబంధనల ఆధారంగా తొందరపడి రుణాలు తీసుకునేలా చేస్తుందని అంటున్నారు. దీంతో తెలియకుండానే అప్పుల ఊబిలో కూరుకుపోతుంటారని హెచ్చరిస్తున్నారు. అలాగే తక్కువ ప్రాసెసింగ్ ఫీజులు, తగ్గిన వడ్డీ రేట్లు వంటి ప్రయోజనాలు ముఖ్యమైనవే. అయితే, పండగల సీజన్‌లో అందించే కానుకలు, ప్రచారం వస్తువుల వంటి ద్రవ్యేతర ప్రోత్సాహకాలు తరచుగా గ్రాండ్ స్కీమ్‌లో తక్కువ విలువను కలిగి ఉంటాయి. ఈ అదనపు బెనిఫిట్స్ రుణం తీసుకోవడం వల్ల వచ్చే ముఖ్యమైన ఆర్థిక చిక్కులను కనిపించకుండా చేస్తాయి. దీంతో దీర్ఘకాలంలో ఇబ్బందులు పడాల్సి వస్తుంది.

పండగల సీజన్‌లో ప్రకటించే ఆఫర్ల మాత్రమే చూసి నిర్ణయం తీసుకోవద్దు. కనిపించని నిబంధనలు, షరతుల గురించి క్షుణ్ణంగా తెలుసుకోవాలి. దీంతో అనుకోకుండా ఎదురయ్యే ఛార్జీలు, పెనాల్టీల గురించి ముందే తెలుస్తుంది. అది మీ సేవింగ్స్‌ను ప్రభావితం చేయకుండా జాగ్రత్తపడవచ్చు. గృహ రుణం అంటేనే ఒక దీర్ఘకాలిక బాధ్యత. టెన్యూర్ పూర్తయ్యే వరకు తాము ఎంత చెల్లిస్తున్నాం అనేది ముందే ఒక అంచనా వేయగలగడం చాలా ముఖ్యం. నెలవారీ వాయిదాలు ఈఎంఐలు తమ ఆర్థిక సామర్థ్యానికి అనుగుణంగా ఉండేలా చూసుకోవాలి. తలకు మించిన భారంగా మారితే అప్పుల ఊబిలో కూరుకుపోతారు. అలాగే మంచి పేరున్న బ్యాంకుల్లోనే రుణాలు తీసుకోవడం మంచిదని చెబుతున్నారు నిపుణులు.

నవభూమి
www.navabhoomi.in
www.epaper.navabhoomi.in
8 | హైదరాబాద్ సోమవారం 28 । అక్టోబర్ । 2024

నవచిత్ర



## వెంకటేశ్, అనిల్ రావిపూడి టైటిల్, ఫస్ట్ లుక్ ఆన్ ది వే.. వీడియోతో క్రేజీ వార్త



వెంకటేశ్, అనిల్ రావిపూడి కాంబోలో వచ్చిన ఎఫ్2, ఎఫ్3 చిత్రాలు ఘన విజయాన్ని అందుకున్నాయని తెలిసిందే. మళ్లీ సేమ్ కాంబో బాక్సాఫీస్ వద్ద వసూళ్ల వర్షం కురిపించేందుకు రెడీ అవుతోంది. అనిల్ రావిపూడి డైరెక్షన్‌లో వెంకీ నటిస్తోన్న తాజా చిత్రం వెంకీ అనిల్3. ఈ సినిమాకు సంబంధించిన ఆసక్తికర వార్తను షేర్ చేసుకుంది దిల్ రాజు టీం.సినిమా డబ్బింగ్ పనులు షురూ అయినట్టు మేకర్స్ ఎక్స్ ద్వారా ప్రకటించారు. 90 శాతం షూటింగ్ పూర్తయింది. మీ అందరికీ బిగ్ స్క్రీన్స్‌పై వినోదాన్ని అందించేందుకు పోస్ట్ ప్రొడక్షన్ కార్యక్రమాలు జెట్ స్పీడ్‌లో కొనసాగుతున్నాయి..అంటూ వెంకీ, ఐశ్వర్యా రాజేశ్ అండ్ చిన్నారుల టీం సెలబ్రేషన్ మూడ్‌లో ఉన్న ఓ సన్నివేశం వీడియోను షేర్ చేశారు మేకర్స్. ఇది ఓ పాటకు సంబంధించినదని వీడియో ద్వారా అర్థమవుతోంది. అంతేకాదు టైటిల్, ఫస్ట్ లుక్ త్వరలోనే లాంచ్ చేయబోతున్నట్టు ప్రకటించారు.భారీ బడ్జెట్‌తో కామెడీ అండ్ యాక్షన్ ఎంటర్‌టైనర్‌గా వస్తోన్న ఈ చిత్రంలో మీనాక్షి చౌదరి, ఐశ్వర్య రాజేశ్ ఫీ మేల్ లీడ్ రోల్స్‌లో నటిస్తున్నారు. ఈ చిత్రంలో పాపులర్ మరాఠీ యాక్టర్, యానిమల్ ఫేం ఉపేంద్ర లిమాయే , ప్రముఖ తమిళ నటుడు వీటీవీ గణేశ్ కీలక పాత్రల్లో నటిస్తున్నారు. ఈ చిత్రాన్ని 2025 సంక్రాంతి కానుకగా విడుదల చేస్తున్నట్టు చిత్రయూనిట్ ఇప్పటికే ప్రకటించింది.

## దీపావళికి రామ్ చరణ్ 'గేమ్ ఛేంజర్' టీజర్.?



మెగా అభిమానులు ఎప్పుడెప్పుడా అని ఎదురుచూస్తున్న సమయం రాబోతున్నట్లు తెలుస్తుంది. 'గేమ్ ఛేంజర్ టీజర్ ఎప్పుడు వస్తుందా అని వెయిట్ చేస్తున్న మెగా ఫ్యాన్స్‌కు మేకర్స్ గుడ్ న్యూస్ చెప్పబోతున్నట్లు సమాచారం. ఈ మూవీ టీజర్‌ను దీపావళికి ప్లాన్ చేస్తున్నట్లు టాక్. కాగా దీనిపై అధికారిక ప్రకటన రావాల్సి ఉంది. గ్లోబల్ స్టార్ రామ్ చరణ్ తేజ్, దిగ్గజ దర్శకుడు శంకర్ కాంబినేషన్‌లో వస్తున్న తాజా చిత్రం గేమ్ ఛేంజర్. ఈ సినిమాను అగ్ర నిర్మాత దిల్ రాజు నిర్మిస్తుండగా.. థమన్ సంగీతం అందిస్తున్నాడు. ఈ సినిమా సంక్రాంతి కానుకగా జనవరి 10న ప్రేక్షకుల ముందుకు రానుంది.అయితే ఈ మూవీ టీజర్ కోసం మెగా అభిమానులతో పాటు మూవీ లవర్స్ ఎదురుచూస్తున్న విషయం తెలిసిందే. ముందుగా దసరా కానుకగా టీజర్‌ను విడుదల చేద్దాం అనుకున్నారు కానీ అనుకోని కారణాల వలన వాయిదా పడింది. అయితే ఇప్పుడు దీపావళి కానుకగా ఈ టీజర్ విడుదల చేయడానికి మేకర్స్ ప్లాన్ చేస్తున్నట్లు సమాచారం. భారీ బడ్జెట్‌తో రాబోతున్న ఈ చిత్రంలో బాలీవుడ్ బ్యూటీ కియార అద్వానీ కథానాయికగా నటిస్తుండగా.. సునీల్, ఎస్ జే సూర్య కీలక పాత్రల్లో నటిస్తున్నారు.

# పొట్టి డ్రెస్సులో బచ్చన్ బ్యూటీ.. కిర్రాక్ లుక్



మిస్టర్ బచ్చన్ సినిమాతో టాలీవుడ్ లోకి అడుగుపెట్టిన అందాల భామ భాగ్యశ్రీ బోర్సే. హిందీలో 'యారియాన్ 2' మూవీతో నటిగా ఈ బ్యూటీ తెరంగేట్రం చేసింది. తరువాత హిందీలోనే 'చందూ చాంపియన్' సినిమాలో నటించింది. తెలుగులో 'మిస్టర్ బచ్చన్' సినిమాతో అందరి దృష్టిని ఆకర్షించింది. ఈ సినిమాలోని సాంగ్స్ లో హరీష్ శంకర్ భాగ్యశ్రీని చాలా గ్లామరస్ గా చూపించారు. దీంతో యూత్‌ని భాగ్యశ్రీ ఇట్టే ఎట్రాక్ట్ చేసింది.అయితే 'మిస్టర్ బచ్చన్' మూవీ డిజాస్టర్ కావడంతో భాగ్యశ్రీ బోర్సేకి కమర్షియల్ హీరోయిన్ గా బ్రేక్ రాలేదు. అయిన కూడా ఆ మూవీ రిలీజ్ కాకుండానే విజయ్ దేవరకొండకి జోడీగా 'విడి12' మూవీలో హీరోయిన్ గా భాగ్యశ్రీ ఛాన్స్ అందుకుంది. పాన్ ఇండియా రేంజ్ లో తెరకెక్కుతోన్న ఈ సినిమాతో భాగ్యశ్రీ సూపర్ సక్సెస్ అందుకుంటాననే నమ్మకంతో ఉంది. దీంతో పాటు రీసెంట్‌గా దుల్కర్ సల్మాన్, రానా కాంబినేషన్ లో ప్రారంభమైన సినిమాలో హీరోయిన్ గాకూడా భాగ్యశ్రీ ఖరారైంది.

సరైన బ్రేక్ రాకుండానే భాగ్యశ్రీకి సోషల్ మీడియాలో ఫ్యాన్ ఫాలోయింగ్ పెరిగిపోయింది. టాలీవుడ్ లో నెక్స్ట్ స్టార్ హీరోయిన్ ఈమెనే అనేంతగా అందరిని ఆకర్షిస్తోంది. సరైన హిట్స్ రెండు పడితే ఇక భాగ్యశ్రీ స్పీడ్ ని ఎవరూ ఆపలేరని సినీ విశ్లేషకులు సైతం అంటున్నారు. ఇదిలా ఉంటే ఈ బ్యూటీ ఇన్ స్టాగ్రామ్ లో అంత యాక్టివ్ గా లేదు. అయితే అప్పుడప్పుడు తన అప్డేట్స్ షేర్ చేసుకుంటూ ఉంటుంది. గ్లామర్ ఫోటోలని కూడా పోస్ట్ చేస్తూ అందరిని ఆకర్షిస్తుంది.తాజాగా భాగ్యశ్రీ బోర్సే ఇన్ స్టాగ్రామ్ లో బ్లాక్ కలర్ స్కర్టుతో ఒక ఫోటోని షేర్ చేసింది. ఈ ఫోటోలో టోపీ పెట్టుకొని అదిరిపోయే స్టైల్ తో నెటిజన్లు చూపులు తిప్పుకోకుండా చేసేస్తుంది. భాగ్యశ్రీ ఈ లుక్స్ లో అందాల కలల దేవతలా ఉందనే కామెంట్స్ వినిపిస్తున్నాయి. చూడగానే రిఫ్రెష్ ఫీల్ ఇచ్చే అందం భాగ్యశ్రీ సొంతం అని ఆమెపై నెటిజన్లు ప్రశంసలు కురిపిస్తున్నారు.

## చీరలో మెరిసిపోతున్న అందాల మీనాక్షి



మీనాక్షి చౌదరి తన తాజా ఫోటోషూట్ లో అందరిని ఆకట్టుకునేలా కనిపించారు. ఆమె ధరించిన తెల్ల చీరలో చూడచక్కని అందంతో మెరిసిపోతున్నారు. ఈ ఫోటోలను సోషల్ మీడియా లో షేర్ చేస్తూ, అంటూ క్యాప్షన్ ఇచ్చారు. టాలీవుడ్ లో తన గ్లామర్ మరియు స్టైలిష్ లుక్స్ తో మెప్పిస్తున్న ఈ బ్యూటీ, తన ట్రెడిషనల్ లుక్ లో కూడా అంతే ఆకర్షణీయంగా ఉంటుందని మరోసారి రుజువు చేశారు. మీనాక్షి చౌదరి కెరీర్ విషయానికి వస్తే, ఆమె ఇటీవలే పలు చిత్రాలతో తెలుగు ప్రేక్షకుల ముందుకు వచ్చిన విషయం తెలిసిందే. అక్కినేని సుశాంత్ సరసన 'ఇచ్చట వాహనములు నిలపరాదు' చిత్రం ద్వారా తెరపై అడుగుపెట్టిన ఈ అందాల రాశి, ఆ తరువాత రవితేజతో 'ఖిలాడి' లో నటించి తన గ్లామర్ షోతో అందరినీ మెప్పించారు. కానీ, ఆ సినిమా ఆశించినంత హిట్ అవ్వకపోయినా, మీనాక్షికి ప్రేక్షకులలో మంచి గుర్తింపు తీసుకొచ్చింది. ఆమె నటించిన 'హిట్ 2' చిత్రం మంచి విజయాన్ని సాధించడంతో ఆమెకు మంచి అవకాశాలు వచ్చాయి. గ్లామర్ పాత్రల్లోనే కాకుండా నటనకు కూడా స్కోప్ ఉన్న పాత్రల్లో ఆమె మెరవడం ఆమెకు మరింత మంచి పేరును తీసుకొచ్చింది. మహేష్ బాబు 'గుంటూరు కారం', విజయ్ 'ది గోట్' వంటి చిత్రాల్లో నటించింది. ఇక ఆమె రీసెంట్ గా నటించిన 'లక్కీ భాస్కర్' చిత్రంలో కూడా నటిస్తున్నారు. దీపావళి కానుకగా విడుదల కానున్న ఈ చిత్రం, ఆమెకు మంచి హిట్ అందించే అవకాశం కల్పిస్తుందని అందరూ భావిస్తున్నారు. మాస్ కా దాస్ విశ్వక్ సేన్‌తో 'మెకానిక్ రాకీ' లోనూ, మెగా హీరో వరుణ్ తేజ్ సరసన 'మట్కా' చిత్రంలోనూ నటిస్తున్నారు. వీటితో పాటు, విక్టరీ వెంకటేష్, అనిల్ రావిపూడి కాంబోలో రూపొందుతున్న మరో చిత్రంలోనూ మీనాక్షి నటిస్తున్నారు. మీనాక్షి చౌదరి ఇంత వరకూ తాను చేసిన సినిమాల్లో నటనతో మాత్రమే కాకుండా తన గ్లామర్, స్టైల్, ప్రత్యేకతతో ప్రేక్షకుల మనసులను దోచుకున్నారు. ప్రస్తుతం ఆమె తన కెరీర్ లో మంచి స్థాయికి చేరుకోవాలని, వరుసగా వచ్చిన అవకాశాలను సద్వినియోగం చేసుకుంటూ ముందుకు సాగుతున్నారు.

## టాలీవుడ్ స్టార్స్‌తో మల్టీస్టారర్.. దుల్కర్ ఏమన్నారంటే..

'మహానటి', 'సీతారామం' సినిమాలతో టాలీవుడ్ లో రెండు సక్సెస్ లు అందుకున్న దుల్కర్ సల్మాన్ ప్రస్తుతం 'లక్కీ భాస్కర్' తో హ్యాట్రిక్ ని తన ఖాతాలో వేసుకోవాలని అనుకుంటున్నారు. వెంకీ అట్లూరి దర్శకత్వంలో తెరకెక్కిన ఈ మూవీ అక్టోబర్ 31న పాన్ ఇండియా రేంజ్ లో ఐదు భాషలలో రిలీజ్ కాబోతోంది. ప్రస్తుతం ఈ మూవీ ప్రమోషన్స్ జరుగుతున్నాయి. దుల్కర్ సల్మాన్ ఈ ప్రమోషన్స్ లో భాగంగా ఇంటర్వ్యూలు ఇస్తున్నారు.ఈ ఇంటర్వ్యూలలో తెలుగు ఇండస్ట్రీలో మల్టీ స్టారర్ మూవీస్ చేయడంపై ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. మల్టీ స్టారర్ సినిమాలు చేయడానికి తాను సిద్ధంగా ఉన్నానని దుల్కర్ క్లారిటీ ఇచ్చారు. ప్రభాస్ తో



మూవీ అంటే వెంటనే ఒకే చెప్పేస్తానని అన్నారు. అలాగే ఎన్టీఆర్, రామ్ చరణ్ తో రెగ్యులర్ గా మాట్లాడుతూ ఉంటాను. వారితో కలిసి స్క్రీన్ షేర్ చేసుకోవడానికి నాకెలాంటి అభ్యంతరం లేదు. టాలీవుడ్ లో నాని, రానా మంచి ఫ్రెండ్స్ వారితో కలిసి వర్క్ చేయాలనుంది. వీళ్ళలో ఎవరితో అయిన మల్టీ స్టారర్ మూవీ చేయడానికి నేను సిద్ధమే. అయితే చాలా మంది మంచి యాక్షన్ మూవీ చేయమని అడుగుతున్నారు. మంచి యాక్షన్ బ్యాక్ డ్రాప్ కథ సిద్ధం చేస్తే ఇతర హీరోలతో కలిసి చేయడానికి రెడీగా ఉన్నానని దుల్కర్ సల్మాన్ ఇంటర్వ్యూలో చెప్పుకొచ్చారు. ప్రస్తుతం దుల్కర్ రానాతో కలిసి ఒక మల్టీ స్టారర్ చిత్రం చేస్తున్నారు. ఈ సినిమాని రానా, దుల్కర్ కలిసి నిర్మించడంతో లీడ్ రోల్స్ లో నటిస్తున్నారు. తెలుగు, తమిళ్, మలయాళీ భాషలలో ఈ మూవీ తెరకెక్కుతున్నట్లు తెలుస్తోంది. 'లక్కీ భాస్కర్' మూవీ రిలీజ్ తర్వాత దుల్కర్ ఆ మూవీ షూటింగ్ లో పాల్గొనే అవకాశం ఉంది. నాగ్ అశ్విన్, వైజయంతీ మూవీస్ తో ఉన్న అనుబంధం కొద్ది 'కల్కి 2898ఏడీ' చిత్రంలో నటించానని దుల్కర్ ఇంటర్వ్యూలో క్లారిటీ ఇచ్చాడు. 'కల్కి పార్ట్ 2' లో ఉంటానా లేదా అనేది డైరెక్టర్ నాగ్ అశ్విన్ నిర్ణయం, అతను రాసుకున్న స్క్రిప్ట్ బట్టి ఉంటుందని స్పష్టం చేశారు. 'లక్కీ భాస్కర్' తో దుల్కర్ సక్సెస్ అందుకుంటే టాలీవుడ్ లో తనకంటూ మార్కెట్ క్రియేట్ చేసుకునే అవకాశం ఉందని సినీ విశ్లేషకులు అంటున్నారు. సెలక్టివ్ గా డిఫరెంట్ కథలతో మూవీస్ చేస్తోన్న దుల్కర్ కి మాతృభాష మలయాళంలో కంటే తెలుగులోనే ఇప్పుడు ఎక్కువ క్రేజ్ ఉందనే కామెంట్స్ వినిపిస్తున్నాయి.

నవక్రీడ

## సీనియర్లకు షాక్.. కివీస్‌తో సిరీస్ ఓటమి నేపథ్యంలో గంభీర్ కీలక నిర్ణయం..



**న్యూదిల్లీ–నవభూమి:** టీమిండియా హెడ్‌కోచ్‌గా బాధ్యతలు చేపట్టిన గౌతమ్ గంభీర్‌కు న్యూజిలాండ్‌తో టెస్ట్ సిరీస్ కోలుకోలేని షాకిచ్చింది దాదాపు పన్నెండేళ్ల తర్వాత సొంత గడ్డపై టీమిండియా టెస్ట్ సిరీస్ కోల్పోయింది. స్వదేశంలో తిరుగు లేని జట్టుగా ఆధిపత్యం చెలాయించే భారత్‌కు ఇది చాలా పెద్ద షాక్. బ్యాటర్లు దారుణంగా విఫలం కావడంతో మూడు టెస్ట్‌ల సిరీస్‌లో టీమిండియా రెండు టెస్ట్‌ల్లో పరాజయం పాలై సిరీస్‌ను కోల్పోయింది. మూడో టెస్ట్‌కు ముందు కోచ్ గంభీర్ కీలక నిర్ణయం తీసుకున్నట్టు వార్తలు వస్తున్నాయి. రోహిత్ కోహ్లీ , బుమ్రా వంటి సీనియర్లకు షాక్ ఇచ్చే నిర్ణయం తీసుకున్నాడట.న్యూజిలాండ్‌తో మూడో టెస్ట్ నవంబర్ 1వ తేదీ నుంచి ప్రారంభమవుతుంది. ఈ టెస్ట్ మ్యాచ్‌లో గెలిస్తేనే వరల్డ్ టెస్ట్ ఛాంపియన్ షిప్ ఫైనల్ చేరే అవకాశాలు మెరుగుపడతాయి. ఈ నేపథ్యంలో ఈ నెల 30, 31 తేదీల్లో ఆటగాళ్లకు ట్రైనింగ్ సెషన్లు (%ఉతీఖఉఅఉఅస్త్ర ంవం-ంఉశీఅ%) నిర్వహించనున్నారు. సాధారణంగా ఇలాంటి ట్రైనింగ్ సెషన్లు కోహ్లీ, బుమ్రా, రోహిత్ వంటి సీనియర్ ఆటగాళ్లకు ఆప్షనల్‌గా ఉంటాయి. ట్రైనింగ్ సెషన్లలో వాళ్లు గాయపడితే ఇబ్బంది ఎదురవుతుందనే ఉద్దేశంతో వారికి విశ్రాంతి ఇస్తారు. ఆ సమయంలో ఆయా సీనియర్ ఆటగాళు తమ వ్యక్తిగత పనులు చేసుకుంటారు.

## టైటాన్స్ హ్యాట్రిక్





**హైదరాబాద్–నవభూమి:** ప్రొ కబడ్డీ లీగ్(పీకేఎల్)లో సీజన్లు మారుతున్నా..తెలుగు టైటాన్స్ తలరాత మాత్రం మారడం లేదు. శనివారం జరిగిన మ్యాచ్‌లో టైటాన్స్ 37–41 తేడాతో దబాంగ్ ఢిల్లీ చేతిలో ఓటమిపాలైంది.ఇప్పటి వరకు ఆడిన నాలుగు మ్యాచ్‌ల్లో టైటాన్స్ మూడు పరాజయాలు ఎదుర్కొంది. టైటాన్స్ జట్టులో స్టార్ రైడర్ పవన్ సెహ్రావత్ 18 పాయింట్లతో చెలరేగినా జట్టును గెలిపించలేక పోయాడు.మరోవైపు నవీన్‌కుమార్, అషు మాలిక్ 15 పాయింట్లతో ఢిల్లీ విజయంలో కీలకమయ్యారు. మ్యాచ్ ప్రథమార్ధంలో టైటాన్స్ దూకుడుగా ఆడినా..కీలకమైన ద్వితీయార్ధంలో ఢిల్లీ పుంజుకుని పోటీలోకి వచ్చింది.

## హాకీ కుర్రాళ్లకు కాంస్యం





**న్యూదిల్లీ–నవభూమి:** సుల్తాన్ జొహార్ కప్ అండర్–21 హాకీ టోర్నీలో భారత జట్టు కాంస్య పతకం గెలుపొందింది. శనివారం జరిగిన మ్యాచ్‌లో మనోళ్లు షూటౌట్‌లో 3–2తో...

**హాకీ కుర్రాళ్లకు కాంస్యం**

జొహార్ (మలేసియా): సుల్తాన్ జొహార్ కప్ అండర్–21 హాకీ టోర్నీలో భారత జట్టు కాంస్య పతకం గెలుపొందింది. శనివారం జరిగిన మ్యాచ్‌లో మనోళ్లు షూటౌట్‌లో 3–2తో న్యూజిలాండ్‌ను ఓడించి మూడో స్థానంలో నిలిచారు. ఇక ఫైనల్లో బ్రిటన్ 3–2తో ఆస్ట్రేలియాను కంగుతినిపించి విజేతగా నిలిచింది.

Printed,Published & Owned by SHAIK SHAHANAZ, Printed at SUPER PRINTERS Web offset Printers 2-3-655/C/118,Azad Nagar,Amberpet Circle 23,HYDERABAD -500113(T.S.), and Published D.No: 10-2-287/1/,Ground Floor,Santhinagar,A.C Guards,Masabtank,HYDERABAD - 500028,State TELANGANA (India). Editor: **SHAIK SHAHANAZ**, Phone: 9246213493,Email : navabhoomidaily@gmail.com,navabhoomi1@gmail.com **RNI No: TEL TEL: 82083**